
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:177 హైదరాబాద్, ఆదివారం, 12 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## సీఎం రేవంత్ జిల్లాల బాట.. వాటిపై ప్రత్యేక దృష్టి



%హైదరాబాద్, జనవరి 11: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు రవాణా, గృహజ్యోతి, రైతు రుణమాఫీ పథకాలను అమలు చేసిన రేవంత్ సర్కార్.. కొత్త పథకాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పథకాలకు సంబంధించి సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టబోతున్నారు తెలంగాణ సీఎం. అందుకు కోసం జనవరి 26 తర్వాత జిల్లాల బాట పట్టనున్నారు. జిల్లాలో తిరుగుతూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే కొత్త పథకాల అమలుపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. సంక్రాంతి తర్వాత పథకాల పై స్పీడ్ పెంచేలా ప్లాన్ సిద్ధం చేశారు. రైతు భరోసా, భూమిలేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లపై సీఎం రేవంత్ ఫోకస్ పెట్టారు.

%పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. కీలక పథకాలకు నిధుల కొరత లేకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే రైతు భరోసా కోసం రూ.8 వేల 6 వందల కోట్లను సిద్ధం చేసింది సర్కార్. జనవరి 26 నుంచి రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా డబ్బులు జమ కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సాయం అందజేయనున్నారు. దీని ద్వారా దాదాపు 12 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీలకు లబ్ధి చేకూరనుంది.

వీటితో పాటు జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి నిర్ణయం తీసుకుంది రేవంత్ సర్కార్. గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం రాష్ట్రంలో అనేక మంది పేదలు ఎదురు చూపులు చూస్తున్న పరిస్థితి. వారి కోరిక నెరవేరేలా జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని కలెక్టర్‌కు సీఎం సూచనలు చేశారు. "జనవరి 26 తర్వాత జిల్లాల పర్యటనకు వస్తా.. ఆకస్మిక తనిఖీలు చేస్తాను" అంటూ అధికారులు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరికలు జారీ చేశారు.

## 'ఆప్-దా' నుంచి ఫిబ్రవరి 5న విముక్తి: అమిత్‌షా



న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో 'ఆప్'ను విపత్తు (ఆప్-దా)గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభివర్ణించినప్పటి నుంచి బీజేపీ నేతలు ఆ పదాన్ని విరివిగా వాడుతున్నారు. కేజ్రీవాల్ ఢిల్లీకి మాత్రమే కాకుండా ఆయన పార్టీకి  కూడా విపత్తేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా (%ూఎఠ్ రాష్ట్రుష్త్ర%) అన్నారు. ఒక చెడు రాజకీయనేతకు ఎన్ని అవలక్షణాలు ఉంటాయో అన్నీ ఆయనకు ఉన్నాయని, ఆయన దేశంలోనే నెంబర్ వన్ అవినీతి నేత అని విమర్శలు గుప్పించారు. శనివారంనాడిక్కడ జేఎల్ఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "జుగ్గి బస్తీ ప్రధాన్ సమ్మేళన్"లో అమిత్‌షా పాల్గొన్నారు.


"ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేదంటూ స్లమ్ వాసుల ఆవేదన, ఆగ్రహం బీజేపీ ఆలకించింది. మీ సమస్యలను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన మంత్రి మోదీ ముందుకు తీసుకెళ్లింది. ఆ సమస్యలన్నింటికీ ఉపశమనం మా మేనిఫెస్టిలో ఉంటుంది. బీజేపీ మేనిఫెస్టో అంటే ప్రధాన మంత్రి గ్యారెంటీ. 'ఆప్-దా' మేనిఫెస్టో తరహాలా ఉండదు. మేము చేసేదే చెబుతాం" అని అమిత్‌షా అన్నారు.

ఫిబ్రవరి 5తో విపత్తు వీడుతుంది

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరిగే ఫిబ్రవరి 5వ తేదీతో 'ఆప్-దా' నుంచి ప్రజలకు విముక్తి లభిస్తుందని అమిత్‌షా జోస్యం చెప్పారు. అవినీతికి వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించిన వాళ్లే (ఆప్) అవినీతి రికార్డులన్నింటినీ బద్ధలు కొట్టారని, ఢిల్లీకి 'ఆప్' ఒక విపత్తు అయితే, అరవింద్ కేజ్రీవాల్ సొంత పార్టీకి (ఆప్)కి కూడా విపత్తేనని వ్యాఖ్యానించారు.

## కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి.. ఐదుగురు యువకులు మృతి

సిద్దిపేట: సిద్దిపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మర్కూక్ మండలంలోని కొండపోచమ్మ సాగర్ డ్యామ్‌లో పడి హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు యువకులు ప్రాణాలు కోల్పోయారు. నగరానికి చెందిన ఏడుగురు యువకులు శనివారం కొండపోచమ్మ సాగర్‌కు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వారిలో ఐదుగురు యువకులు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు.



సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. మృతులు హైదరాబాద్‌కు చెందిన ధనుష్ (20), లోహిత్ (17), దినేశ్వర్ (17), జతిన్ (17), శ్రీనివాస్ (17)గా గుర్తించారు. మృతి చెందిన ధనుష్, లోహిత్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. మృతదేహాలను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## రాముడు ఉంటే దేశం ఉంది, దేశం ఉంటే రాముడు ఉన్నాడు: యోగి

అయోధ్య: అయోధ్యలో రామమందిర తొలి వార్షికోత్సవం కన్నులపండువగా శనివారం మొదలైంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్  ఈ వేడుకలను ప్రారంభించారు. ప్రజలందరికీ రామాలయ ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



"రాముడు ఉంటే దేశం ఉంది, దేశం ఉంటే రాముడు ఉన్నాడు" అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన నినాదాన్ని యోగి ఆదిత్యనాథ్ గుర్తు చేశారు. 2014 నుంచి అయోధ్య నగరాభివృద్ధిని హైలైట్ చేస్తూ, ప్రవాహంలా భక్తులు, యాత్రికులు తరలివస్తుండటం వేడుకల వైభవాన్ని పెంచుతోందని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ యోగి చెప్పారు.

"అయోధ్యకు ప్రతిరోజు 1.5 నుంచి 2 లక్షల మంది భక్తులు విచ్చేస్తున్నారు. 2014కు ముందు అయోధ్యలో కరెంటు కూడా లేదు. పారిశుద్ధ్యం ప్రసక్తే లేదు. అయోధ్యలో విమానాశ్రయంలో లేదు. ఈరోజు అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చింది. నాలుగు లేన్లు, ఆరు లేన్ల రోడ్ల నిర్మాణం జరిగింది. సరయూ నదీ ఘాట్‌లు యావద్దేశంలోని టూరిస్టులను ఆకర్షిస్తున్నాయి" అని యోగి అన్నారు.

సమాజం ఎందుకు విడిపోయి ఉంది? ఆలయం లేకుండా సుదీర్ఘం కాలం రాముడు, మన దేవుళ్లు ఎందుకు ఉండిపోవాల్సి వచ్చింది? అనేది ప్రజలు ఆలోచించాలని ఆదిత్యనాథ్ కోరారు. ప్రజలు ఐక్యంగా ఉండాలని, కులం పేరుతో విడిపోరాదని సూచించారు. "మనమంతా కలిసి ఉంటేనే, సనాతన ధర్మం బలంగా ఉంటుంది. మన దేశం పటిష్టంగా నిలుస్తుంది" అని యోగి అన్నారు. కులం పేరుతో విడిపోతో మన దేవుళ్లకీ ఇదే పరిస్థితి ఎదురవుతుందని, మన అక్కచెల్లెళ్లకు ఇబ్బందులు ఏర్పడతాయని హితవు పలికారు. కాగా, దీనికి ముందు యోగి ఆదిత్యనాథ్ రామజన్మభూమికి చేరుకుని రామాలయం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. 'ప్రాణ్ ప్రతిష్ఠ ద్వాదశి' ఉత్సవం సందర్భంగా మూడు రోజుల పాటు అయోధ్యలో ప్రత్యేక సాంస్కృతిక, రెలిజియస్ కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## సొంతూళ్లకు నగరవాసులు..

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీ రద్దీ

హైదరాబాద్: సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10



టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు.

%చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నేడు(శనివారం), రేపు(ఆదివారం) రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

## కేసీఆర్ ప్రభుత్వ దోపిడీపై చర్యలు.. మంత్రి ఉత్తమ్ షాకింగ్ కామెంట్స్

%నల్గొండ : ఇందిరమ్మ ఇళ్లలో గిరిజనులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడ్డారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ప్రత్యేక రెవెన్యూ వ్యవస్థ రాబోతోందన్నారు. వీఆర్వో లు వీఆర్ఏలు రాష్ట్రంలో సుమారు 23 వేలమంది ఉన్నారని చెప్పారు. వాళ్లలో 16300 మంది రెవెన్యూశాఖలోకి రావటానికి దరఖాస్తులు చేసుకున్నారని చెప్పారు. ప్రెస్ అకాడమీతో చర్చించి త్వరలోనే రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్‌లు ఇస్తామని ప్రకటించారు. తన గెలుపులో గిరిజనుల పాత్ర అధికంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పది శాతం రిజర్వేషన్లు అమల్లోకి రావడంలో తన కృషి కూడా ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి తండాలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2029లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని.. తెలంగాణలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలకు కూడా ఆర్థిక సాయం ఇవ్వడం గొప్ప విషయమని చెప్పారు. అందరికీ తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 కిలోల సన్న బియ్యం ఇస్తుందని ప్రకటించారు. రాజకీయంగా కూడా అందరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. అటవీ హక్కుల ప్రకారం మిగిలిన గిరిజనులకు భూములు ఇస్తామని మాటిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా ఒకటి రెండు హామీల అమలు ఆలస్యం అయిందని అన్నారు.

## భువనగిరిలో ఉద్రిక్తత.. ఒక్కసారిగా కాకరేపిన జిల్లా రాజకీయాలు..

యాదాద్రి: భువనగిరిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేయడం తెలంగాణ రాజకీయాలను వేడెక్కించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై యాదాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్తలు.. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేశారు. కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఆఫీసు ఎదుటే బైఠాయించి నిరసన తెలిపారు. అయితే దాడి గురించి తెలుసుకున్న కారు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. దీంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడిస్తామని బీఆర్ఎస్ శ్రేణులు యత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వారంతా పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.."ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారింది. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండా రాజ్యం చలాయిస్తున్నారు. కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, కాంగ్రెస్ పార్టీ గుండాలను పంపి దాడులు చేయించింది. ఇది అత్యంత హేయమైన చర్య. ప్రజలతోపాటు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు. పదేళ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ రాష్ట్రం, ఈరోజు అరాచకాలకు చిరునామాగా మారింది. దాడులు, గుండాగిరి తమ మార్కు పాలనని కాంగ్రెస్ పార్టీ మరోసారి నిరూపించుకుంది. మా పార్టీ కార్యకర్తలు,



కార్యాలయాల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తాం. బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ గుండాలతోపాటు, వారి వెనక ఉన్న నలగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని" అన్నారు.

ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?

భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు దాడి చేయడంపై మాజీమంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. "భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రెస్ మీట్ పెట్టి ప్రశ్నించినందుకు సమాధానం చెప్పలేక దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ కాంగ్రెస్ వచ్చాక దాడులు వంటి విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. యథా రాజా తథా ప్రజా అన్నట్లుంది కాంగ్రెస్ పార్టీ తీరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలతో దాడులు చేస్తే, ఆ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం?. ఇదేనా మీ సోకాల్డ్ ప్రజా పాలన?. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇలాగే దాడులు జరిగి ఉంటే మీరు అడ్డగోలుగా మాట్లాడే పరిస్థితులు ఉండేవా?. బీఆర్ఎస్ పార్టీపై గోబెల్స్ ప్రచారం చేసే అవకాశం ఉ ండేదా?. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో అశాంతి, అలజడి రేపారు. మా పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఇలాంటి దాడులు పునరావృతమైతే చూస్తూ ఊరుకునేది లేదు. తగిన రీతిలో బుద్ధి చెబుతామని" హెచ్చరించారు.

# సొంత క్యాడర్ నుంచి చికాకులు

విజయవాడ,జనవరి 11, లుగు దేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు ఆర్నెల్లుగా ప్రధాన ప్రతిపక్షం వైసీపీ నుంచి పెద్దగా చికాకులు ఎదురు కాలేదు. ఒకటి రెండు సందర్భాలు వచ్చినా వాటిని సులువుగానే టీడీపీ అధినేత అధిగమించగలిగారు. సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ అధ్యక్షుడు ప్రభుత్వం మీద దూకుడుగా వెళ్లాలని ప్రయత్నించినా ఆ పార్టీ క్యాడర్ పెద్దగా స్పందించలేదు. అధికార పార్టీతో ఎందుకొచ్చిన గొడవ అనుకుని నేతలు కూడా సైలెంట్ అయిపోయారు. సొంత డబ్బులు ఖర్చు పెట్టాల్సి వస్తుందని చాలా మంది అజ్ఞాతంలోకి జారుకున్నారు.వైసీపీ నుంచి సోషల్ మీడియాలో తప్ప బయట పెద్దగా ప్రతిఘటన లేకపోవడం, ఆ తర్వాత సోషల్ మీడియా దుష్ప్రచారాలను కట్టడి చేయడానికి పెద్ద ఎత్తున పోలీస్ కేసులు నమోదు కావడంతో ప్రత్యర్థుల నుంచి ఆ దూకుడు కూడా తగ్గిపోయింది. ఈ క్రమంలో హుషారుగా ఉండాల్సిన టీడీపీ అధినేతకు సొంత క్యాడర్ నుంచి చికాకులు ఎక్కువయ్యాయి. సోషల్ మీడియాలో ప్రత్యర్థుల కంటే సొంత పార్టీ నాయకులు, పార్టీ అభిమానులు, ప్రతిపక్షంలో ఉండగా టీడీపీని భుజాన మోసిన కార్యకర్తలు సోషల్ మీడియా వేదికలపై చెలరేగిపోతున్నారు. టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల్లో చాలామంది తాము అధికారంలో ఉన్నామనే సంగతి మరిచి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాలు, సంకీర్ణ ధర్మంలో భాగంగా తీసుకున్న విధానపరమైన అంశాలను కూడా తప్పు పడుతున్నారు. ఐదేళ్ల పాటు టీడీపీ నినాదాల్ని, వాదనల్ని సమర్థవంతంగా వినిపించిన క్యాడర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాక ముందే అసంతృప్తి గళాలను వినిపిస్తున్నారు. కొద్ది మంది వైసీపీని నిందించే క్రమంలో టీడీపీనే తప్పు పడుతున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సంగతి మరిచి ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు.కొద్ది నెలలుగా టీడీపీ క్యాడర్‌లో ఈ తరహా అసంతృప్తి పెరిగిపోతోంది. పార్టీ అధి నాయకత్వం తమను నిర్లక్ష్యం చేస్తోందనే భావన కార్యకర్తలు, దిగువ శ్రేణి నాయకుల్లో ఉంది. వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురైన వారు బదులు తీర్చుకోవాలని తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో అలాంటి చర్యలు వద్దని ముఖ్యమంత్రి పదేపదే వారించడం వారికి రుచించడం లేదు. వైసీపీ పంథాలో సాగితే తే?డా ఏముంటుందని, రాష్ట్ర ప్రయోజనాలు అభివృద్ధిపై దృష్టి సారించాలని నచ్చచెప్పే ప్రయత్నాలు వారికి రుచించడం లేదు.ఇక



టీడీపీ అనుకూల మీడియాలో సైతం ప్రభుత్వాన్ని ఇరుకున పడేసే కథనాలతో చంద్రబాబు సతమతం అవుతున్నారు. తమ వారనుకునే వారి నుంచి ఎదురవుతున్న విమర్శలు, కథనాలతో చంద్రబాబు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రస్తుతం ఏపీలో బీజేపీ-జనసేనలతో కలిసి టీడీపీ ప్రభుత్వాన్ని నడుపుతోంది. విధానపరమైన నిర్ణయాలను మూడు పార్టీలు కలిసి తీసుకోవాల్సి వస్తోంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు, డిప్యూటీ సీఎం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఏపీ ప్రభుత్వంలో ముఖ్య నాయకుడిగా నారా లోకేష్ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో చాలా వరకు ఆయన భాగస్వామ్యం ఉంటోంది. చంద్రబాబు రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకునే క్రమంలో లోకేష్ క్రియాశీలకంగా ఉన్నారు. ప్రభుత్వ శాఖలపై పట్టు సాధించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఈ క్రమంలోనే చంద్రబాబు తర్వాత టీడీపీ పగ్గాలు ఏదో? ఒక సమయంలో లోకేష్ అందిపుచ్చుకోవాల్సి ఉంటుందనే అంచనా అందరిలో ఉంది. అదే సమయంలో టీడీపీ తీరుపై ఆ పార్టీ క్యాడర్ చేస్తోన్నవిమర్శలు, లోపాలను ఎత్తి చూపే క్రమంలో ప్రభుత్వాన్ని నిందిస్తున్న తీరు టీడీపీకి మేలు కంటే చేటు ఎక్కువగా చేస్తున్నాయి.ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లేందుకు సోషల్ మీడియాను వాడుకోవడం మొదలైన తర్వాత అన్ని రాజకీయ పార్టీలు గత పదేళ్లుగా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుతున్నాయి. సోషల్ మీడియా వినియోగంలో సీబీఎన్ ఆర్మీ పేరిట ఐటీ ప్రొఫెషనల్స్ 2014 ముందు నుంచి విస్తృతంగా పనిచేస్తున్నారు. స్వచ్ఛంధంగా చాలామంది చంద్రబాబు కోసం ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలపై కాంపెయిన్ చేస్తున్నారు.2019లో టీడీపీ ఓటమి పాలై తిరిగి పుంజుకోడానికి కూడా సోషల్ మీడియా బలంగా పనిచేసింది. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పాత్ర నుంచి ప్రభుత్వంలో ఉన్నామనే స్పృహలోకి రావడంలో టీడీపీ అనుకూల సోషల్ మీడియా కన్ఫ్యూజ్ అయినట్టు కనిపిస్తోంది. ఇప్పటికీ విధానపరమైన అంశాల్లో లోపాలకు ఆర్నెల్ల క్రితం అధికారం పోగొట్టుకున్న వైసీపీని నిందించే పనిలోనే ఉన్నారు. దీనికి తోడు కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను తప్పు పట్టడంలో వారే ముందు ఉంటున్నారు.మద్యం విక్రయాలు, ఇసుక, బ్యూరోక్రసీ, ప్రభుత్వ సేవలు, విద్యా వైద్యం వంటి అంశాల్లో సొంత పార్టీ వారి నుంచి పలు సందర్భాల్లో విమర్శలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం తమకు నచ్చని ఏ పని చేసినా విమర్శించడానికి వెనుకాడటం లేదు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అధికారుల నియామకాలు, పోస్టింగుల నుంచి ప్రమోషన్లు, బదిలీల వరకు ప్రతి అంశాన్ని తప్పు పట్టడం మొదలైంది. ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలో చంద్రబాబు నిర్ణయాలను నేరుగా విమర్శించడం సాధారణమై పోయింది. ఈ క్రమంలో వారికి తెలియకుండానే చంద్రబాబును కార్నర్ చేస్తున్నామనే సంగతి మరిచి పోతున్నారు.ఐఏఎస్ అధికారుల పోస్టింగులు, గత ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించిన వారిని తిరిగి ప్రభుత్వంలో చేర్చుకోవడం, ఆరోపణలు ఉన్న వారికి పోస్టింగులు ఇవ్వడం, తమను వేధించిన పోలీసులకు కీలక స్థానాల్లో బాధ్యతలు అప్పగించడం వంటి నిర్ణయాలను సోషల్ మీడియా వేదికలపై తూర్పారబడుతున్నారు.గత ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగుళూరులోనే గడుపుతున్నారు. తాడేపల్లి నివాసంలో అడపాదడపా సమీక్షలు చేస్తున్నారు. జనవరి చివరి నుంచి జిల్లా పర్యటనలు చేపట్టనున్నారు. టీడీపీలో జరుగుతున్న పరిణామాలు ఖచ్చితంగా జగన్మోహన్ రెడ్డికి సంతోషం కలిగిస్తుండవచ్చు. ఆర్నెల్లలో జగన్ పెద్దగా బయటకు రాకపోయిన ప్రభుత్వం పై ఎంతో కొంత వ్యతిరేకత రావడానికి టీడీపీ వర్గీయులే ఎంతో కొంత కారకులు కావడం జగన్‌కు కలిసి వస్తుంది. ఈ క్లారిటీ టీడీపీ వర్గీయులకు రాకపోతే మున్ముందు సమస్య తీవ్రం కావొచ్చు.

==========================================

# మంచుకొండల్లో పొంచి ఉన్న ముప్పు

టిబెట్ భూభాగంతో ఉన్న టెక్టోనిక్ ప్లేట్లతో సంఘర్షిస్తున్నాయి. ఇప్పటికే, ఏడాదికి 2 మిల్లీ మీటర్ల చొప్పున భారత భూభాగం కూడా తగ్గుతున్నట్లు ఇటీవలి అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది, రాబోయే కాలంలో మరింత భయానక భూకంపాలకు కారణమవుతుందా..?హిమాలయాలకు భూకంపం టెన్షన్ పట్టుకుంది. చల్లని వాతావరణాన్ని పంచే హిమాలయాల భూగర్భంలో తీవ్రమైన యుద్ధమే జరుగుతుంది. ఖండాలను చీల్చే టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఘర్షణతో.. హిమాలయన్ రీజన్ భయంకరమైన భూకంపాలకు కారణం అవుతోంది. అసలు, ఆ ప్రాంతంలో ఏం జరుగుతోంది..? టెక్టోనిక్ ప్లేట్ల సంఘర్షణతో వచ్చిన టెన్షన్ ఏంటీ..? రీసెంట్‌గా వచ్చిన టిబెట్ భూకంపానికి మించిన డేంజర్ భవిష్యత్తును భయపెడుతోందా..?విశ్వంలోనే అత్యంత అందమైన గ్రహం భూమి అంటారు. భూమిపైన వాతావరణం ఎంత అందంగా ఉంటుందోనని సంబరపడతారు. అయితే, భూమి లోపల ఏం జరుగుతుందో అందరికీ తెలియకపోవచ్చు. ఈ అందం కింద ఎంత విధ్వంసం దాగుందో అర్థం కాదు. ఇక, భారతదేశానికి తలమానికైన అద్భుత హిమాలయ ప్రాంతం కింద కూడా ఘోరమైన సంఘర్షణ జరుగుతోందని ఎప్పటి నుండో అధ్యయనాలు చెబుతున్నాయి. హిమాలయన్ రీజన్‌లో రెండు భూ ఫలకాల మధ్య భారీ వత్తిడి పెరుగుతోంది. ఇది, భారత్, టిబెట్ దేశాల్లో దేనినైనా చీల్చడానికి అవకాశం ఉంది.ఈ ఏరియాలో రాబోయే తీవ్రమైన భూకంపాలతో ఒక ప్రాంతం సర్వనాశనమయ్యే ప్రమాదమూ ఉందనేది నిపుణుల అభిప్రాయం. ఇదే ఇప్పుడు భారత్‌ను కూడా భయపెడుతోంది. కొన్నేళ్లుగా హిమాలయన్ ప్రాంతంలో టెక్టోనిక్ ప్లేట్ల మధ్య మార్పులు కనిపిస్తున్నాయి. చాప కింద నీరులా.. ఈ ప్రాంత భూభాగం కింద టెక్టోనిక్ ప్లేట్లు జారిపోతూ ఉన్నాయి. టిబెట్, నేపాల్ సరిహద్దుల్లో భారీ భూకంపం సంభవించింది. జనవరి 7న సంభవించిన ఈ భయానక భూకంపంలో 126 మంది ప్రాణాలు కోల్పోగా.. 188 మంది గాయపడ్డారు. 400 వందల కంటే ఎక్కువ మంది భవన శిథిలాల కింద చిక్కుకున్నారు. ఇప్పటికీ ఇక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇది ఎంత తీవ్రంగా వచ్చిందంటే.. 24 గంటల్లో దాదాపు 20 సార్లు భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.1గా నమోదైంది. జనవరి 8న సంభవించిన భూకంప తీవ్రంత 6.58గా నమోదయ్యింది.వరుసగా వచ్చిన ప్రకంపనల్లో 10 సార్లు 6 తీవ్రతతో భూకంపం ఏర్పడింది. భూకంపాలకు ప్రసిద్ధి చెందిన టిబెట్ ప్రాంతంలో గత సంవత్సరం 100 భూకంప సంఘటనలు జరగ్గా అవి కనీసం 3.0 తీవ్రతతో వచ్చినట్లు డేటా వెల్లడిస్తోంది. అయితే, 7 తీవ్రతకు మించిన చాలా తక్కువే అయినప్పటికీ.. 20వ శతాబ్ధం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 7 తీవ్రత దాటిన భూకంప సంఘటనలు 9 సార్లు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక, ఇప్పుడొచ్చిన భూకంప తీవ్రతకు వెయ్యి కంటే ఎక్కువ ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ప్రాంతంలో భారీ జనసాంద్రత ఉండటం వల్ల వందల మంది నిరాశ్రయులుగా మారాల్సి వచ్చింది.ఈ భూకంప ప్రభావం ఒక్క టిబెట్‌ను మాత్రమే కాకుండా నేపాల్, భారత్‌లలో కూడా కనిపించింది. టిబెట్‌లోని డింగ్రీ కౌంటీ చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత అధికంగా ఉంది. ఈ భూకంపం ధాటికి భవనాలు నేలమట్టం అయ్యాయి. టిబెట్ సరిహద్దుని ఆనుకుని ఉన్న నేపాల్‌లోని 7 జిల్లాల్లో భూకంపం ప్రభావం కనిపించింది. నేపాల్-టిబెట్ సరిహద్దుకు 93 కిలోమీటర్ల దూరంలోని లబుచె ప్రాంతంలో ఉదయం 6.30 గంటలకు ఈ భూకంపం సంభవించింది. టిబెట్‌లోని షిజాంగ్‌లో 10 కి.మీ లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం ఆరుసార్లు భూకంపం వచ్చినట్టు చెప్పారు., టిబెట్‌లో విధ్వంసం సృష్టించిన ఈ భూకంప కేంద్రం.. నేపాల్-భూటాన్ సరిహద్దు వైపు ఉన్న ఎవరెస్టు శిఖరానికి కేవలం 80 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. భూకంపానికి కారణమైన కేంద్ర భాగం.. భూ ఉపరితలం నుంచి 10 కి. మీ. లోతులో ఉన్నట్లు భూకంప పరిశీలకులు వెల్లడించారు. ఈ ప్రాంతాన్ని లాసా రీజియన్ అని పిలుస్తున్నారు. ఇది హిమాలయన్ ప్రాంతంలో భౌగోళికంగా అత్యంత కీలకమైన ప్రదేశంగా ఉంది. ఈ ప్రాంతానికి ఉత్తరం వైపు.. బ్యాంగాంగ్- నుజి యాంగ్ జోన్ ఉండగా.. దక్షిణం వైపు ఇండస్- యార్లింగ్ జాంగ్బో సరిహద్దులు ఉంటాయి.ఇక్కడ భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా దాని ప్రభావం ఈ ప్రాంతంపై పడుతుంది. అందుకే తరచూ ఇక్కడ భూకంపాలు ఏర్పడుతుంటాయి. గత రికార్డులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసాయి. ఇండియన్, యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలు ఈ భూకంపాలకు కారణం అవుతున్నాయి. అయితే, భవిష్యత్‌లో మరింత ప్రమాదకరమైన భూకంపాలు వచ్చే అవకాశమున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు.పురాతన ఖండం గోండ్వానాలో ఒక భాగంగా ఉన్న భారత భూభాగం.. 10 కోట్ల సంవత్సరాల క్రితం ఇతర శకలాల నుంచి భారత టెక్టోనిక్ ప్లేట్‌గా విడిపోయింది. ఇది ఉత్తరం వైపు కదులుతూ వచ్చింది. ప్రస్తుతం, భారత ఉపఖండం, దక్షిణ చైనా, పశ్చిమ ఇండోనేషియాలో కొంత భాగం వరకు ఈ ప్లేట్ విస్తరించి ఉంది. ఇది 5 కోట్ల సంవత్సరాల నుంచి యురేషియన్ ప్లేట్‌ను ఢీ కొడుతూ ఉంది. దాని ప్రభావంతోనే హిమాలయ శ్రేణులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం, ఈ టెక్టోనిక్ ప్లేట్.. యురేషియన్ ప్లేట్ వైపు ఏటా 5 సెంటీమీటర్ల మేర కదులుతూ.. దాన్ని ఢీకొంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.గతంలో కూడా హిమాలయాల మధ్య భాగాలైన నేపాల్‌లోని ఖాట్మండు, భారతదేశంలోని డెహ్రా డూన్ మధ్య గతంలో పెద్ద భూకంపం సంభవించిందనీ.. భవిష్యత్తులో అలాంటి మరో భూకంపం వస్తుందని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. అందులోనూ, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ హిమాలయాల క్రింద సంవత్సరానికి 1.8 సెంటీమీటర్ల మేర ఒక పెద్ద లోపంతో కదులుతున్నట్టు తెలుస్తోంది.

# భవన నిర్మాణ అనుమతులు మరింత సరళం

విజయవాడ,జనవరి 11, (ఏపీలో భవన నిర్మాణాలు,లేఔట్ల అనుమతుల జారీలో నిబంధన లు సులభతరం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017 లో సవరణలు చేస్తూ వేరు వేరుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకొచ్చినట్టు మంత్రి నారాయణ చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని, సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనలు మార్పులు జీవోలు జారీ చేసినట్టు చెప్పారు.లే అవుట్లలో వేసే రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశారు. 500 చ.మీ.పైబడిన స్థలాల్లో చేపట్టే నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ ల ప్రమేయాన్ని తొలగిస్తున్నట్టు ప్రకటించారు.రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల మేరకు సర్వీస్ రోడ్డు విడిచిపెట్టాలనే నిబంధన తొలగిస్తున్నట్టు ప్రకటించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సరళతరం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా చేసేందుకు సంస్కరణలు చేపట్టి.. ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో లే అవుట్లలో రోడ్లకు గతంలో 12 మీటర్లు ఉండగా.. ఇప్పుడు దానిని 9 మీటర్లకు తగ్గించారు. అలాగే 500 చదరపు మీటర్లు పైన స్థలాల్లో నిర్మాణాన్ని సెల్లారుకు అనుమతించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవేలను ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీటర్ల సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధనను కూడా తొలగించారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేసింది ప్రభుత్వం. టీడీఆర్ బాండ్ల జారీ చేసే కమిటీ నుంచి రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను తొలగించారు.ప్రజలకు, బిల్డర్లు, డెవలపర్లకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ వేర్వేరు జీవోలు జారీ చేసినట్లు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిబంధనల్ని సులభతరం చేశామని.. అందరితో చర్చించి ఈ నిబంధనలు జారీ చేశామన్నారు. సంక్రాంతి కానుకగా ఈ జీవోలను తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, బిల్డర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు మంత్రి నారాయణ. కూటమి ప్రభుత్వం ఆ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అపార్ట్‌మెంట్లు, లే అవుట్‌లలో కొనుగోలుకు సంబంధించి వినియోగదారులు మోసపోకుండా రెరా అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి నారాయణరియల్ ఎస్టేట్ అసోసియేషన్ ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్టు మంత్రి నారాయణ వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని దానిని తిరిగి గాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. భవన నిర్మాణాలు, లే అవుట్లు అనుమతులను సులభతరం చేస్తూ జీవో లు జారీ చేసినట్టు వివరించారు.రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నట్టు తెలిపారు. మార్చి నాటికి సింగల్ విండో విధానం అమల్లోకి వస్తుందని చెప్పారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ల ప్రతినిధులతో సమావేశం అవుతానని మంత్రి నారాయణ చెప్పారు. నిర్మాణ రంగానికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్

కడప, జనవరి 11, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేషనల్ హైవేలు, రాష్ట్ర రహదారులపై ఫోకస్ పెట్టింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా గతంలో అనుమతులు వచ్చిన వాటి పనుల్ని వేగవంతం చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు స్పీడ్ అందుకున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పనుల్ని 2026నాటికి పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.. ఈ మేరకు పనులు కొనసాగుతున్నాయి. ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేతో అమరావతి నుంచి బెంగళూరుకు కనెక్టివిటీ ఉంటుంది. విజయవాడ నుంచి వెళ్లాలంటే గుంటూరు, నరసరావుపేట, వినుకొండ, మార్కాపురం, కడప మీదుగా వెళ్లొచ్చు. అలాగే గుంటూరు,



ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మీదుగా బెంగళూరుకు వెళ్లొచ్చు.కేంద్రం నేషనల్ హైవేల నిర్మాణంలో భాగంగా బెంగళూరు-కడప-విజయవాడకు కొత్తగా హైవే కనెక్టివిటీ ఉండాలని భావించింది. అందుకే రెండేళ్ల క్రితం ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేకు రూ.1930 కోట్ల అంచనాతో గ్రీన్ సిగ్నల్ రావడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ హైవేకు సంబంధించి.. విజయవాడ నుంచి బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం వరకు 113 కి.మీ జాతీయ రహదారులతో ఈ గ్రీన్ ఫీల్డ్ వేను కనెక్ట్ చేయనున్నారు. అలాగే బెంగళూరు నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లా కొడికొండ వరకు ఉన్న 73 కి.మీ కూడా జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తారు. మొత్తం 529 కిలో మీటర్ల దూరం మార్గంలో ఇప్పటికే రెండు వైపులా ఉన్న రెండు నేషనల్ హైవేల 186 కి.మీ. మినహా మరో 343 కిలోమీటర్లు పనులు చేపట్టాల్సి ఉంది.బెంగళూరు-కడప-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేను 14 భాగాలుగా చేశారు. బాపట్ల జిల్లా జే.పంగులూరు మండలం ముప్పవరం నుంచి తాళ్లూరు మండలం తూర్పు గంగవరం వరకు నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. బాపట్ల జిల్లాలో 10 కిలోమీటర్లు, ప్రకాశం జిల్లాలో 18.5 కిలోమీటర్లు ఈ పనులు జరుగుతున్నాయి. ఈ హైవే పొడవునా ఎక్కడా కట్టడాలు దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే ఈ గ్రీన్‌ఫీల్డ్ వేకు సంబంధించి భూములు కోల్పోయిన వారికి పరిహారం కూడా చెల్లించారు. ఈ వే వెంట ఉన్న ప్రతి ఊరికి బ్రిడ్జి ఏర్పాటు చేస్తు?నారు. అలాగే గుండ్లకమ్మ నదిపై బాపట్ల జిల్లా అద్దంకి మండలం వేలమూరిపాడు-మణికేశ్వరం మధ్యలో 360 మీటర్ల పొడవున భారీ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ వే నిర్మాణం పూర్తయితే అమరావతి నుంచి బెంగళూరు త్వరగా వెళ్లొచ్చు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు కనెక్టివిటీని పెంచేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు హైవే ప్రాజెక్టు పనులు వేగవంతం చేసింది.

# ఐదు జిల్లాల్లో కరువు పరిస్థితులు

కర్నూలు, జనవరి 11, ఆంధ్రప్రదేశ్‌లో గత ఏడాది నెలకొన్న ఖరీఫ్ కరువు పరిస్థితులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన కేంద్ర నుంచి సాయం అందించే విషయంలో ఉదారంగా స్పందించాలని ఏపీ రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్, ఆర్పీ సిసోడియా కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులను రెవిన్యూ కార్యదర్శి సిసోడియా కేంద్ర బృందానికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు జిల్లాల్లోని 54 మండలాల్లో గత ఏడాది కరువు పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. అన్నమయ్య జిల్లాలో - 19మండలాలు, చిత్తూరులో - 16 మండలాలు, శ్రీ సత్య సాయిలో - 10 మండలాలు, అనంతపురంలో - 7 మండలాలు, కర్నూలులో - 2 మండలాలను ఇప్పటికే ఇప్పటికే కరువు మండలాలు ప్రకటించారు. వాటిలో 27 తీవ్ర కరువు మండలాలు, 27 మధ్యస్థ కరువు మండలాలుగా సిసోడియా పేర్కొన్నారు.కేంద్ర కరువు మాన్యువల్ ప్రకారం సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం, వర్షాభావంతో అత్యధిక డ్రైస్పెల్స్, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిశ్చర్, హైడ్రాలజీ, పంట నష్టం 33% అంతకంటే ఎక్కువ ఉన్న మండలాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం కరువు ప్రాంతాలను ప్రకటించిందని వివరించారు.కరువు ప్రభావంతో పత్తి, జొన్న, వేరుశెనగ, ఎర్ర శనగలు, మొక్కజొన్న మొదలైన 14 రకాల పంటలు దెబ్బతిని ఐదు జిల్లాల్లోని 1.06లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 1.44 లక్షల మంది రైతులు నష్టపోయారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సుమారు 1 లక్ష మంది రైతులకు రూ.16.67 కోట్ల వ్యయంతో సుమారు 1 లక్ష మంది రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలు, రూ.55.47 కోట్ల వ్యయంతో పశు గ్రాసం, పశుగ్రాస విత్తనాల సరఫరా, 60% సబ్సిడీపై , 40% సబ్సిడీపై చాఫ్ కట్టర్లు, మందుల సరఫరా వంటి ఉపశమన చర్యలు చేపట్టినట్లు కేంద్ర బృందానికి సిసోడియా వివరించారు.వ్యవసాయ శాఖ ఇన్‌పుట్ సబ్సిడీ కోసం రూ. 90.62కోట్లు, రూరల్ వాటర్ సప్లై రూ. 0.78 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై రూ. 4.89 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.55.47 కోట్లు ఆర్థిక సహాయం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో కరువు నష్టానికి సంబంధించి వాస్తవిక వివరాలను అందించామని, రైతులను ఆదుకోడానికి సత్వరమే రూ.151.77 కోట్లు సాయం చేయాలని కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లోని కరువు మండలాల్లో రైతులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను గమనించామని తమ నివేదికలో కేంద్రానికి అన్ని విషయాలను సమగ్రంగా తెలుపుతామని అన్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ కరువు పరిస్థితుల తెలియజేశాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులు కరువు వల్ల తమకు జరిగిన నష్టాన్ని వివరించారని చెప్పారు. త్వరగా కమిటీ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందించి వీలైనంత మేర ఆదుకోవడానికి తమవంతు సహకారాన్ని అందిస్తామని పెరిన్ దేవి స్పష్టం చేశారు.

భారత శక్తి

ఆదివారం, 12 జనవరి 2025

## లారీని వెనకనుండి ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు.. ముగ్గురు మృతి

మహబూబ్ నగర్ , జనవరి 11

జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్తున్న జేబీటీ ట్రావెల్స్ బస్సు ముందు వెళుతున్న లారీని ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందారు. రోడ్డుపై వెళ్తున్న కారు టైర్ బరస్ట్ కావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు.. అది చూసి వెనకున్న లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ఆ వెనకాల వస్తున్న బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై పెరిగిన వాహనాల రద్దీ

నల్గొండ , జనవరి 11లుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. సొంత ఊరిలో సంక్రాంతి పండుగను బంధుమిత్రులతో కలిసి జరుపుకొనేందుకు జనాలు సొంత వాహనాల్లో బయలుదేరడంతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. తెలంగాణలో శనివారం నుంచి విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పిల్లలతో కలిసి కుటుంబ సభ్యులంతా కార్లు, ఇతర వాహనాల్లో బయలు దేరారు. దీంతో శుక్రవారం వేలాది వాహనాలు ఒక్కసారిగా రోడ్డెక్కడంతో జాతీయ రహదారి రద్దీగా మారింది..

## ఆగని సైబర్ దాడులు

ముంబై, జనవరి 11,

మోసగాళ్లు సాంకేతికతను తమకు అనుకూలంగా మలుచుకుని ప్రజలను మోసం చేసి సొమ్ము దోచుకుంటున్నారు. తాజాగా భారత్‌లో సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుండడంతో ముంబైకి చెందిన ఓ వృద్ధురాలు రూ. 1.5 కోట్లు పోగొట్టుకుంది. దక్షిణ ముంబైకి చెందిన 78 ఏళ్ల వృద్ధురాలు. ముంబై అత్యంత ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ బంధువు. తనపై మనీ ఫ్రాడ్ ఫిర్యాదు అందిందని పేర్కొంటూ మోసానికి పాల్పడ్డాడు. యుఎస్ నుండి తన కుమార్తెకు ఆహారం పంపడానికి ఒక వృద్ధ మహిళ కొరియర్ సర్వీస్‌ను ఉపయోగించడంతో స్కామ్ చేశారు. వృద్ధురాలు కొరియర్ చేయడానికి ప్రయత్నించగా, మరుసటి రోజు ఆమెను సంప్రదించిన వ్యక్తి తాను కొరియర్ కంపెనీ నుండి మాట్లాడుతున్నానని చెప్పాడు.వృద్ధురాలు అక్రమంగా సరుకులు రవాణా చేస్తుందని మోసగాడు భయపెట్టాడు. అలాగే వృద్ధురాలి పేరిట ఉన్న పార్శిల్‌లో వృద్ధురాలి ఆధార్ కార్డు, గడువు ముగిసిన పాస్‌పోర్టు, క్రెడిట్ కార్డు, 2000 అమెరికన్ డాలర్లు, అక్రమ వస్తువులు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా వృద్ధురాలిపై మరికొన్ని ఆరోపణలు చేశాడుఆ తర్వాత వృద్ధురాలి నుంచి డబ్బులు వసూలు చేయాలనే లక్ష్యంతో మోసగాళ్లు పలు శాఖల ఉన్నతాధికారులను సంప్రదించారు. ఆడియో కాల్‌తో పాటు, ఉన్నతాధికారుల వేషధారణతో వీడియో కాల్ ద్వారా వృద్ధురాలిని సంప్రదించారు. ఆ తర్వాత అరెస్ట్ రిపోర్టుతో సహా పలు పత్రాలను బెదిరించారు. దీంతో భయపడిన వృద్ధురాలు వారి సూచనల మేరకు రూ. 1.51 కోట్లను మోసగాళ్లకు పంపించింది. ఇలాంటివి దేశంలో ఎన్నో జరుగుతున్నాయి. మీ బ్యాంకు ఏటీఎం బ్లాక్ అయ్యిందనే, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల సాకులు చెబుతూ జనాలను నిలువునా దోచుకుంటున్నారు.ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్నాయి. అందువల్ల, ఎవరైనా మిమ్మల్ని ఈ విధంగా సంప్రదిస్తే, ఏ కారణం బ్యాంక్ ఖాతా వివరాలు, డబ్బు లావాదేవీలు వంటి వివరాలు చెప్పవద్దు. పోలీసులు, ఆదాయపన్ను అధికారులమంటూ కాల్స్ చేసిన స్పందించవద్దు. ముఖ్యంగా బ్యాంకుల పేరుతో ఎవరు కాల్ చేసి వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లో చెప్పవదని పోలీసులు సూచిస్తున్నారు. అలాగే కేవైసీకి సంబంధించి వివరాలు, ఓటీపీలు అస్సలు చెప్పకండి. లేకుంటే తీవ్రంగా మోసపోయే ప్రమాదం ఉంది.

## కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి


వ్యవసాయ రంగం లో రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభం పరిష్కారం చేయాలి అని,రైతులు పండించిన పంటలు కు చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ పంజాబ్ హర్యానా సరిహద్దులో ఖనోరీ లో 46 రోజుల నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ దలైవాల్ కు మద్దతుగా గురువారం వైరా లో సంఘీభావం గా రైతులు ప్రదర్శన నిర్వహించారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మూలం గా వ్యవసాయ రంగంలో తీవ్రమైన సంక్షోభం లో ఉన్నారు అని అన్నారు,గత ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా నల్ల చట్టాలను రద్దు చేసి చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కల్పిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు అన్నారు మళ్లోమారు నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం అమలు చేయాలని ప్రయత్నం చేయడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతు నేత జగ్జీత్ సింగ్ దలైవాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో,తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెపాటి రామారావు,కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, దొడ్డపనేని కృష్ణార్జున్ రావు,సంక్రాంతి నర్సయ్య, కురుగుంట్ల శ్రీనివాసరావు ,సంక్రాంతి పురుషోత్తం, మచ్చా కృష్ణ మూర్తి, రుద్రాక్షల సరసింహారావు, పారుపల్లి శ్రీనాథ్,వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ,పాసుంగులపాటి చలపతిరావు, మాదపాటి మల్లికార్జున్, వేల్పుల రాములు, అమరనేని కృష్ణ,కొంగర సుధాకర్, పాషా,చిత్తారు లక్ష్మణ్, నూకల వెంకటేశ్వరరావు,దేవబత్తిని వెంకటేశ్వరరావు,దొనపాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగంలో కీలక మార్పులు

గుంటూరు, జనవరి 11, (న పాఠశాల విద్యా సంస్కరణలు అమలు చేస్తూ గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 117ను ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. అయితే జీవో 117ను రద్దు చేసినప్పటికీ ఇంచుమించు అదే విధానాలతో మళ్లీ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు ఉత్తర్వులను విడుదల చేశారు. గత జీవో నెంబర్ 117లో కంటే కొన్ని మార్పులు చేశారు.గతంలో ఉన్న ఆరు రకాల పాఠశాలలకు బదులు ఐదు రకాల పాఠశాలల విధానాన్ని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. గతంలో ప్రవేశపెట్టిన శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్ల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించింది. ఫౌండేషనల్ స్కూళ్లను అలానే కొనసాగించింది. అయితే ఫౌండేషనల్ స్కూల్ ప్లస్ పేరును బేసిక్ ప్రైమరీ స్కూల్‌గా మర్చింది.ప్రీ హైస్కూల్ విధానాన్ని రద్దు చేసి మోడల్ ప్రైమరీ స్కూల్‌గా ముందుకు తీసుకొచ్చింది. 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే హై స్కూల్ ప్లస్ విధానాన్ని ఏం చేస్తారో అనేది స్పష్టం ఇవ్వలేదు. ఫౌండేషనల్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 1:20 ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించాలన్న విద్యా వేత్తల డిమాండ్‌ను పట్టించుకోలేదు. గత ప్రభుత్వం వలే ఇప్పుడు కూడా విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తిని నిర్ణయించింది.

పెరగనున్న ఏకోపాధ్యాయ పాఠశాలలు?

ఫౌండేషనల్ స్కూల్‌లో 1:30 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను కేటాయించింది. విద్యార్థుల సంఖ్య 30 దాటితే మరో ఎస్‌జీటీని కేటాయిస్తామని పేర్కొంది. బేసిక్ ప్రైమరీ స్కూల్‌లో 1:20 నిష్పత్తి ప్రకారం అమలుచేస్తామని 60 దాటితేనే మరోపోస్టు ఉంటుందని తెలిపింది. దీనివల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కు ఉంటే ఐదు తరగతులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఐదుగురిని కేటాయిస్తారు.ఎన్‌రోల్‌మెంట్ 120 కంటే ఎక్కువ ఉంటే ప్రధానోపాధ్యాయ పోస్టు ఉంటుంది. 150 దాటితే ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఎస్‌జీటీ ఉంటారు. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల సంఖ్య 45-60 మధ్య ఉన్నా మోడల్ ప్రైమరీ స్కూల్ ఉంటుంది. అయితే సామాజిక పరిస్థితులు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల ఆధారంగా పాఠశాల యాజమాన్య కమిటీ మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటును ప్రతిపాదించే అవకాశం ఉంటుంది. అయితే దీంతో మళ్లీ పాత పద్దతికే పాఠశాల విద్య వస్తుంది. ప్రైవేట్ పాఠశాలల్లో చేరికలు పెరుగుతాయో?. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్‌అవుట్ రేటు పెరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.విద్యార్థుల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను మోడల్, బేసిక్ ప్రైమరీగా మార్చుతారు. 6, 7, 8 తరగతుల విద్యార్థులను దగ్గరలో ఉన్న పాఠశాలలకు తరలిస్తారు. 6, 7, 8 తరగతులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 కంటే ఎక్కువగా ఉంటే, దానిని హైస్కూల్‌గా మార్చుతారు.హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య 76 కంటే ఎక్కువగా ఉంటేనే ప్రధానోపాధ్యాయుడు, పీఈటీ పోస్టులు ఉంటాయి. విద్యార్థుల సంఖ్య 400 దాటితే ఆయా స్కూళ్లకు రెండో పీఈటీని కేటాయిస్తారు. విద్యార్థుల సంఖ్య 751 ఉంటే మూడో పీఈటీ పోస్టు ఉంటుంది. పోస్టులు, విద్యార్థుల సంఖ్య ఆధారంగా మ్యూజిక్, ఆర్ట్, డ్రాయింగ్, క్రాఫ్ట్ పోస్టులు ఉంటాయి.గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డులలో మోడల్ ప్రైమరీ స్కూల్ గుర్తించేందుకు కమిటీలు ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో ఉండే కమిటీలో కన్వీనర్‌గా ఎంఈవో-1, కో కన్వీనర్‌గా ఎంఈవో-2 ఉంటారు. సభ్యులుగా ఐసీడీఎస్ సీడీపీవో, ఎంఆర్‌వోతో పాటు ఎంపీడీవోగానీ మున్సిపల్ కమిషనర్‌గానీ సభ్యులుగా ఉంటారు. క్లస్టర్ స్థాయి కమిటీల్లో కన్వీనర్‌గా క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా, సభ్యులుగా ఎంఈవో 1, 2, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు ఉంటారు. ఈ రెండు కమిటీలు పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలతో సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలల ఏర్పాటు గురించి చర్చిస్తారు.



పాత విధానం ప్రకారం...

1. శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ (పీపీ 1, పీపీ 2)
2. ఫౌండేషన్ స్కూల్ (పీపీ 1, పీపీ 2, 1, 2 తరగతులు)
3. ఫౌండేషన్ ప్లస్ స్కూల్ (పీపీ 1, పీపీ 2, 1 నుంచి 5 తరగతులు)
4. ప్రి హైస్కూల్ (3 నుంచి 8 తరగతులు)
5. హై స్కూల్ (3 నుంచి 12 తరగతులు)

కొత్త విధానం ప్రకారం...

1. శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ (పీపీ 1, పీపీ 2)
2. ఫౌండేషన్ స్కూల్ (పీపీ 1, పీపీ 2, 1, 2 తరగతులు)
3. బేసిక్ ప్రైమరీ స్కూల్ (పీపీ 1, పీపీ 2, 1 నుంచి 5 తరగతులు)
4. మోడల్ ప్రైమరీ స్కూల్ (పీపీ 1, పీపీ 2, 1 నుంచి 5 తరగతులు)
5. హై స్కూల్ (6 నుంచి 10 తరగతులు)

మోడల్ ప్రైమరీ స్కూల్స్ నియమాలు:

1. 60+ విద్యార్థులున్న చోట ఏర్పాటు చేస్తారు.
2. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటారు.
3. 120+ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు
4. 150+ విద్యార్థులకు అదనపు ఎస్‌జీటీ

అప్పర్ ప్రైమరీ స్కూళ్ల మార్పులు:

1. ర30 విద్యార్థులు - ప్రాథమిక పాఠశాలగా మార్పు
2. 60+ విద్యార్థులు - హైస్కూల్ గా అప్‌గ్రేడ్ చేస్తారు.
3. 31-59 విద్యార్థులు - కేస్ బై కేస్ పరిశీలన

హైస్కూల్స్ నియమాలు:

1. 75+ విద్యార్థులకు ఊఓ మరియు ఖఇ పోస్టులు
2. 54+ విద్యార్థులకు రెండవ సెక్షన్
3. ప్రతి 40 మందికి కొత్త సెక్షన్ ఉంటుంది.

అమలు ప్రక్రియ:

1. మండల ఑ క్లస్టర్ కమిటీల ఏర్పాటు
2. ఎస్ఎంసీ సంప్రదింపులు
3. తల్లిదండ్రుల అంగీకారం

ప్రత్యేక నిబంధనలు:

1. అవరోధాలున్న ప్రాంతాల్లో బేసిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తారు.
2. 3 కిలో మీటర్ల లోపల హైస్కూల్ లేనిచోట ప్రత్యేక ఏర్పాట్లు
3. అవసరమైన చోట రవాణా భత్యం అందజేస్తారు.

ఉపాధ్యాయుల పునర్వ్యవస్థీకరణ:

1. యూడీఐఎస్ఈ డేటా ప్రకారం పోస్టుల కేటాయింపు ఉంటుంది.
2. అన్ని రకాల పాఠశాలల మధ్య సర్దుబాటు చేస్తారు.

# ఆత్రేయపురంలో బోట్ ఫైట్

కాకినాడ, జనవరి 11, పొగ మంచుల్లో.. భోగి మంటల్లో.. చుట్టాల పిలుపుల్లో.. మనసారా మాటల్ని కలిపేస్తూ.. అందరినీ ఒక్కటి చేసేదే సంక్రాంతి. ప్రేమానురాగాలతో, ఆప్యాయతలతో గడిపే సంతోష సమయమిది. పండక్కి నవ్వులతో స్వాగతం పలికే ఊళ్లు.. హృదయాల్ని కదిలించే పలకరింపులు, తెలుగు



సంప్రదాయాన్ని, తెలుగు వాళ్లందరినీ ఏకం చేసే గొప్ప సంస్కృతి సంక్రాంతి. అందుకోసమే.. ఎక్కడున్నా పండక్కి మనసు ఊరు మీదకు లాగుతుంది. ల్యాగ్ లేకుండా బ్యాగు సర్దుకొని పల్లెకు వెళ్లిపోయేలా చేస్తుంది.ఈ సంక్రాంతి పండుగలో.. కుటుంబ సభ్యులు, స్నేహితులతో సరదాగా గడపడమే కాదు.. కిక్కిచ్చే ఎలిమెంట్స్ ఇంకా చాలానే ఉన్నాయ్. కోళ్ల పందాల్లో.. పందెం పుంజులు చూపే పౌరుషాలు.. తిరునాళ్లు, సంబరాలు.. ఇలా చాలానే ఉంటాయి. ఇవన్నీ.. ఏడాది పాటు మనం పడే కష్టాన్ని మర్చిపోయేలా చేస్తాయి. కొన్ని నెలలకు కావాల్సినన్ని మధుర స్మృతుల్ని మిగులుస్తాయి. 3 రోజులు.. ఆనందోత్సాహాలతో చేసుకునే సంక్రాంతి పండుగ.. ప్రకృతి సౌందర్యాన్ని ఆవిష్కరిస్తుంది. మన తెలుగింటి బంధాల్ని బలపరుస్తుంది. సంక్రాంతి.. మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దం. ఆత్మీయతలూ, అనురాగాలకు నిలువెత్తు నిదర్శనం. మొత్తంగా.. సంక్రాంతి పండుగంటే పల్లెలదే.. నూతన సంవత్సరంలో పెద్ద పండుగని.. ఆస్వాదించాలంటే.. అమ్మలాంటి పల్లెకు పోవాల్సిందేఆంధ్రాలో ఇప్పటికే సంక్రాంతి సందడి మొదలైంది. ఆత్రేయపురం అంటే పూతరేకులే గుర్తొస్తాయి. బట్ ఫర్ ఏ ఛేంజ్.. ఈ సంక్రాంతి నుంచి.. కేరళ మాదిరి పడవ పోటీలు కూడా గుర్తొస్తాయి. కోనసీమలో లక్షల ఎకరాలకు నీరందించే ప్రధాన కాలువలో నిర్వహించబోయే పడవ పందాలు.. ఈసారి స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలవబోతున్నాయి. కోనసీమ తిరుమలగా పిలవబడే.. వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో.. ఈ పడవ పోటీలు జరగబోతున్నాయి. ఇక్కపై.. ప్రతి సంక్రాంతికి కోడి పందాలతో పాటు పడవ పందాలు కూడా నిర్వహిస్తామంటున్నారు నిర్వాహకులు.ఆత్రేయపురంలో జరగబోయే పడవ పోటీలకు.. రాష్ట్రం నలుమూలల నుంచి స్విమ్మర్స్, బోర్డర్స్ వస్తున్నారు. మొత్తం.. ఐదు విభాగాల్లో ఈ పడవ పోటీలు నిర్వహించనున్నారు. సుమారుగా.. ఫోర్ మెన్ డ్రాగన్ బోటింగ్ పోటీల్లో 150 మంది వరకు పాల్గొననున్నారు. అలాగే.. డ్రాగన్ బోట్, కెనోస్ లాలం, కెనోస్ స్ప్రింట్, కెనో పోలో, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా కెనో పారా బోట్స్ విభాగాల్లో.. పడవ పోటీలు జరగనున్నాయి. కృష్ణా జిల్లాలోని మారుమూల పల్లెటూరులోని.. మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన గాయత్రి.. భారత్ తరఫున కెనోస్ లాలం విభాగంలో పోటీ పడి.. ఏడు మెడల్స్ సాధించింది. ఇంతటి ప్రతిభ కలిగిన గాయత్రి.. ఈసారి ఆత్రేయపురం పడవ పోటీల్లో పాల్గొనబోతోంది. పందెం ఎక్కడైనా.. ప్రాక్టీస్ ఒకేలా ఉంటుందని గాయత్రి చెబుతోంది. ఆ అమ్మాయి చేస్తున్న విన్యాసాలు.. అందరినీ కట్టిపడేస్తున్నాయి.ఇటీవల జరిగిన నేషనల్ ఫోర్ మెన్ డ్రాగన్ బోట్ పందాల్లో.. ఆంధ్రకు కాంస్య పతకం సాధించిన గిరిబాబు, భాస్కర్ కూడా ఆత్రేయపురం పడవ పోటీల్లో పాల్గొననున్నారు. సాధారణ స్విమ్మర్లుగా ఉండే తమను.. బోట్స్‌మెన్‌గా మార్చిన కోచ్ శివారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చెబుతున్నారు. కొండల మధ్య నుంచి వచ్చే వాటర్ ఫోర్స్ మధ్యలో చేసే కెనోసాలం బోటింగ్ ప్రాక్టీస్‌కి అనువైన ప్రదేశం.. ఆత్రేయపురం లొల్లలాకుల దగ్గర ఉందంటున్నారు. పోటీలు ముగిసిన తర్వాత.. 15 రోజుల పాటు క్యాంపును ఏర్పాటు చేస్తున్నట్లు కోచ్ శివారెడ్డి తెలిపారు.

## వైరా రిజిస్ట్రేషన్ ఆఫీసులో అర్ధరాత్రి రిజిస్ట్రేషన్లు

ఖమ్మం, జనవరి 11, (నూ

కేరోజు 99 రిజిస్ట్రేషన్లు.. అది కూడా రాత్రిపూట.. ఇంతకీ ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతోంది?

కోట్ల విలువైన భూమి.. రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ అయింది. ఇలా ఒకటి కాదు రెండు కాదు 99 దాకా రిజిస్ట్రేషన్లు జరిగిపోయాయి. రాత్రిపూట ఈ వ్యవహారం జరగడం అనుమానాలకు తావిస్తోంది. ఇలా రిజిస్ట్రేషన్ అయిన భూమి విలువ దాదాపు వందల కోట్లు ఉంటుంది. ఈ సంఘటన జరిగిన వెంటనే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిస్పందించారుఉమ్మడి ఖమ్మం జిల్లానుంచి భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మంత్రులుగా ఉన్నారు. వీరిలో భట్టి విక్రమార్క సొంత మండలం అయిన వైరాలో 99 రిజిస్ట్రేషన్లు ఒక్కరోజు రాత్రి పూర్తి కావడం అనుమానాలకు తావిస్తోంది.. వైరా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం వేదికగా రాత్రి సమయంలో ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరిగింది. ఈ వ్యవహారం రిజిస్ట్రేషన్ల స్టాంపుల శాఖలో కలకలం రేపుతోంది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం లో ఆమోదం పొందని స్థిరాస్తి ప్లాట్లకు 99 రిజిస్ట్రేషన్లు చేయడం విశేషం. వైరా అసెంబ్లీ నియోజకవర్గంగా ఉంది. ఇది ఖమ్మం నగరపాలక సంస్థకు దగ్గరోనే ఉంటుంది. వైరా పురపాలక సంఘంగా ఏర్పడింది. వైరా నియోజకవర్గ పరిధిలో కొనిజర్ల మండలం ఉంటుంది. జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ఈ మండలంలో భూములకు విపరీతమైన ధరలు ఉన్నాయి. ఈ మండలంలో అనేకంగా స్థిరాస్తి వెంచర్లు ఉన్నాయి. కొన్ని వెంచర్ల నిర్వాహకులు ఎల్ ఆర్ ఎస్ పథకానికి దరఖాస్తు చేసుకున్నా అనుమతులు ఇంకా రాలేదు. అయితే క్రమబద్ధీకరణకు అనుమతులు లభించని ప్లాట్లకు వైరా సబ్ రిజిస్ట్రార్ ఏకంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం సంచలనం కలిగిస్తోంది. కొణిజర్ల మండలంలో తనికెళ్ళ, అమ్మపాలెం గ్రామాల్లో విస్తారంగా వెంచర్లు ఉన్నాయి. ఇక్కడ భూమికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇక్కడ ఏర్పాటుచేసిన వెంచర్లలో సరైన నిబంధనలు పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి.. గత ప్రభుత్వం అనుమతి పొందని లేఅవుట్లలో స్థలాలను రిజిస్ట్రేషన్లు చేయకుండా నిబంధనలు విధించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా కొనసాగిస్తోంది.

లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయి. ఇప్పటివరకు 4.50 లక్షల దరఖాస్తులను పూర్తి చేసామని అధికారులు చెబుతున్నారు.. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీటీసిపి, రెరా అనుమతులు పొందిన వెంచర్లకు మాత్రమే రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతోంది..ఎల్ ఆర్ ఎస్ లేకపోయినప్పటికీ గుట్టుగా రిజిస్ట్రేషన్లు చేయడం అనుమానాలకు తావిస్తోంది. దీని వెనక భారీగానే నగదు చేతులు మారిందని తెలుస్తోంది. ఈ విషయం తెలియడంతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రంగంలోకి దిగారు.. రిజిస్ట్రేషన్ లపై ఆరా తీశారు . ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని డిఐజికి ఆదేశాలు జారీ చేశారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే రెవెన్యూ శాఖలో ప్రక్షాళన మొదలుపెట్టారు.. దాదాపు అందరి అధికారులను బదిలీ చేశారు. చాలాకాలం ఒకే చోట పని చేసిన అధికారులను మరో ప్రాంతానికి ట్రాన్స్ఫర్ చేశారు. రెవెన్యూ విభాగంలో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేశారు. ఇంత చేస్తున్నప్పటికీ ఇలా జరగడం రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులకు మింగుడు పడటం లేదు.

## ఢిల్లీ ఎన్నికల్లో ఓబీసీ ఫైట్

న్యూఢిల్లీ, జనవరి 11, (న్యూస్ పల్స్)

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 26 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. కానీ అంతకు ముందే రాజధాని ఢిల్లీలో రాజకీయ గందరగోళం నెలకొంది. జాట్ కమ్యూనిటీని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చాలని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు.ఆప్ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఒక లేఖ రాశారు. ఈ లేఖలో జాట్ కమ్యూనిటీని కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది మాత్రమే కాదు ప్రధాని మోదీ 'జాట్ సమాజానికి' ద్రోహం చేశారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఓబీసీ హోదా ఉన్న జాట్లను ఇతర అన్ని కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కేజ్రీవాల్ అన్నారు.ఏ కులాన్ని అయినా ఓబీసీ జాబితాలో చేర్చే ప్రక్రియ ఏమిటో తెలుసా.. సమాచారం ప్రకారం, ఏదైనా కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చాలంటే లోక్‌సభ , రాజ్యసభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాల్సి ఉంటుంది. ఆ తరువాత బిల్లు చివరకు రాష్ట్రపతికి వెళుతుంది. అక్కడి నుండి, రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాత ఆ బిల్లును అమలు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడుతుంది.దేశంలో కొత్త చట్టం తీసుకురావాలంటే లోక్‌సభ, రాజ్యసభలో బిల్లును ఆమోదించాల్సిన విధానం. అదేవిధంగా, ఓబీసీలో కొత్త కులాన్ని చేర్చడానికి, బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా కొత్త చట్టాన్ని తీసుకురావాలి. ప్రభుత్వం ఏదైనా కులాన్ని ఓబీసీలో చేర్చడానికి బిల్లు తీసుకురావాల్సి వస్తే, ముందుగా ఆ విషయంపై సాధారణ ప్రజలు, దాని నిపుణులు, తదితరుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. అభిప్రాయాలను స్వీకరించిన తర్వాత అందులో వచ్చిన సూచనల ఆధారంగా నిపుణుల బృందం ద్వారా ప్రభుత్వం దానిని రూపొందిస్తుంది. ముసాయిదాను రూపొందించిన తర్వాత, దానిని న్యాయ మంత్రిత్వ శాఖకు పంపుతారు. అక్కడ బిల్లు చెల్లుబాటు, చట్టబద్ధమైన అంశాలను పరిశీలిస్తారు.దీని తరువాత బిల్లును మంత్రివర్గానికి పంపుతారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు.

# కోట్లలో కోళ్ల పందేలు

ఏలూరు, జనవరి 11, సంక్రాంతి వచ్చిదంటే చాలు.. ఆంధ్రాలో కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. ముఖ్యంగా.. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో ఈ హంగామా పీక్స్‌లో ఉంటుంది. బరిలోని పందెం కోళ్లది గెలుపు కోసం పోరాటమైతే.. పందెం రాయుళ్లది పరువు కోసం ఆరాటం. వేలాది మంది కవ్వింపులు, కేరింతల మధ్య భీకర యుద్ధమే జరుగుతుంది. ఇదంతా.. పరువు ప్రతిష్టలకు, పౌరుష రోషాలకు సంబంధించిన రణం. అంత హీట్ ఉంటుంది కాబట్టే.. ఈ పందెం పుంజుల పందాల ముందు.. గుర్రపు పందాలు కూడా బలాదూర్ అంటారు.అయితే.. కోడి పందాలంటే.. బరిలో రెండు పుంజులు



పోట్లాడటం కాదు. వేల కోట్లు చేతులు మారడం కూడా! ఎస్.. కొబ్బరి తోటల్లో జరిగే ఈ కోళ్ల యుద్ధాన్ని చూసి.. జబ్బలు, తొడలు చరుచుకునే పందెంరాయుళ్లు ఎందరో ఉన్నారు. గల్లా పెట్టెల్లోని.. నోట్ల కట్టలు.. కట్టలు తెంచుకొని బరుల్లోకి వచ్చేస్తాయి. కత్తి కట్టిన కోడి.. అవతలి పుంజును పడగొట్టిన ప్రతిసారీ.. పందెంరాయుళ్ల చేతులు మీసాల్ని మెలేస్తాయి. ప్రతి పందెం రౌండ్‌కి.. నోట్లు వర్షంలా కురుస్తాయి.సంక్రాంతి కోడి పందాలంటే.. పుంజుల పౌరుషాలే కాదు.. చేతులు మారే కోట్ల కట్టలు కూడా! ఓ పందెం దెబ్బకు ఒకరు గరీబుగా మారిపోతే.. మరో పందెంలో.. గరీబే గద్దెనెక్కుతాడు. బరిలో దిగాక కోడి తేడా కొడితే.. జీవితాలే తారుమారైపోతాయి. దెబ్బకు అదృష్ట రేఖ.. దురదృష్టరేఖగా మారిపోతుంది. ఇవన్నీ తెలిసే.. పందెంరాయుళ్లు తొడగట్టి మరీ కొబ్బరితోటల్లోకి వెళ్తారు. తమ పుంజుని బరిలోకి దించుతారు. కొందరైతే.. ఆస్తుల్ని అమ్ముకొని మరీ పందాలు కాస్తారు. మెడలో పులి గోరు చైన్లు, వేళ్ల నిండా ఉంగరాలు, చేతులకు బ్రాస్‌లెట్లతో వచ్చినోళ్లు కూడా.. చివరికి ఒట్టి చేతులతో వెనుదిరుగుతారు. అయినాసరే.. సంక్రాంతి కోడి పందాలకు ఉండే క్రేజే వేరు. ఆంధ్రాలో అదో సంప్రదాయం. అంతకుమించిన సంబరం. అందుకే.. సంక్రాంతి సమయానికి.. అంతా ఊళ్లలో వాలిపోతారు. పందెం బరుల్లో దిగిపోతారు.ఆంధ్రాలో సంక్రాంతి కోడి పందాల్లో పాల్గొనడం.. అంత చిన్న విషయం ఏమీ కాదు. జేబులో వందో వెయ్యో పెట్టుకొని వెళితే.. అక్కడ పందెం కోడి కాదు కదా.. పందాలు చూస్తూ తినేందుకు చికెన్ పకోడీ కూడా రాదు. పందెంలో పుంజుని దించాలంటే.. ఏకంగా డబ్బు సంచులే తీసుకెళ్లాలి. బరుల్ని ఏర్పాటు చేసే చోటుని బట్టి.. పందెం బీటు మారుతుంటుంది. ఒక్కో కోడి పందెం 5 వేల నుంచి మొదలై.. 5 లక్షలు, 10 లక్షల దాకా ఉంటుంది. కేవలం.. ఆంధ్రా వాళ్లే కాదు.. హైదరాబాద్, చెన్నై నుంచి కూడా పందెం రాయుళ్లు డబ్బు సంచులతో వచ్చి మరీ బరుల్లో తొడగొడతారు. వాళ్లకు తగ్గట్లుగా.. అదృష్టం కలిసొచ్చి.. వాళ్ల పుంజు కూడా బరిలో తొడగొడితే.. మరో 2, 3 డబ్బు సంచులతో ఊరెళ్తారు. లేకపోతే.. తెచ్చింది కూడా పోగొట్టుకొని.. వట్టి చేతులతో వెనుదిరుగుతారు.కొన్నాళ్ల క్రితం వరకు.. ఏపీలో కోడి పందాలంటే.. వేలు, లక్షల్లోనే జరిగేవి. కానీ.. ఇప్పుడు లక్షల్లో పందెం కాయడం కామనైపోయింది. కొన్ని చోట్ల.. అరుదైన పుంజులపై కోటి రూపాయల పందెం కూడా నడుస్తోంది. ఈ స్థాయిలో పందాలు నిర్వహిస్తున్నారు కాబట్టే.. వేల కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయ్. ఇదంతా.. జస్ట్ వారం గ్యాప్‌లోనే. సాధారణంగానే.. గోదావరి జిల్లాలతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కోడి పందాలపై దాదాపు 3 వేల కోట్లకు పైనే చేతులు మారతాయనే లెక్కలున్నాయ్. ఈసారి.. ఆ బెట్టింగ్‌లు 6 వేల కోట్ల దాకా వెళ్లొచ్చనే అంచనాలున్నాయి.కొన్ని క్షణాల్లోనే తేలిపోయే కోడి పందాల కోసం.. కోట్లు తగలేయడమేంటి? వేల కోట్ల పందాలు కాయడమేంటనే వాదనలు వినిపిస్తుండొచ్చు. కానీ.. అక్కడ సీన్ మరోలా ఉంటుంది. కోడి పందాల్లో పాల్గొనడం దగ్గర్నుంచి.. పందెంలో పుంజుని గెలిపించుకోవడం దాకా.. ప్రతి సీన్ ప్రతిష్ఠాత్మకమే. అందుకే.. లక్షలు, కోట్లలోకి వెళ్లిపోతాయ్ పందాలు. చివరికి.. విదేశాల్లో సెటిలైనోళ్లు కూడా సంక్రాంతికి సొంతూళ్లకు వచ్చి పందాలు కాస్తుంటారంటే.. పరిస్థితులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం కొన్ని నిమిషాల్లోనే.. లక్షలు ఆవిరైపోతున్నా అస్సలు తగ్గరు. బ్యాంక్ బ్యాలెన్స్ ఖాళీ అయ్యే దాకా.. బరి నుంచి కదలరు.ఇప్పటికే.. ఏపీలో కోళ్ల పందాల కోసం భారీ స్థాయిలో బరులు సిద్ధమైపోయాయి. పందెం కోళ్లు కూడా సంక్రాంతి సమరానికి సై అంటే సై అంటున్నాయి. వేల కోట్ల రూపాయలు.. చేతులు మారేందుకు రెడీగా ఉన్నాయి. ఈసారి ఒక్కో జిల్లాలో కనీసం 600 కోట్లకు పైనే పందాలు జరుగుతాయనే అంచనాలున్నాయి. ఇంతకుముందుతో పోలిస్తే.. ఈసారి కోడి పందాలు జోరుగా సాగే అవకాశం ఉందంటున్నారు.సంక్రాంతికి వారం ముందు నుంచే.. కోడి పందాల హడావుడి మొదలైపోతుంది. భోగి, సంక్రాంతి, కనుమ రోజుల్లో కోడి పందాల హీట్ పీక్‌కు చేరుతుంది. వందల కోట్ల రూపాయలు చేతులు మారేది కూడా ఈ 3 రోజుల్లోనే. పండగ రోజుల్లో.. ఒక్కో బరి దగ్గర ఏర్పాట్లకే దాదాపుగా 30 లక్షల దాకా ఖర్చవుతుంది. అంటే.. అక్కడ ఏ స్థాయిలో పందాలు నిర్వహిస్తారో లెక్కేసుకోవచ్చు. ఈ ఖర్చుని కూడా పందెం రాయుళ్ల నుంచే వసూలు చేస్తారు నిర్వాహకులు. ఒక్కో పందెం నుంచి పది పర్సెంట్ కమిషన్ తీసుకుంటారు.అంటే.. 10 లక్షల పందెం కాస్తే.. లక్ష రూపాయలు బరి నిర్వాహకులకు ఇచ్చేయాల్సిందే. కేవలం.. కోడి పందాలు మాత్రమే కాదు.. ఈ బరుల చుట్టూ గుండాట, పేకాట, మట్కా లాంటి జూదాలు కూడా నడుస్తుంటాయి. అక్కడే.. పందెం రాయుళ్లకు కావాల్సిన ఫుడ్, ఆల్కహాల్‌తో పాటు కావాల్సినవన్నీ దొరికేస్తాయి. ఇవన్నీ నిర్వహించుకునేందుకు.. మొత్తంగా 20 లక్షల నుంచి కోటి దాకా వసూలు చేస్తారనే టాక్ ఉంది. ఇక్కడ.. బరి నిర్వాహకుల్ని కాదని.. ఎవరూ ఏమీ చేయలేరు. అందుకే.. వేరే ఆప్షన్ లేకుండా వారు అడిగినంత ఇచ్చేస్తారు.పందెంరాయుళ్లలో వీఐపీలు, సెలబ్రిటీలు కూడా ఉంటారు. కోడి పందాలు జోరుగా నడిచే జిల్లాల్లో వాళ్లు మకాం వేస్తారు. వీరి కోసం.. ప్రత్యేకంగా పెద్ద బరులు నిర్వహిస్తారు. అక్కడ ఫుడ్, అకామిడేషన్ అంతా వేరే లెవెల్లో ఉంటుంది. అందులోకి.. ఎవరిని పడితే వాళ్లకు ఎంట్రీ ఉండదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రమే అక్కడకు వెళ్లేందుకు.. కోడి పందాలు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ కోళ్ల పందాల క్రేజ్.. తెలంగాణకు కూడా పాకింది. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి.. బరుల్లోకి దిగుతున్నారు. కొందరు.. హైదరాబాద్ చుట్టుపక్కల పందెం కోళ్లని పెంచి.. వాటిని కోనసీమకు తీసుకెళ్లి.. పందాలు వేస్తున్నారు. అక్కడ స్థానికంగా ఉండే వారి పేర్ల మీద.. తమ పుంజుల్ని దించుతున్నారు కొందరు బడా బాబులు.బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఓ ట్రాన్స్‌లోకి వెళ్లిపోతారు. ఆ సమయంలో.. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళు వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు.ఇప్పుడంటే.. డబ్బులు పెట్టి కోళ్లపై పందాలు కాస్తున్నారు గానీ.. వందల ఏళ్ల క్రితం ఇదంతా కేవలం వినోదానికి మాత్రమే అన్నట్లుగా ఉండేది. అయితే.. చరిత్రలో కోళ్ల పందాలనే యుద్ధాలుగా భావించేవారు. పల్నాడు, బొబ్బిలి, విజయనగర రాజుల మధ్య కూడా కోడి పందాలు ప్రతిష్టాత్మకంగా సాగాయి. అప్పట్లో.. పందెం కోడి ఓడితే.. పరువు పోయినట్లు ఫీలయ్యేవాళ్లు. బరిలో పుంజు మెడ తెగి పడితే.. తమ తల కొట్టేసినట్లు భావించేవాళ్లు. అలా.. ఈ కోడి పందాలు.. ఏపీలో సంప్రదాయంగా మారిపోయాయి. అయితే.. వాళ్లు వినోదం కోసం, మనుషులతో చేసే యుద్ధాలను నివారించేందుకు మొదలుపెట్టిన ట్రెండ్.. ఇప్పుడు జూదంగా మారిపోయింది.నిజానికి.. ఏపీలో కోడి పందాల వెనుక పెద్ద ఆర్థిక వ్యవస్థే నడుస్తుంది. కోళ్ల పెంపకం నుంచి మొదలుకొని వాటికి ట్రైనింగ్, ఫుడ్, బరుల ఏర్పాటు.. ఇలా ఈ పందాల చుట్టూ జరిగే వ్యాపారం అంతా కలిపి.. వేల కోట్లు దాటుతోంది. కేవలం.. ఆంధ్రా ప్రజలే కాదు.. ఎక్కడెక్కడి నుంచో వచ్చే వాళ్లతో పందెం బరులన్నీ సందడి సందడిగా మారతాయి. హోటల్ రూమ్స్ కూడా కొన్ని నెలల ముందు నుంచే బుక్ అయిపోతాయి. కోడి పందాల బరుల చుట్టూ.. జాతర వాతావరణం ఉంటుంది. ఈ ప్రదేశాల్లో ఫుడ్ బిజినెస్‌కు కూడా ఫుల్ డిమాండ్ ఉంటుంది. ఇలా.. ఆంధ్రాలో ఒక్క సంక్రాంతి సీజన్‌లోనే.. కోళ్ల పందాల రూపంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారిపోతాయి.

## ఏపీకి 50 మంది ఎమ్మెల్యేలు

విజయవాడ, జనవరి 11

ఏపీలోనియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కదలిక వచ్చింది. 2026 నాటికి నియోజకవర్గాల పునర్విభజన ఖాయమని తేలింది. వాస్తవానికి 2014 రాష్ట్ర విభజన తోనే నియోజకవర్గాల పునర్విభజన జరగాలి. ఇప్పుడు ఉన్న సంఖ్య పెరగాలి. కానీ అలా జరగలేదు. దానికి రకరకాల కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా జన గణనతో పాటు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం తరువాతనే పునర్విభజన అని సంకేతాలు వచ్చాయి. అయితే జన గణనతో పాటు మహిళా బిల్లు ఆమోదం పొందనుండడంతో.. 2026 లో నియోజకవర్గాల పునర్విభజన అని స్పష్టమౌతోంది. అదే జరిగితే ఏపీలో అదనంగా మరో 5 నియోజకవర్గాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో అసెంబ్లీ స్థానాల సంఖ్య 225 కు పెరగనున్నాయి. అదే జరిగితే రాజకీయ ఆశావహులకు కొంతవరకు అవకాశాలు మెరుగుపడినట్టే.2014లో రాష్ట్ర విభజన జరిగింది. 175 అసెంబ్లీ స్థానాలతో పాటు 25 పార్లమెంటు స్థానాలతో నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటయింది. ఇక తెలంగాణకు సంబంధించి 117 అసెంబ్లీ స్థానాలతో పాటు 17 పార్లమెంటు స్థానాలు మిగిలాయి. ప్రత్యేక పరిస్థితుల్లో రాష్ట్ర విభజన జరగడంతో.. పాలనా వికేంద్రీకరణ అవసరమని అప్పటి విభజన బిల్లులో స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన తో నియోజకవర్గాల సంఖ్య పెరగాలని అందులో పొందుపరిచారు. కానీ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అవుతున్నా నియోజకవర్గాల పునర్విభజన జరగలేదు. నియోజకవర్గాల సంఖ్య పెరగలేదు. కానీ 2026 నాటికి నియోజకవర్గాల పెంపు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారంఏపీలో 25 పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. ప్రతి పార్లమెంటు స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సీట్లు ఉంటాయి. ఈ లెక్కన 175 స్థానాలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో.. ప్రతి లోక్సభ స్థానం పరిధిలో రెండు అసెంబ్లీ సీట్లు పెంచాలన్న ఆలోచన ఉంది. 2026 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది. వీలైనంత త్వరగా పునర్విభజన ప్రక్రియ పూర్తి చేసి కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలను ప్రకటించాలని కేంద్రం భావిస్తోంది. కొద్ది రోజుల్లో జన గణనతో పాటు మహిళా బిల్లు కూడా ఆమోదం పొందనుంది. 2025లో జనగణను పూర్తిచేసి.. వెనువెంటనే మహిళా బిల్లును సైతం ఆమోదం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. అటు తరువాత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రారంభం కానుంది.ప్రస్తుతం ఏపీలో టిడిపి, వైసిపి, జనసేన, బిజెపి, కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి. టిడిపి కూటమిలో బిజెపి, జనసేన ఉంది. ప్రతిపక్ష హోదా దక్కకుండా ప్రధాన ప్రతిపక్ష పార్టీ మాత్రం వైసిపి. అదే సమయంలో కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు కూడా ఉన్నాయి. అయితే అన్ని పార్టీల్లో నాయకులు ఆశావహులుగా ఉన్నారు. ప్రధానంగా టిడిపి కూటమి, వైసీపీలో ద్వితీయ శ్రేణి నాయకులు సైతం చట్టసభలకు ఎన్నిక కావాలని భావిస్తున్నారు. ఒకవేళ పునర్విభజనతో 50 అసెంబ్లీ స్థానాలు పెరిగితే.. అన్ని పార్టీల్లో ఉన్న ఆశావహులకు చాన్స్ దక్కే అవకాశం ఉంది. అందుకే ఏపీ నేతలు నియోజకవర్గాల పునర్విభజనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 2026 నాటికి ఇది కార్యరూపం దాల్చుతుందని తెలియడంతో సంతోషపడుతున్నారు

## బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

భోపాల్, జనవరి 11,

సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ( సోదాలు ( చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది.తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాని ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట.మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు.

## సీలింగ్ విధిస్తారా..? లేదా..?

ఖమ్మం, జనవరి 11,

తెలంగాణలో రైతు భరోసా స్కీమ్ పట్టాలెక్కనుంది. ఈ మేరకు తెలంగాణ సర్కార్ ఇటీవలనే కీలక నిర్ణయాలు కూడా తీసుకుంది. స్కీమ్ అమలుకు సంబంధించి మంత్రివర్గం కూడా ఆమోదముద్ర వేసింది. జనవరి 26వ తేదీ నుంచి ఈ స్కీమ్ ను అమలు చేయాలని నిర్ణయించింది. ఏటా రూ. 12 వేల పంట పెట్టుబడి సాయం అందించబోతుంది.రైతు భరోసా స్కీమ్ ను అమలు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న సంగతి తెలిసిందే. అయితే పథకం అమలులో సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోబోతుందనేది ఆసక్తికరంగా మారింది. గతంలో ఉన్న రైతుబంధు పథకం



అమలులో అనేక లోపాలు ఉన్నాయని.. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతూ వస్తోంది. గతంలో మాదిరిగా స్కీమ్ అమలు ఉండదని? సాగు యోగ్యత ఉన్న భూములకే రైతు భరోసా ఇస్తామని కూడా క్లారిటీ ఇచ్చింది.స్కీమ్ అమలుపై ప్రాథమికంగా కొన్ని సందేహాలు తెరపైకి వస్తున్నాయి. ఇందులో సీలింగ్ అంశం కూడా ఒకటిగా ఉంది. గతంలో అమలు చేసిన రైతుబంధు పథకం కింద ఒక రైతుకు ఎన్ని ఎకరాలు ఉన్నా.. పంట పెట్టుబడి సాయం అందించారు. ఎలాంటి సీలింగ్ ను కూడా నిర్ణయించలేదు. దీంతో రైతుకు ఎంత విస్తీరణంలో భూమి ఉందో.. అంతమేరకు పంట సాయం అందింది. అయితే దీనిపై అనేక వర్గాల నుంచి పలు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం అమలు చేయబోతే రైతు భరోసా పథకంలో సీలింగ్ ఉంటుందా..? ఉండదా..? అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. నిజానికి కేబినెట్ సబ్ కమిటీ.. జిల్లా వారీగా రైతుల నుంచి అభిప్రాయాలను కూడా సేకరించింది. అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో కూడా పలు సూచనలు, సలహాలు వచ్చాయి. దీనిపై కేబినెట్ భేటీలో కూడా చర్చ జరిగింది. అయితే ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనట్లు తెలిసింది.కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలను వెల్లడించారు. సాగు యోగ్యత ఉన్న భూములకు ఎలాంటి షరతు లేకుండా పంట పెట్టుబడి సాయం అందిస్తామని స్పష్టంగా చెప్పారు. అంటే? సీలింగ్ లేకుండానే ఈ స్కీమ్ ను అమలు చేస్తారా..? అన్న చర్చ కూడా తెరపైకి వస్తోంది.ఇక తాజాగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం వనపర్తి జిల్లాలో పర్యటించిన ఆయన? రైతు భరోసా పథకం గురించి మాట్లాడారు. జనవరి 26 నుంచి అన్నదాతల అకౌంట్లలో ఎకరానికి 12 వేల రూపాయల డబ్బులను జమ చేస్తామని చెప్పారు. సాగు చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తామంటూ క్లారిటీ ఇచ్చారు. "ఐదు ఎకరాలో, పది ఎకరాలో కాదు ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికి కూడా రైతు భరోసా అందుతుంది. జనవరి 26 నుంచి స్కీమ్ అమలు చేయబోతున్నాం. రూ. 8400 కోట్లు రైతుల అకౌంట్ల లోకి వెయ్యబోతున్నాం. ఇదే విషయాన్ని రైతులకు ధైర్యంగా చెప్పండి" అంటూ భట్టి ప్రకటన చేశారు. డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చూస్తే? సీలింగ్ విధానం ఉండదేమోనన్న చర్చ మొదలైంది. అయితే రేపోమాపో రైతు భరోసా స్కీమ్ అమలు కోసం మార్గదర్శకాలు విడుదలయ్యే అవకాశం ఉంది. దీంట్లో సీలింగ్ విధించే అంశంపై ప్రస్తావించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా?. మరికొన్ని అంశాలపై కూడా స్పష్టత వస్తుంది.

## రేవంత్ కు బండి సంజయ్ ఏజెంటు

హైదరాబాద్

రేవంత్ కేసీఆర్ కుటుంబాల నడుమ చీకటి ఒప్పందం ఉందన్న బండి సంజయ్ వ్యాఖ్యల పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ ని తిడితే కాంగ్రెస్ నేతలకు రాని కోపం బండికి ఎందుకు. రేవంత్ పై బండికి ప్రేమ పొంగుకొస్తుంది ఏంటీ మీ మధ్య సంబంధమని ప్రశ్నించారు. బండిది నిజంగా బీజేపీ రక్తమైతే రేవంత్ ప్రజా వ్యతిరేక విధానాలు పై పోరాటం చేయాలి. రేవంత్ , బండి సంజయ్ మధ్యనే అంతర్గత లావాదేవీలున్నాయని బీజేపీ నేతలే అంటున్నారు. రేవంత్ తో సంబంధాలున్నాయనే బండిని రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించారని బీజేపీ నేతలే ఆరోపించారు. వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ ని బీజేపీ ఏనాడు నిలదీయలేదు. రైతులను , మహిళలను అరాచకంగా అరెస్ట్ చేస్తుంటే బీజేపీ ఎందుకు రేవంత్ ని ప్రశ్నించడంలేదు. కేంద్రంలో కాంగ్రెస్ ని వ్యతిరేకిస్తున్న బీజేపీ రాష్ట్రంలో ఎందుకు స్పందించడంలేదు. కాంగ్రెస్ ని వదిలి బీ ఆర్ ఎస్ , కేసీఆర్ పై బీజేపీ కి ఎందుకు విష ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ మా శత్రువంటూనే ప్రజల కోసం పోరాడుతున్న కె టీ ఆర్ ని అరెస్ట్ చేయమనడం బీజేపీ దిగజారుడుతనమే. రేవంత్ గొంతు వినిపిస్తున్న బండి సంజయే రేవంత్ కి నిజమైన ఏజెంట్. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ , బీజేపీ రెండూ ఒక్కటే. ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. రైతు భరోసా పై ప్రజా ఉద్యమం చేస్తామని చెత్త కేసులు మోపుతున్నారని అన్నారు.

===========================లీలీలీ

# నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద

## -నేడు స్వామి వివేకానంద జయంతి



పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మతానికి కొత్త అర్ధాన్ని, సేవకు పరమార్ధాన్ని నిర్వచించి నరుడే నారాయణుడని, మానవసేవయే మాధవసేవ యని చాటిచెప్పిన మహోన్నత మూర్తి స్వామి వివేకానంద దేశ యువతకు సదా స్ఫూర్తిదాతగా నిలువాలని 1985లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా నిర్ణయించింది. బలమే జీవనం... బలహీనతే మరణం..నువ్వు దేనినైతే ఆలోచిస్తావో ఆవిధంగానే తయారవుతావు. నిన్ను బలహీనుడిగా భావించుకుంటే చివరకు బలహీనుడివే అవుతావు..శక్తిమంతుడిగా భావించుకుంటే శక్తిమంతుడివే అవుతావు. సమస్త శక్తి నీలోనే ఉంది. దానినే విశ్వసించు, నీవు బలహీనుడవని ఎప్పుడూ తలపోయకు..ధీరుడవై నిలిచి నీలోని దివ్యత్వాన్ని ప్రకటించు...అంటూ సమస్త మానవాళిని భయం వదలి సమాజ సేవకు నడుంకట్టాలన్నారు స్వామి వివేకానంద. ఉక్కునరాలు, ఇనుపకండరాలు, వజ్రతుల్యమైన ధృడసంకల్పం, మొక్కవోని విశ్వాసం గల వందమంది యువకులు చాలు...ఈదేశాన్ని ప్రపంచంలో అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుపడానికి అంటూ ఎలాంటి యువత నేడు అవసరమో వివరించారు ఆమహనీయుడు. స్వామి సంక్షిప్త జీవిత చరిత్రకలకత్తాకు చెందిన ప్రసిద్ధ న్యాయవాది విశ్వనాథ దత్తా, ఆయన సతీమణి భువనేశ్వరీదేవి దంపతులకు నలుగురు కుమార్తెలు. ఒక మగబిడ్డ కావాలని భువనేశ్వరీ దేవి శివుణ్ని ప్రార్థించింది. 1863 జవనరి 12తేదీ మకర సంక్రాంతి పర్వదినాన నరేంద్రనాథ్ జన్మించారు. ఆ శిశువే అనంతరం స్వామి వివేకానందుడిగా ప్రపంచ ప్రసిద్ధి చెందారు. చిన్నప్పుడు కొంటె పనులు చేసినా, పెంపుడు జంతువులతో ఆటలాడుతూ తల్లి చెప్పే భారత, రామాయణ ఇతిహాసాలను శ్రద్ధగా వినేవాడు. పాఠశాలలో చేరింది మొదలు కళాశాల స్థాయి వరకు ఆ బాలుడిలో అసాధారణ మేధాశక్తి, అద్భుత జ్ఞాపకశక్తిని చూసి సహవిద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఆశ్చర్యపడేవారు. వివిధ క్రీడల్లో ప్రావీణ్యం చూపడంతోపాటు మూఢనమ్మకాలను నమ్మకుండా ధైర్యసాహసాలు ప్రదర్శించేవాడు. చిన్నప్పటినుంచే ధ్యానంపై దృష్టి నిలిపిన నరేన్ త్రాచుపాము సమీపించినా ధ్యానముద్ర వీడేవాడుకాదు. గదిలో బంధించినా నిరుపేదలను చూసి చలించి ఇంట్లో ఉన్నవన్నీ కిటికీలగుండా దానం చేసేవాడు. దేవుడంటే ఎవరు, ఎలా ఉంటాడో కనుక్కోవాలన్న తపనతో ఎంతమందిని అడిగి చూసినా ఫలితం లేకపోవడంతో దక్షిణేశ్వర కాళికాలయానికి వెళ్లి శ్రీరామకృష్ణ పరమహంసను కలుసుకున్నాడు. కోరుకుంటున్న శిష్యుడు, గురువు దొరికేసరికి రామకృష్ణులవారి సంతోషానికి, శిష్యుడి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. దైవసాక్షాత్కారం కోసం నిరంతర ధ్యానం చేశారు. పరివ్రాజకునిగా దేశసంచారం చేశారు. ఎన్నో క్షేత్రాలు తిరిగి భారతదేశంపై పూర్తి అవగాహనకు వచ్చారు. పేద ధనిక తేడాలకు కలత చెందేవారు. కన్యాకుమారి చేరుకుని ఆమె దివ్య సమక్షాన్ని అనుభూతి చెందిన స్వామిలో ఆధ్యాత్మికతతోపాటు దేశభక్తి మిళితమైంది. స్వామి ప్రసంగాలకు ముగ్ధులైన మద్రాసు ప్రజలు విరాళాలు సేకరించగా 30 ఏళ్ల వయసులో త్యాగభూమి నుంచి భోగభూమి అయిన అమెరికాకు వెళ్లారు. అక్కడ ఎన్నో కష్టాలు ఎదురైనా లెక్కచేయకుండా 1893 సెప్టెంబర్ 11న చికాగోలో ప్రారంభమైన సర్వమత మహాసభలో వివిధ మతాలకు చెందిన ప్రతినిధులు, దాదాపు 7వేల మంది శ్రోతలు ఉన్నసభలో స్వామి ప్రవేశించారు. అమెరికా సోదర సోదరీమణులారా నామతం గొప్పదంటే..కాదు కాదు నామతం గొప్పది అంటూ కొట్లాడుకుంటున్న కాలంలో కాషాయం కట్టిన ఓ సాధారణ సన్యాసిగా చికాగోలోని సర్వమత సమ్మేళనంలోకి అడుగుపెట్టి ఓ నా అమెరికా సోదర సోదరీమణులారా అంటూ ఆత్మీయ సంబోధనతో ప్రపంచదేశాలకు భారతీయ సోదరభావాన్ని, ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఆయన ఆత్మీయ సంబోధన విని వేలాదిమంది లేచి రెండు నిమిషాలపాటు చప్పట్లతో ఆనందానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన అనర్గళంగా చేసిన విశ్వజనీన ప్రసంగానికి మంత్రముగ్ధులయ్యారు. అంతవరకు ఎవరికీ తెలియని స్వామి అసాధారణ ధార్మిక ప్రబోధకుడిగా కీర్తిగాంచారు. చికాగో వీధుల్లో వెలసిన ఆయన చిత్రపటాలకు వందనం చేయనివారు లేరంటే అతిశయోక్తికాదు. డిసెంబర్ 16న ఆయన మాతృభూమికి ప్రయాణమవుతుండగా ఆయనను వీడలేకనే అఖండ జనం ఆయనకు వీడ్కోలు పలికారు. మాతృదేశంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం 1899 జూన్ 20న కూడా మరోమారు పాశ్చాత్య దేశాలలో పర్యటనకు వెళ్లివచ్చారు. తన నలభయ్యవ పుట్టిన రోజును చూడబోనని స్వామిజీ సూచించినట్లుగానే 1902 జూలై 4వ తేదీన రాత్రి 9:10గంటలకు స్వామిజీ మహాసమాధి పొందారు.

========================

# అన్ని పార్టీలు బల్దియాపై గురి...

హైదరాబాద్, జనవరి 11, ( హైదరాబాద్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇప్పటి నుంచే ఎత్తుకు పైఎత్తులు వేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో హైదరాబాద్ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ పరిధిలోని సీట్లన్నీ గెలుచుకున్న బీఆర్ఎస్..అదే సత్తా చూపించి ఉఊఓఅ ఎన్నికల్లో కూడా పైచేయి సాధించాలని ప్లాన్ చేస్తోంది. అర్బన్ ఏరియాల్లో పట్టున్న బీజేపీ ఈసారి బల్దియా ఎన్నికలపై పెద్ద కసరత్తే చేస్తోంది. ఇక పాత పట్నంలో బలంగా ఉన్న ఎంఐఎం మేయర్ పీఠం విషయంలో కింగ్ మేకర్‌గా ఉండేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌పై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి..గ్రేటర్ హైదరాబాద్‌లో పొలిటికల్ వ్యవహారాలను తన కంట్రోల్‌లోకి తెచ్చుకునేందుకు వ్యూహాలు రచిస్తూనే ఉన్నారు. హస్తం పార్టీ హైదరాబాద్‌లో బలహీనంగా ఉండటంతో..గ్రేటర్ - పరిధిలోని కొంతమంది నేతల చేరికలతో బలోపేతం చేసే ప్రయత్నం చేశారు. ఉఊఓఅ మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు ఇప్పటికే హస్తం గూటికి చేరారు. మేయర్ పీఠాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్. బడ్జెట్‌లో ప్రత్యేకంగా 10 వేల కోట్లు కేటాయించి..మూసీ సుందరీకరణ వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నారు. మరోవైపు పొలిటికల్‌గా కూడా..ఆచితూచి వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్‌లో ఎంఐఎం సపోర్ట్ లేనిదే వర్కౌట్ అయ్యే పనికాదనే ఆలోచనతో..వారితో సఖ్యతగా ఉంటున్నారు. ఎంఐఎంతో కలుపుకొని వెళ్లే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే పార్టీ క్యాడర్‌ను కూడా అప్రమత్తం చేసే దిశగా..పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వరుస సమీక్షలు చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 150 డివిజన్లకు గాను..40 డివిజన్లకుపైగా ఓల్డ్ సిటీలోనే ఉంటాయి. ఇవన్నీ కూడా ఎంఐఎంకు కంచుకోటగా ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 75ను అందుకోవాలంటే కాస్త కష్టమయ్యే పనే. అందుకే అవసరమైతే ఎన్నికల ఫలితాల తర్వాత ఎంఐఎంతో కలిసి అయినా సరే మేయర్ పీఠం దక్కించుకోవాలని కాంగ్రెస్ గట్టి కసరత్తు చేస్తుంది. ఇక రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ కూడా వ్యూహ ప్రతి వ్యూహాలకు పదును పెడుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యే స్థానాలన్నింటినీ బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో నగర ఓటర్లు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆశలు పెట్టుకుంటుంది. ఒకవేళ మేయర్ పీఠం దక్కకపోయినా..కింగ్ మేకర్‌గా ఉండాలని ఆలోచనలో బీఆర్ఎస్ ఉంది. ఇక మరో ప్రధాన పార్టీ బీజేపీ గ్రేటర్ హైదరాబాద్ పీఠంపై గంపెడు ఆశలు పెట్టుకుంది. గత ఎన్నికల్లో చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించిన కమలం పార్టీ..ఈసారి మరింత గట్టిగా పనిచేసి..గతంలో కంటే ఎక్కువ సీట్లు సాధించాలని చూస్తోంది

# ప్రభుత్వ భూమి కలిసింది...

# సరెండర్ చేస్తున్న సిరిసిల్ల జనాలు

కరీంనగర్, జనవరి 11, ( ఎక్కడైనా ఈ భూములు మాకొద్దు అంటూ కలెక్టర్‌ను కలిసి వాపస్ చేసిన సీన్లు చూశారా? ఇప్పుడు చూపిస్తాం చూడండి..నుంచుల కుమారస్వామి. బీఆర్ఎస్ లోకల్ లీడర్. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం సారంపల్లి పరిధిలోని సర్వే నంబర్ 464లోని 3 ఎకరాల ప్రభుత్వ భూమి ఈయన సొంతమైంది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు సిరిసిల్ల జిల్లాలో ఇలా కబ్జాలు చేసిన వారంతా అరెస్టై జైలుకు వెళ్లారు. దీంతో కేసుల భయం ఎందుకని చెప్పి ఇదిగో ఇలా జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి ఈ భూమి నాకొద్దు మహా ప్రభో అని సరెండర్ చేస్తున్నట్లు ప్రకటించారు. చాలా మంది చేసుకున్నట్లే నేను చేసుకున్నా.. ఇప్పుడు వద్దని ఇచ్చేస్తున్నా.. ఇదీ డైలాగ్. ఇదొక్క ఎగ్జాంపులే కాదు.. ఈ నెల 2న తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ మిట్టపల్లి పద్మ కూడా 2 ఎకరాల భూమిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు సరెండర్ చేశారు. కేసులు నమోదవుతుండడంతో కబ్జా, అక్రమ పట్టాదారుల్లో భయాలు మొదలయ్యాయి. దీంతో ఎందుకొచ్చిన తంటా అని చెప్పి భూముల్ని వాపస్ చేస్తున్నారు. అదీ మ్యాటర్. ఒకవైపు సిరిసిల్లలో అసైన్డ్ ల్యాండ్స్‌ను కబ్జాలు చేసి ధరణి వచ్చాక తమపేర్లపై మార్చుకుని గులాబీ లీడర్లు చేసిన దందాలు బయటికొస్తున్నాయి. చెరువు, అటవీ, అసైన్డ్ ఇలా దేన్నీ వదల్లేదు. ధరణి వచ్చాక ఇంకింత రెచ్చిపోయారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జీవోలను ఆసరాగా చేసుకుని చక్రం తిప్పుకున్నారు. ఇప్పుడు కటకటాలు లెక్కపెడుతున్నారు. నాడు కేటీఆర్ మంత్రిగా ఉండడంతో అధికారులు కూడా చూస్తూ ఉండిపోయారు. ఏమీ చేయలేకపోయారు. కానీ ఇప్పుడు ప్రభుత్వం మారింది. కథ మారింది. అందుకే అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా తెరపైకి వస్తున్నాయి. సిరిసిల్ల లాండ్ ఫైల్స్ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఇక్కడ అన్నిటికంటే హైలెట్ ఏంటంటే.. కొట్టేసిన భూముల్ని వరుసగా ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు ముందుకొస్తున్నారు. అంటే అక్కడ ఏం జరిగిందో ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సిరిసిల్ల జిల్లాలో అసైన్డ్, ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా చేసుకున్న బీఆర్ఎస్ లీడర్ల అరెస్ట్ లు కంటిన్యూ అవుతున్నాయి. బీఆర్ఎస్ సీనియర్ లీడర్ బొల్లి రామ్మోహన్, అగ్గి రాములు, జిందం దేవదాస్, సురభి నవీన్ రావుపై పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపారు ఈనెల 7న తంగళ్లపల్లి మండలం నేరేళ్ల బీఆర్ఎస్ నేత పూడూరి భాస్కర్‌ను రిమాండ్ కు తరలించారు. భాస్కర్ మండేపల్లిలో 20 గుంటల అసైన్డ్ భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని రెవెన్యూ అధికారులు తేల్చడంతో కటకటాలు లెక్కిస్తున్న పరిస్థితి. అంతే కాదు తంగళ్లపల్లి మండలానికి చెందిన మరో నలుగురు లీడర్లు పరారీలో ఉన్నారని కూడా చెబుతున్నారు. తంగళ్ళపల్లి మండలం తాడూరులోని సర్వే నంబర్ 1148లో సురభి నవీన్ రావు 3 ఎకరాలు, సురభి దేవేందర్ రావు పేరిట 3 ఎకరాలు మొత్తం 11 ఎకరాలు కబ్జా అయ్యాయని నిర్ధారించారు. కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. 11 ఎకరాలను తిరిగి ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో మార్చారు కలెక్టర్. ఇక బొల్లి రామ్మోహన్ ఈయన సిరిసిల్ల జిల్లాలో సీనియర్ బీఆర్ఎస్ లీడర్. సర్దాపూర్, బద్నేపల్లిలో ఏడు ఎకరాలను మాయ చేసి పట్టా పొందారు. దీంతో ఆయన్ను పోలీసులు అరెస్ట్ చేశారు. ధరణి వచ్చే టైంలో నాటి బీఆర్ఎస్ సర్కార్ ఓ ఉత్తర్వు ఇచ్చింది. దాని ప్రకారం 2017 డిసెంబర్ 31 కంటే ముందు ఎవరైనా భూమిలేని పేదవారు అసైన్డ్ భూమి కొనుగోలు చేస్తే, వారిని ఆ భూమి నుంచి తొలగించకుండా వారికే అసైన్మెంట్ పట్టా జారీ చేయొచ్చని భూ రికార్డుల ప్రక్షాళన సమయంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ అదే మంచి సమయం అనుకున్న చాలా మంది బీఆర్ఎస్ లీడర్లు.. అసైన్డ్ భూములను చాలా తక్కువ ధరకు పేదల నుంచి రాయించుకుని.. పాస్ బుక్స్ పొందారు. ఇదే జీవోను అడ్డం పెట్టుకుని సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి తమ్ముడు జిందం దేవదాసు లాండ్ పొందారు. తంగళ్లపల్లి మండలం సారంపెల్లి శివారులోని 164/3లో 3 ఎకరాలు కొన్నాడు. ప్రభుత్వ రూల్స్ ప్రకారం.. అసైన్డ్ ల్యాండ్ కొనాలంటే ఆ వ్యక్తి స్థానికుడై ఉండాలి. భూమి లేని పేద రైతు అయి ఉండాలి. అదే భూమిపై ఆధారపడితేనే రీఅసైన్ చేయాలి. కానీ జిందం దేవదాసు ఐటీ రిటర్న్ ఫైల్ చేస్తున్న బడా కాంట్రాక్టర్. అప్పట్లోనే అతడికి నోటీసులు ఇచ్చి కేసు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ అప్పటి తహసీల్దార్ పట్టించుకోకుండా పాస్‌బుక్ జారీ చేశారు. ఎందుకంటే నాటి ప్రభుత్వంలో బలమైన లీడర్లుగా చెలామణి అవడమే. అంతే కాదు నాడు మంత్రిగా ఉన్న కేటీఆర్ సొంత నియోజకవర్గం సిరిసిల్లకు వచ్చినప్పుడల్లా వెంట ఉండే వారు కావడంతో అధికారులు కూడా ఏమీ చేయలేకపోయారు. ప్రభుత్వ భూములను పట్టా చేయించుకున్నవారిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రధాన అనుచరుడు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేరు కూడా ఉంది. ఆయన భార్య పేరిట ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురంలోని 119/4 సర్వే నంబర్‌లో 3.20 ఎకరాల భూమికి లావుణీ పట్టా జారీ అయింది. వెంకటాపురంలో సర్కార్ భూమిని అసైన్డ్ చేయడానికి అర్హులైన పేదలు, కూలీలు ఎంతో మంది ఉన్నా.. ఎల్లారెడ్డిపేటలో ఉండే బీఆర్ఎస్ లీడర్, ఆర్థికంగా బలంగా ఉన్న ఆగయ్య కుటుంబానికి లావుణీ పట్టా మంజూరు చేయడం వివాదాస్పదంగా మారింది. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో గత నెలలో ఈ భూమిని ప్రభుత్వ భూమిగా ధరణి రికార్డుల్లో మార్చేశారు. అదీ మ్యాటర్. సో ఇవన్నీ దొరికినవే. ఇంకా దొరకనివి, దొరకాల్సినవి ఎన్నో ఉన్నాయి. సిరిసిల్ల జిల్లాలో జరిగిన భూ భాగోతాలపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎంక్వైరీ చేస్తుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇదే జిల్లాలో దాదాపు 300 నుంచి 500 ఎకరాల అసైన్డ్ భూములను అక్రమంగా పట్టాలు చేయించుకున్నారంటున్నారు. ఇంకా తవ్వి తీస్తే మొత్తం 2 వేల ఎకరాల దాకా బయటపడుతుందంటున్నారు. ఇప్పటికే సిరిసిల్ల జిల్లా పెద్దూర్, సర్దాపూర్, తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె, అంకుషాపూర్, తాడూర్, లక్ష్మీపూర్, పాపయ్యపల్లె, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామాల్లో భూముల హాంఫట్ కథలు బయటికొచ్చాయి. ఇదే మ్యాటర్ పై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూడా రియాక్ట్ అయ్యారు. సిరిసిల్ల జిల్లాలో పేదల పేరుతో బీఆర్ఎస్ లీడర్లు 2 వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జా చేశారన్నారు. ఈ భూములను ఉద్దేశపూర్వకంగానే వందల మంది పేర్లపై అసైన్డ్ భూమిగా నమోదు చేశారని చెప్పారు. సీసీఎల్ఏ ఆఫీస్ నుంచి ప్రత్యేక టీములను సిరిసిల్ల లాండ్ స్కామ్స్ పై ఎంక్వైరీకి పంపిస్తున్నారు. సిద్దిపేటలో దళితులు, పేదలు ఉన్న 484 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వం ప్రైవేటు పరం చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిషేధిత జాబితాలో చేర్చిందన్నారు మంత్రి పొంగులేటి. 2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో జరిగిన భూ అక్రమాలు, లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి సర్కారు భూములు స్వాధీనం చేసుకుంటామని మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఇందుకోసం మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన సంస్థల్ని ఎంపిక చేయబోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పలు భూములకు సంబంధించి కోర్టుల నుంచి ఆదేశాలు లేకున్నా ఉన్నట్లు సృష్టించి భూములు స్వాధీనం చేసుకున్న వాటిపైనా నజర్ పెడుతున్నారు. మాజీ సైనికుల పేరుతోనూ నకిలీ ఎన్ఓసీలతో స్థలాలు మాయం చేశారన్నారు. సో ఈ భూమి మాకొద్దు అని వాపస్ ఇస్తున్నారంటే గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అంతా అర్థం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు గుర్తు చేస్తున్నారుసిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ మంత్రిగా ఉన్న టైంలోనే వేల ఎకరాల్లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి ఆరోపించారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ఈనెల 4న పరిశీలించారు. బీఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి అనుచరులకు వేల ఎకరాల అసైన్డ్ భూములను పట్టాలు చేశారని ఆరోపించారు. కేటీఆర్ హయాంలో పదేళ్లలో ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చారని, దీనిపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు సిట్ ఏర్పాటు చేయాలన్నారు.

# మాజీ బీజేపీ ఎమ్మెల్యే ఇంట్లో కట్టల కట్టల డబ్బులు

భోపాల్, జనవరి 11,స్) (

సినిమాల్లో చూపించినట్టుగానే గత కొంతకాలంగా మన దేశంలో కొంత మంది ప్రజాప్రతినిధుల ఇంట్లో భారీగా డబ్బు, నగదు, బాండ్లు లభ్యమవుతున్నాయి. ఆ మధ్య జార్ఖండ్ రాష్ట్రంలో హోం మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు చేసింది.. ఆ సమయంలో అతని వద్ద భారీగా నగదు, బంగారం లభ్యమయింది.. దీంతో అధికారులకు దిమ్మతిరిగినంత పని అయింది. తాజాగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ కి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే హరి వంశ్ సింగ్ రాథోడ్ ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు జరిపారు. అలా సోదాలకు వెళ్లిన అధికారులకు దిమ్మతిరిగే షాక్ తగిలింది. అక్కడి దృశ్యాలు చూసి వారికి ఒక్కసారిగా ఒళ్ళు జలదరించింది. అక్కడ బంగారం చూస్తే కేజీఎఫ్ గోల్డ్ మైన్ కనిపించింది. నగదును చూస్తే.. ఆర్బీఐ మింట్ కాంపౌండ్ దర్శనమిచ్చింది. ఎందుకంటే అక్కడ ఆ స్థాయిలో నిలువలు ఉన్నాయి కాబట్టి.. బంగారం, కట్టల కొద్ది నగదు, వాహనాలు మాత్రమే కాదు అక్కడ ఉన్న మూడు మొసళ్ళను చూసి అధికారులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. గత ఆదివారం నుంచి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంట్లో సోదాలు జరుగుతున్నాయి. ఇతడితో పాటు మాజీ కౌన్సిలర్ రాజేష్ కేసర్వాణి ఇంట్లోనూ ఐటీ అధికారులు సోదాలు జరుపుతున్నారు. జాతీయ మీడియాలో వస్తున్న వార్తల ప్రకారం సుమారు 155 కోట్ల రూపాయల పన్నును బిజెపి మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఎగవేసినట్టు సమాచారం. మాజీ ఎమ్మెల్యే ఇంట్లో మూడు కోట్ల నదులతో పాటు బంగారం, వెండిని అధికారులు స్వాధీనం చేసుకొని, సీజ్ చేశారు. బంగారం, వెండి విలువ కోట్లలో ఉంటుందట. మాజీ ఎమ్మెల్యే రాథోడ్, కేశర్వాణి ఇద్దరూ బీడీల వ్యాపారం చేసేవారు. ఇందులో కేశర్వాణి 140 కోట్ల వరకు పన్ను ఎగవేశారట. అయితే దానికి సంబంధించిన దస్త్రాలను సోదాల సమయంలో ఐటీ అధికారులు గుర్తించారు. మరోవైపు కేశర్వాణి స్థిరాస్తి వ్యాపారంలో కూడా ఉన్నాడు.. మాజీ ఎమ్మెల్యే రాథోడ్ ఇంటికి వెళ్ళినప్పుడు ఐటి శాఖ అధికారులకు ఒక చిన్న కుంటలో మొసళ్ళుకనిపించడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వాటిని చూసి వారు వెంటనే అప్రమత్తమయ్యారు. కేశర్వాణి ఇంట్లో విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి. పని కూడా బినామీ పేర్లతో ఉన్నాయి. రవాణా శాఖ నుంచి సమాచారం సేకరించి ఆ వాహనాల వివరాలను అధికారులు ఆరా తీస్తున్నారు.. ఇక ఇదే రాష్ట్రంలోని సాగర్ జిల్లాలో రాథోడ్ మొదట్లో వ్యాపారం చేసేవారు. 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మంత్రి పదవి కోసం తీవ్రంగా కృషి చేశారు. భారీగా డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది. రాథోడ్ తండ్రి హర్నాం సింగ్ రాథోడ్ గతంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో కీలకమైన మంత్రిగా పనిచేశారు.

# రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలి

కీసర రూరల్, జనవరి 11: రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని నాగారం మున్సిపాలిటీ రాంపల్లి వాసులు



డిమాండ్ చేసారు. చెర్లపల్లి నుండి రాంపల్లి మీదుగా కరీంగూడ వరకు ప్రభుత్వం రోడ్డు విస్తరణ చేపట్టిన విషయం తెలిసిందే. సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తుండటంపై స్థానికులు సోమవారం ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా తవ్వి వదిలేసిన గుంతలతో, మట్టి కుప్పలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పంధించి వెంటనే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేసారు. కాగా ఆర్ అండ్ బీ ఈఈ విఠలయ్య రాంపల్లికి చేరుకుని స్థానికులతో సమావేశమై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ప్రజాపాలన దరఖాస్తులు గల్లంతు!

చౌదరిగూడ, జనవరి 11

: ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ఆప్లికేషన్ ఫారాలు గల్లంతయ్యాయి. ఈమేరకు నిజమైన లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్ నమోదు సర్వేలో కనిపించడం లేదంటూ సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు బుద్దుల జంగయ్య లబ్ధిదారులతో కలిసి కొం దుర్గు ఎంపీడీవో లక్ష్మిఅనురాధకు సోమ వారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. ఆన్‌లైన్ కానీ, నిరుపేదల దరఖాస్తులు గల్లంతుకావడంతో అర్హులైన లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని 22 పంచాయతీలో అన్ని గ్రామాల్లో ఒక్కో జీపీలో ఐదు నుంచి పది ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు గల్లంతయ్యాయని ఆరోపించారు. ఆన్‌లైన్‌లో చూపించని దరఖాస్తులను మళ్లీ స్వీకరించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నర్సింహ, సురేష్, లబ్ధిదారులు లక్ష్మయ్య, రాములు, సునీత, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న రాష్ట్రప్రభుత్వం

పెద్దపల్లి టౌన్, జనవరి 11 రైతు భరో సా పేరిట రైతులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రైతు భరోసా కింద రైతులకు 12వేల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వ హించారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్దగల అంబే ద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. రైతులందరికీ ఎటువంటి షరతులు లేకుండా 15వేలు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కొయ్యడ సతీష్, కౌన్సిలర్లు పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు రహీం, చంద్రమౌళి, మాజీ ప్రజాప్రతినిధులు పీఏసీఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

మంథని: ఏడాది పాలనలో ఒక్క మాటను కూడా నిలబెట్టుకోని సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా పేరిట మరోసారి



రైతులను దగా చేశాడని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామశివారులోని రైతు పొలంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చన హామీ పత్రాలను సోమ వారం బురదలో పాతర వేసి నిరసన వ్యక్తం చేశారు. రైతు భరోసాలో ప్రతి రైతుకు ఎకరాలకు రూ. 15 వేలు ఇవ్వకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెప్తురన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, జంజర్ల శేఖర్, లోడారి రాములు, మంథని లక్ష్మణ్, పోతిపెద్ది కిషన్‌రెడ్డి, అత్తె చంద్రమౌళి పాల్గొన్నారు.

సుల్తానాబాద్: సుల్తానాబాద్ పట్టణంలో రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర ఏ ఒక్క హామీలను కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నా రు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, బాలాజీరావు, పాల రామారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, సూర శ్యామ్, దయాకర్, మొల్గూరి అంజయ్య, మోహన్ రెడ్డి, కుమార్ బాబు, కర్రె కుమార్, మీస శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను మోసగించిన కాంగ్రెస్

షాద్‌నగర్ అర్బన్/కద్తాల్, జనవరి 11అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేవుళ్లపై ఒట్లు పెట్టి, అధికారం రాగానే అన్నదాతలను అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం మోసగిస్తూపోతున్నదని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ పిలుపుమేరకు సోమవారం ఫరూఖ్‌నగర్ మండల తహసీల్దార్ ఆఫీసు ఎదుట రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ధర్నా చేపట్టారు. బీఆర్ఎస్ ముఖ్యనాయకులు హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణ మాఫీ, ప్రతీ ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయం, ధాన్యం సన్నాలకు రూ.500 బోనస్, కౌలు రైతులకు సైతం ఎకరాకు రూ.15వేల రైతు బంధును ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాట తప్పిందన్నారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్, కేశంపేట మాజీ ఎంపీపీ రవీందర్‌యాదవ్, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గణేష్, సింగిల్‌విండో చైర్మన్ బక్కన్న యాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ నాయకులున్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయం అందిస్తామన్న కాంగ్రెస్ ప్రస్తుతం రూ.12 వేలు ఇస్తామంటూ రైతులను దగా చేస్తున్నారని ఆరోపిస్తూ కద్తాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వీరయ్యలు హాజరయ్యారు. స్థానిక బస్టాండ్ కూడలిలో బైటాయించి ధర్నా, రాస్తారో కో నిర్వహించారు. సేవ్యనాయక్, వెంకటేశ్, యాదయ్యగౌడ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ భరించలేక ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. వికారాబాద్ రైల్వే పోలీసుల కథనం మేరకు శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఫత్తేపురంనకు చెందిన బి.మనోహర్ యాదవ్(26) ఫత్తేపురంలోనే పశు వుల దానా దుకాణం పెట్టుకుని జీవనం సాగించేవాడు. దుకాణం సరిగా నడవకపోవడంతో అప్పులు పెరిగిపోయాయి. మనోహర్ జీవితంపై విరక్తిచెంది ఆదివారం రాత్రి ఫత్తేపురంలో రైలుకింద పడి చనిపో యాడు. సోమవారం ఉదయం స్థానికులు గమనించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఈమేరకు వికారాబాద్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

# రంగారెడ్డి జిల్లా ఓటర్ల సంఖ్య 36,63,152

రంగారెడ్డి అర్బన్, జనవరి 11 : జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితా సవరణ 2025 ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఎన్నికల సంఘం సవరించిన ఓటరు తుది జాబితాను విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం జిల్లాలో 36,63,152 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 18,84,092 మంది, మహిళలు 17,78,627 మంది, ఇతరులు 433 మంది ఉన్నారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 361 ఉండగా, మొత్తం



సర్వీసు ఓటర్లు 615 మంది ఉన్నారు. అక్టోబరు 29న ప్రకటించిన ముసాయిదా ప్రకారం జిల్లాలో 36,52,446 మంది ఓటర్లు ఉండగా, ప్రస్తుతం తుది ఓటరు జాబితాను పరిశీలిస్తే జిల్లాలో 10,706 మంది ఓటర్లు పెరిగారు. నూతన ఓటరు జాబితా తయారీలో భాగంగా 2024 ఆగస్టు 20 నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు బీఎల్వోలు ఇంటింటా సర్వే నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొత్త ఓటర్ల నమోదుతో పాటు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేపట్టారు. అక్టోబరు 29న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించారు. నవంబరు 9, 10వ తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఆన్‌లైన్‌లో ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పుల సవరణ, మార్పులు, చేర్పులు, మృతుల పేర్ల తొలగింపు, పోలింగ్ కేంద్రాలు, నియోజకవర్గాల మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. డిసెంబరు 6వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. 2025 జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రకటించారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలోని 3,501 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 36,63,152 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు.

అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలోనే..

జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, అత్యధిక ఓటర్లు శేరిలింగంపల్లిలోనే ఉన్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 7,66,036 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,04,203 మంది పురుషులు, 3,61,689 మంది మహిళలు ఉన్నారు. అలాగే ఇతరులు కూడా అధికంగానే ఉన్నారు. 1,434మంది ఇతర ఓటర్లు ఉన్నారు. అత్యల్పంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,43,317 మంది ఓటర్లు ఉన్నారు.

షాద్‌నగర్‌లో మహిళా ఓటర్లే అధికం

జిల్లాలో మొత్తం 8 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని నియోజకవర్గాల్లో పురుషుల ఓటర్లే అధికంగా ఉన్నారు. కానీ.. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 268 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం పురుషుల ఓటర్లు 1,21,326 ఉండగా.. మహిళా ఓటర్లు 1,21,978 ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 652 మంది అధికంగా ఉన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట

షాబాద్ / చేవెళ్ల, జనవరి 11: రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రూ. 40వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. షాబాద్ మండలం సర్దార్‌నగర్ మార్కెట్ ప్రాంగణంలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో కోహెడ వద్ద రూ. 2వేల కోట్లతో మెగా మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ మార్కెట్‌లో పూలు, పండ్లు, కూరగాయాలతో పాటు రైతులు పండించే ప్రతీ పంటను విక్రయించుకోవచ్చన్నారు. ఎమ్మెల్యే యాదయ్య, భీంభరత్ కోరిక మేరకు మొయినాబాద్‌లో కొత్త మార్కెట్ యార్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం బడ్జెట్‌లో 35 శాతానికిపైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని విడతల వారీగా చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసిందని ఆయన అన్నారు. జనవరి 26 నుంచి రైతు భరోసా కోసం రూ. 10 వేల కోట్లు కేటాయిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వానాకాలం నుంచి పంట బీమాకు రూ.3500 కోట్లు కేటాయించి రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతుబీమాకు రూ. 3వేల కోట్లు ఇస్తున్నామన్నారు. అనంతరం ఏఎంసీ నూతన పాలకవర్గం చైర్మన్‌గా పీసరి సురేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్‌గా జంగయ్య, డైరెక్టర్లుగా అక్తర్‌పాష, నర్సింహులు, లలిత, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమేష్, జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీరాంరెడ్డి, సంజీవరెడ్డి, సంతోషకుమార్, మహాత్ములతో జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పీసరి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందేలా చూస్తామన్నారు. మార్కెట్‌లో రైతులకు అవసరమైన మౌలిక వసతులు కల్పనకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పి. కృష్ణారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాపరెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి. రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, ప్రభాకర్ పాండుయాదవ్, సత్యనారాయణ, సున్నపు వసంతం, ఎం. యాదగిరి, బండారు అగిరెడ్డి, నర్సింలు, మహేందర్‌రెడ్డి, నాగుల్‌రెడ్డి, మాదవరెడ్డి, రాంచంద్రయ్యగౌడ్, మాణిక్యరెడ్డి, సుబాషగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, నర్సింలు, మా ణిక్యం, ఉ దయ్‌మోహన్‌రెడ్డి, షాబాద్ దర్శన్, కా వలి చంద్రశేఖర్, మాణయ్య, అశ్విని, శేఖర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, రాం రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు మొగిలిద్ద లక్ష్మీనర్సింహారెడ్డి, పీసరి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, రాహుల్‌గుప్తా, చెన్నయ్య, నర్సింహులు, జ నార్దన్‌రెడ్డి, హన్మంత్‌యాదవ్, మహేందర్‌గౌడ్, తమ్మలి రవీందర్, అశోక్, అశ్వక్‌అలీ, బర్ల యా దయ్య, ఖాజమియా, చేవెళ్ల స్వామి, రాంరెడ్డి, న రేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణు, బుచ్చయ్య, యా దగిరి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. సోమవారం షాబాద్ మండలం తిమ్మారెడ్డిగూడ వద్ద ఈసీ వాగుపై రూ.5 కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని, ఏట్లఎర్రవల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు బీసీ భవనాన్ని ప్రారంభించారు. ఏట్ల ఎర్రవల్లి వద్ద వాగుపై రూ.2 కోట్లతో నిర్మించే వంతెనకు శంకుస్థాపన చేశారు.

# నానక్‌నగర్ అభివృద్ధికి కృషి : మల్‌రెడ్డి

యాచారం, జనవరి 11

నానక్‌నగర్ గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి తాను రాజకీయాలకతీతంగా నిధులు తీసుకొస్తానని, గ్రామంలో పెద్దిరాజు పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు మండలంలోని నానక్‌నగర్‌కు చెందిన యాదవ కులస్తులతో పాటు పలువురు గ్రామస్తులు నగరంలో ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి సమస్యలు వివరించడంతో పాటు ఆలయ నిర్మాణం విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన టీజీఐఐసీ అధికారులతో మాట్లాడి భూమి కేటాయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. సర్వేనెంబర్ 213లో స్థలం ఉందని.. పాత ఆలయం కూడా అదేభూమిలో ఉందని గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివరించారు. గ్రామం నుంచి ఆలయం వరకు సీసీ రోడ్డు, తాగునీటి వసతి కల్పించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బర్ల మల్లేష్, బైకని శ్రీశైలం, శివకుమార్, తదితరులున్నారు.

# ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలేవీ?

భువనగిరి (కలెక్టరేట్), జనవరి 11): ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనలకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీలు కృషి చేస్తాయి. మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి ఆసుపత్రుల పరిధిలో చేపట్టాల్సిన పనులు, ఖర్చు చేయాల్సిన నిధులు ఇతరత్రా అంశాలను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో చర్చించి నివేదికలను పై అధికారులకు విన్నవిస్తారు. కమిటీలు పంపిన వాటిని ఉన్నతాధికారులు పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తారు. ఏడాదిగా ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయలేదు. దీంతో ఆసుపత్రుల్లో పేరుకుపోయిన సమస్యలు పరిష్కానికి నోచుకోవడం కావడం లేదు.

వైద్య విధాన పరిషత్ పరిధిలో సేవలందిస్తూ సామాజిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న జిల్లా కేంద్ర ంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఏడాదిన్నర క్రితం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిగా మార్చారు. జిల్లాకు మంజూరైన వైద్య కళాశాలకు సంబంధించిన సూపరింటెండెంట్‌ను నియమించడంతో కళాశాలకు చెందిన వైద్యులు, నర్సులు వైద్య సిబ్బంది ఇక్కడ సేవలు అందిస్తున్నారు.

ప్రజాప్రతినిధులే చైర్మన్లుగా..

ఆయా ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రజా ప్రతినిధులే చైర్మన్లుగా వ్యవహరించి సమస్యలను పరిష్కరిస్తారు. జిల్లా ఆసుపత్రులకు జడ్పీ చైర్మన్లు, నియోజకవర్గ కేంద్రాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు స్థానిక ఎమ్మెల్యేలు మునిసిపల్ చైర్మన్లు, ప్రా?థమిక ఆరోగ్య కేంద్రాలకు చైర్మన్లుగా ఎంపీపీలు వ్యవహరిస్తారు. పరిషత్తుల పదవీకాలం అయిపోయి ఆరు మాసాలు గడిచింది. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహిస్తే ఆయా ఆసుపత్రుల్లోని సమస్యలపై చర్చించి పరిష్కారానికి కృషి చేసే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా పరిధిలో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్న నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో భువనగిరి మినహా మూడు ఆసుపత్రులు వైద్య సేవలు అందిస్తున్నాయి. వాటిలో ఆలేరు, చౌటుప్పల్, రామన్నపేట ఆసుపత్రులుండగా ఆలేరు సిహెచ్‌సీ ఆలేరు నియోజకవర్గంలో, చౌటుప్పల్ సీహెచ్‌సీ మునుగోడు నియోజకవర్గంలో రామన్నపేట ఏరియా ఆసు పత్రి నకిరేకల్ నియోజకవర్గం పరిధిలో ఉంది. ఆయా ఆసుపత్రుల అభివృద్ధి కమిటీలకు ఆయా ఎమ్మెల్యేలు చైర్మన్లుగా వ్యవహరించాల్సి ఉంది.

అంతంత మాత్రంగానే నిధులు..

సర్కారు దవాఖానలకు అంతంత మాత్రంగానే నిధులను కేటాయిస్తున్నారని, సరిపడా నిధులు మంజూరు కాకపోవడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ప్రజలు, వైద్యాధికారులు పేర్కొంటున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఎమ్మెల్యేలు, జిల్లా ఆసుపత్రికి కలెక్టర్, జడ్పీ చైర్మన్ అధ్యక్షత వహిస్తారు. పీహెచ్‌సీలకు ఏడాదికి రెండుసార్లు నిధులు కేటాయిస్తారు. అభివృద్ధి కమిటీ సూచనలతో ఈ నిధులను ఆసుపత్రి అవసరాలకు వినియోగిస్తారు. కానీ రెండు సంవత్సరాలుగా ఎలాంటి నిధులు మంజూరు కావడం లేదని అధికారులు పేర్కొంటున్నారు.

రెండేళ్లుగా నిధులు మంజూరు కాలేదు

గడిచిన రెండేళ్లుగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధులు మంజూరు కాలేదు. అభివృద్ధి కమిటీలతో ఆసుపత్రుల్లో నెలకొన్న పలు సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయి. వైద్య సేవలకు అంతరాయం కలుగకుండా విధులు నిర్వహించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించాం. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.

# రామగిరిఖిల్లా పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

రామగిరి, జనవరి 11

అంతర్జాతీయ స్థాయిలో రామగిరిఖిల్లాను పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని బేగంపేట్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాముడు నడిచి న నేలగా పేరుగాంచిన రామగిరిఖిల్లాను అభివృద్ధి చేస్తామన్నారు. ఖిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రూ. 5కోట్లను మంజూరుచేసినట్లు తెలిపారు. రామగిరి ఖిల్లాపై ఎన్నో వనమూలికలు ఉన్నాయని తెలిపారు. అన్ని హంగులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రామగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సింగరేణి ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీలో ఆదివారం ఐఎన్ టీయూసీ నూతన క్యాలెండర్‌ను ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు.

# బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో లో కార్మికుల వెట్టి చాకిరి.

## -ఆరు నెలలుగా జీతాలు లేవు?

## - అధికారుల నిర్లక్ష్యమే కాంట్రాక్టర్ కు కొండంత బలం



మంచిర్యాల, జనవరి 11(భారత శక్తి ): గత ఆరు నెలలుగా జీతాలు లేక బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులు పెట్టి చాకరీ చేస్తున్నారు. కాంట్రాక్టర్ ను అధికారులను, గట్టిగా జీతాలు అడిగే పరిస్థితులు లేవు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు, చట్టబద్ధమైన సౌకర్యాలుఎస్ఎసవి క్రియేషన్స్ కాంట్రాక్టు సంస్థ అమలు చేయాలి అని సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి అన్నారు. కానీ ప్రభుత్వ,అధికారుల నిర్లక్ష్యం మూలంగా పనిచేస్తున్న కార్మికులకు ఏనాడు సక్రమంగా జీతాలు వచ్చిన పరిస్థితి లేదు. గత 6 నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయి.పిఎఫ్ పేరుతో కొత విధించిన డబ్బులు కూడా కార్మికుల ఖాతాలో జమకాడం లేదు. ఎప్పుడో ఒకసారి ఇచ్చే ఒకటి,రెండు నెలల వేతనాల్లో కూడా కమిషన్ పేరుతో వేలాది రూపాయలను కాంట్రాక్టర్ దౌర్జన్యంగా కోత విధించుకోవడం జరుగుతుంది. తమ బాధలను అధికారులకు చెప్పుకుంటే పనిలో నుంచి తొలగించడం జరుగుతుందని బెదిరింపులకు పాల్పడుతు భయాందోళన కల్పిస్తున్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో అమలవుతున్న వెట్టి చాకిరి నిర్మూలన చట్టం ఈ ఆస్పత్రి వర్కర్లకు వర్తించదన్నట్లుగా అధికారులు,కాంట్రాక్టర్ కలిసి కార్మికులతో వెట్టి చాకిరితో పనిచేయిస్తున్నారు. పలుమార్లు జిల్లా కలెక్టర్ కు,స్థానిక అధికారులకు తెలియజేసిన ఫలితం శూన్యంగా ఉన్నది.మాకు ఎలాంటి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీని మూలంగా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం వ్యవహరిస్తూ తనకు ఇష్టం వచ్చినప్పుడు వేతనాలు ఇస్తా,అప్పుడే తీసుకోండి,లేకుంటే పని లో నుంచి తప్పుకోండి. ఈ పనులు చెయ్యడం కోసం నిరుద్యోగులు లక్షలాది రూపాయలిచ్చి పని చెయ్యడానికి రావడానికి సిద్ధంగా ఉన్నారని,మీరే ఈ పనులు చేయాలని ఏం లేదని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వేతనాలు ఇవ్వడం లేదని అధికారులకు ఫిర్యాదు చేస్తే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరించడం కూడా జరుగుతుంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వము,అధికారులు పనిచేసే కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదు.దీని మూలంగా 6 నెలలుగా వేతనాలు రాక కార్మికులు,వారి కుటుంబ సభ్యులు పండుగ పూట కూడా పస్తులతో, అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇక్కడ పనిచేసే కార్మికుల్లో నూటికి నూరు శాతం మంది దళితులు,ఇతర కులల పేదలున్నారు.అందుకేమోకావచ్చు అధికారులు స్పందించడం లేదు.పిఫ్ పేరుతో కోత విధించిన డబ్బుల వివరాలు కూడ తెల్పడం లేదంటే కార్మికులను ఎంత దోసుకుంటున్నరో అర్థం అవుతుంది. అధికారులు స్పందించి కార్మికులకు రావాల్సిన 6 నెల వేతనాలు ఇప్పిస్తు, పిఫ్,చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయించాలి.కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది. లేకుంటే కార్మికులకు అండగా %ఖావీ% పోరాట కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది సంకె రవి తెలిపారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తం దానం చేసిన ఆదిత్య హాస్పిటల్ సిబ్బంది రాము



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 11: నిర్మల్ జిల్లా భైంసా పేషెంట్ రాధ వయసు 27 సంవత్సరాలు భర్త పేరు దినేష్, గ్రామము ముధోల్, బైంసా పట్టణములోని సాక్షి మెటర్నిటీ హాస్పిటల్ లో ఎమర్జన్సీ డెలివరీ కేస్ ఆపరేషను కోరకు రక్తము అవసరము ఉండగా డాక్టరు పద్మావతి చెప్పగానే తన వంతు సామాజం కోసం సేవ చేస్త అనీ వెంటనే ఫోన్ చెసిన వెంటనే రాము స్పందించి జివందన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ నెగెటివ్ రక్తము ఇవ్వడం జరిగింది. ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత రాము కు పేషంట్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఇపట్టి వరకు 9 టైమ్స్ రక్తము ఇవ్వడం జరిగిందనీ రాము పేర్కొన్నారు. ఇది బాగ అరుదుగా ఉండే బ్లడ్ గ్రూప్స్.ఇది 100 లో ఒక్కరికీ ఉ ండే బ్లడ్ గ్రూప్ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని రాము యువతను కోరారు.

# ప్లాస్టిక్ కవర్లతో పొంచి ఉన్న ప్రమాదం

## -మందమర్రి పట్టణంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం



భారత శక్తి ప్రతినిధి, మందమర్రి టౌన్, జనవరి 11: ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో వాతావరణ కాలుష్యం తో పాటు మూగజీవాలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉంది. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం ఒక భాగమైనప్పటికీ, ప్లాస్టిక్ వాడకం పై నిషేధ%శీ% అమలులో ఉంది.అయితే పట్టణం లో పట్టణంలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. వీటిపై నిషేధం ఉన్నప్పటికీ విరివిగా వీటి వాడకం పట్టణంలో పెరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్లాస్టిక్ కవర్ల వినియోగం నిషేధం లో ఉన్నది కానీ కొందరు గుట్టు చప్పుడు కాకుండా వీటిని అమ్ముతున్నారు. మున్సిపాలిటీలలో 120 మైక్రాల కంటే తక్కువగా ఉన్న పాల్ తిన్ కవర్లను పూర్తిగా నిషేధించారు. 120 మైక్రాల కంటే మందం తక్కువగా ఉన్నవి ఒకసారి వాడినవి నిల్వ ఉంచిన విక్రయించిన ఉపయోగించిన ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం సి డి ఎం హైదరాబాద్ వారు జారీ యాక్ట్ సమగ్ర జప్తు 5000 నుంచి 10000 వరకు జరిమానా లైసెన్స్ రద్దు తో పాటు చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి అనే ఉత్తర్వులు ఉన్నాయి. నిషేధం అమలుకు ముందు నుంచే వ్యాపారస్తులకు ప్లాస్టిక్కు విక్రయించే వారికి నిషేధంపై మున్సిపల్ అధికారులు వివరించారు. చేతి సంచి తోటే కూరగాయలకు రావాలని ప్లాస్టిక్ నిషేధం ఉందని ఎవరైనా ప్లాస్టిక్ వినియోగించిన మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్ కవర్ల వల్ల జరిగే అనర్థాన్ని వివరిస్తూ, స్పెషల్ డ్రైవ్ నిర్వహించి , పాలిథిన్ కవర్ల వినియోగాన్ని పట్టణపు దరిదాపులోకి రాకుండా 100 శాతం కనబడకుండా చేసేందుకు అధికారుల చర్యలు తీసుకోవాలని , పర్యావతాన్ని రక్షించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

# పోటా పోటీగా కొనసాగుతున్న ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు

## - ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ సంజీవరావు

## - ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

## - రెండవ రోజు వీక్షించేందుకు భారీగా తరలివస్తున్న గ్రామాల ప్రజలు



సంగారెడ్డి( గుమ్మడిదల) భారత శక్తి ప్రతినిధి, జనవరి 11: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో పండగకు రెండు రోజుల ముందే పండగ వాతావరణం నెలకొంది. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు పోటాపోటీగా కొనసాగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన ట్రస్టు ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓపెన్ టు ఆల్ క్రీడా పోటీలు రెండవ రోజు నువ్వా నేనా అన్నట్లుగా పోటా పోటీగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు ఎస్పి సంజీవరావు హాజరై ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వాలీబాల్ కబడి పోటీలు పోటాపోటీగా కొనసాగుతూ వచ్చాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులకు ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ పోటీలో పాల్గొనడానికి వివిధ జిల్లాల నుండి రాష్ట్రస్థాయి నుండి కూడా టీములు వచ్చాయని తెలిపారు. నిత్యం పనుల్లో ఉండి తమకు తామే ఒత్తిడిగా లోనవుతున్న విద్యార్థులకు యువకులకు ఈ పోటీలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి తో పాటు అన్ని రకాల వసతులను కల్పిస్తున్నట్లు అన్నారు. కాగా ఈ పోటీలను వీక్షించేందుకు జిల్లా స్థాయి గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి వీక్షిస్తున్నారు. దీంతో గుమ్మడిదల మండల కేంద్రంలో రెండు రోజుల ముందే పూర్తి పండగ వాతావరణంతో కళకళలాడుతుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి, ముఖ్య సభ్యులు నరసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు పడమటి లక్ష్మారెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పొచ్చుగారి మోహన్ రెడ్డి, గ్రామ పెద్దలు మంద బలరాం రెడ్డి, ఇందుల బాల్రెడ్డి మద్దుల పెంటారెడ్డి, మల్లారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి ప్రకాష్ రెడ్డి, ధర్మారెడ్డి, స్థానిక నాయకులు మొగులయ్య, , సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, కర్ణకర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, కోచులు ఏ .కృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, మచెందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, యాదగిరి, జైపాల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# రైతు భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 11: రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల లో బాబాల గారడి వైద్యం?

## భూత,ప్రేత లను తరిమికొడతారట

## -సమస్యకు ఒక తాయత్తు, మంత్రించిన నూనె

## సమస్యలను బట్టి ఫీజు వసూలు.

భారత శక్తి మంచిర్యాల ప్రతినిధి, (జనవరి 11): మంచిర్యాల లో బాబాల గారడి వేషాలు. మంత్రించిన నూనె, తాయత్తుతో మీ సమస్యలను పరిష్కరిస్తా? భూతప్రేత,లను కంటి చూపుతో తరిమికొడతా. చెప్పుకుంటూ పోతే బాబాల వేషాలు కోకొల్లలు. అమాయక ప్రజల, సమస్యలను అలుసుగా తీసుకొని గారడి వైద్యం చేస్తున్నారు . నవీన యుగంలో మందులతో నయం కాని జబ్బులను తమ దగ్గర తాయత్తులు నయం చేస్తాయని ప్రజలను బురిడీ కొట్టిస్తున్నాడు. చుట్టుపక్కల ప్రాంతాలలో కొంతమంది తన అనుచరులను కూడగట్టుకొని మేమే దేవుని స్వరూపం అని చెప్పుకుంటూ తమ దగ్గరికి అమాయకపు ప్రజలు వచ్చేటట్లు అనుచరులకు శిక్షణ ఇస్తున్నట్లు సమాచారం. పేరుకే సేవ చేస్తున్నట్టు రంగులు చూపిస్తూ, అమాయక ప్రజల దగ్గర వేల రూపాయలు వసూలు చేస్తున్నాడు. బయటికి ఏమే బాబాలు, లోపలికెళ్తే వసూల్ బాబాలు శుక్రవారం రోజున బాబాల ఫీజు రెండింతలు. బాధితుల స్తోమతను బట్టి వెయ్యి రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వారు జంతర్ మంతర్ గారడి మంత్రాలకు తీసుకుంటున్నట్టు సమాచారం. జిల్లా వ్యాప్తంగా బాబాలు మళ్ళీ.. వారి కార్యక్రమాలు మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం ఈ గారడి బాబాలపై దృష్టి పెట్టి అమాయక ప్రజలను కాపాడాలి.

# సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల.

## పాఠశాల ప్రాంగణంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంబురాలు.

## హరిదాసు కీర్తనలు , గొబ్బెమ్మలు, రంగవల్లులతో కోలాహలం.





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 11:సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది.తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో , గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలు, డు డూ బసవన్నల ఆటపాటలతో , గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్య రాశులతో, పాడిపంటలతో కుటుంబ సభ్యులు సరదాగా సంబురంగా జరిపుతూ ఎడ్ల పందాలు, కోడిపందాలతో హుషారుగా నిర్వహించే సంక్రాంతి పర్వదిన సంబురాలు సన్నివేశాలు అందరినీ హూషారెత్తించాయి. రైతన్నలు జీవన నేస్తాలతో జరుపుకునే కనుమ పర్వదిన సంబురాలు అందరినీ అబ్బురపరచాయి. పాఠశాల చిన్నారులు బొమ్మల కొలువు పెట్టి మూడు పర్వదినాల వేడుకలను సంబురాల సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు పల్లె, పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహాలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వాసవి పాఠశాలలో ఫుడ్? ఫెస్టివల్?..




భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జనవరి 11: నిర్మల్ జిల్లా బైంసా వాసవి హై స్కూల్ పాట్?లక్? లంచ్?.. ఈ పదం అంటే తెలియని వారుండరు. స్కూల్? మొదలుకుని కార్యాలయాలవరకూ.. నెలకోసారి లేదా ఏడాదికి ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. ఒక్కొక్కరూ ఇంటి దగ్గర నుంచి వివిధ రకాల వంటలు తయారు చేసుకుని.. అందరూ కలిసి వాటిని షేర్? చేసుకుంటూ భోజనం చేస్తారు. దీని ద్వారా మనలో పంచుకునే గుణం కూడా పెరుగుతుంది. ఈ విధానాన్నే కాస్త మార్చి వాసవి హాయ్ స్కూల్ విద్యార్థులు వినూత్న ప్రయత్నం చేశారు. అదేంటంటే..బడి అంటే చదవడం.. రాయడం.. మానసికోల్లాసానికి ఆటలు ఆడుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని చెబుతాం. అదే నిర్మల్ జిల్లా బైంసా పట్టణ కేంద్రంలోని వాసవి హై స్కూల్ మాత్రం వీటన్నింటితో పాటు మరొకటి కూడా నేర్పిస్తున్నారు.సంక్రాంతి పండుగ ఉత్సవాలు సందర్భంగా వాసవి హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.సమాజంలో పిల్లలకు బతకడానికి వంటలు ఎలా తయారు చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. పాఠశాలలో ఏడాదికొక్కసారి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి పిల్లలతో వంట ఎలా చేయాలో నేర్పిస్తున్నారు. ఒక్కో తరగతి విద్యార్థినులతో రెండు రకాల వంటలను తయారు చేయిస్తున్నారు. విద్యార్థినిలు క్యారెట్ హల్వా, పాయసం, రవ్వ లడ్డూలు, జొన్నరొట్టెలు, పూరీలు, మిర్చి బజ్జీలు ఇలా రకరకాల పిండి వంటలు చేశారు.చిన్నారులు ఉత్సాహంగా పోటీపడి మరీ తమ చేతులతో వంటలను ఎంతో రుచికరంగా తయారు చేసి అబ్బురపరిచారు.ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే వాసవి హైస్కూల్ భైంసా లో నిర్వహించడం ఎంతో సంతృప్తినిస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్లో భాగంగా తరగతి వారీగా ఒక్కో విద్యార్థిని రూ.5 నుంచి రూ.30 వరకు పోగు చేసుకుని వారు చేయాలనుకున్న వంటలకు అయ్యే సామగ్రిని కొనుగోలు చేసుకుంటారు.స్కూల్ విద్యార్థులు బడికి వచ్చే సమయంలో ఇంటి నుంచి వంట పాత్రలను వెంట తెచ్చుకున్నారు. పాఠశాల ఆవరణలో తరగతి వారీగా విడిపోయి పరదాలతో డేరా వేసుకుని కాగితాలతో తయారు చేసిన కళాకృతులతో అలంకరించుకున్నారు. వాటి సమీపంలోనే కట్టెల పొయ్యి పెట్టి రుచికరమైన వంటలు చేశారు. పూర్తయిన వంటలను ప్రదర్శనగా పెట్టారు.

ఉపాధ్యాయినులు వాటిని రుచి చూసి ప్రశంసలు ఇచ్చారు. ఇంట్లో కనీసం అమ్మకు కూడా సాయం చేయని చేతులు.. తమ పిల్లలు కిచెన్?లోకి వస్తే చేతులు కందిపోతాయేమో అని ఆలోచించే తల్లులు.. వీరు చేసిన వంటలు చూసి మురిసిపోవాల్సిందే మరి. వంటింట్లోకైనా వెళ్లని తమకు.. సులభంగా ఎలా తయారు చేయాలో నేర్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇకపై ఇంట్లో అమ్మకు వంట చేయడంలో సహాయపడటానికి ఇది ఎంతో దోహదపడుతుందని సంబరపడిపోతున్నారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ లో వాసవి హై స్కూల్ డైరెక్టర్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయుడు హరి ప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, తో సహా విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణంలో అన్ని సౌకర్యలతో కూడిన ఏకైక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్వప్న హాస్పిటల్ :డాక్టర్. ఎన్. శశికాంత్,డాక్టర్. ఎన్. స్వప్న






భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 11: నిర్మల్ పట్టణ మరియు నిర్మల్ జిల్లా పరిసరప్రాంత ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ శశికాంత్ విలేకరులతో మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలోని డాక్టర్ లైన్ లో గల అన్ని సౌకర్యాలతో కూడిన హాస్పిటల్ అని డాక్టర్. ఎన్. శశికాంత్ %వీ.దీ.దీ.ా వీ.ా% జనరల్ అండ్ లాపరోస్కోపిక్ సర్జన్ అన్నారు. అదేవిధంగా డాక్టర్. ఎన్. స్వప్న %వీ.దీ.దీ.ా వీ.ఐ% పెడియాట్రిషియన్ చిన్న పిల్లల వైద్య నిపుణురాలు మాట్లాడుతూ స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో గల సౌకర్య గురించి వివరించారు.స్వప్న హాస్పిటల్ లో సౌకర్యాలు ఈ విధంగా ఉన్నాయి.హాస్పిటల్లో అన్ని రకాల పాయిజన్ కేసులు, పాము కాటు, ట్రామా కేసులకు తక్కువ ధరలో ప్రత్యేక చికిత్స అందించబడుతుందని తెలిపారు.మరియుదగ్గు, దమ్ము, ఆస్తమా, ఫిట్స్, టి.బి, షుగర్, బిపి, పక్షవాతం వంటి వ్యాధులకు అపార అనుభవం గల వైద్యుల చే చికిత్స అందించడం జరుగుతుందన్నారు.మరియు అన్ని రకాల క్లిష్టమైన ఆపరేషన్లు, గర్భిణీ స్త్రీ లకు మెరుగైన వైద్యం మరియు డెలివరీలు చేయబడుతుందని తెలిపారు. అలాగే కిడ్నీలో రాళ్ళు, ఆక్సిడెంట్ కేసులకు ఆరోగ్య శ్రీ సౌకర్యం వర్తిసుందనీ కిడ్నీ డాక్టర్, గైనకాలజి (లేడి డాక్టర్) పిల్లల డాక్టర్, న్యూరో మరియు ఆర్థో డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.నిర్మల్ పట్టణంలో అన్ని వసతులతో కూడిన ఏకైక హాస్పిటల్ స్వప్న మల్టి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్.స్తూపం ఎదురుగా, డాక్టర్స్ లేన్, నిర్మల్ అపాయింట్మెంట్ కొరకు ఈ నెంబర్లను సంప్రదించాలని నెంబర్లు: 8886806661, మరియు 9104104108 , కోరారు జిల్లా ప్రజలు తమ యొక్క సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# అధికారుల సంపూర్ణ సహకారం వ్యాపారికే

## -రైతులు పత్తి పంట కోసం ఎంతో కష్టపడి వ్యవసాయం చేస్తారు

## -అంతా దళారీ దయ జిన్నింగ్లలో పత్తి నాణ్యతను నిర్ణయించేది దళారే

## -మూడు ముక్కలు ఆరు కాయలుగా కొనసాగుతున్న సిసిఐ పత్తి కొనుగోలు







భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 11: రైతులు తెచ్చిన పత్తి వద్ద అనేది వ్యాపారి దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి నడుస్తోంది. వ్యాపారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి వారి చెప్పిందే వేదంగా అధికారులు, రైతులు తెచ్చిన పత్తి కొనాలా వద్ద అనేది వ్యాపారి దయాదాక్షిణ్యాల పైనే ఆధారపడి నడుస్తోంది. వ్యాపారులు ఇచ్చే కమీషన్లకు ఆశపడి వారి చెప్పిందే వేదంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. అనే ఆరోపణలు వస్తున్నాయి. రైతులు అమ్మేందుకు తెచ్చే పత్తిని కొనేందుకు తేమ ఎక్కువగా ఉందనో నాణ్యత సరిగా లేదనో పత్తిని కొనాలా వద్ద అనేది వ్యాపారులు నిర్ణయిస్తుంటే అక్కడే ఉన్న అధికారులు రైతులకు ఏమాత్రం న్యాయం చేసేందుకు చర్యలు చేపట్టకుం లేదు. మామూళ్ల మత్తులో ఉండే సీసీఐ అధికారులు వ్యాపారులు చెప్పిందే వేదంగా అమలు చేస్తునారనే ఆరోపణలు వస్తున్నాయి. కళ్లెదుటే రైతులు ఆందోళన పడుతుంటే అధికారులు మాత్రం వ్యాపారులకు లాభాలను తెచ్చిపెడుతున్నారు. పత్తిలో తేమతోపాటు నాణ్యతను గుర్తించాల్సింది. సీసీఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులపై ఉంటుంది. కాని కుబీర్ బైంసా నిర్మల్ సారంగాపూర్ జిన్నింగ్ మిల్లులో పత్తిలోని తేమ, పత్తి నాణ్యతను దళారి నిర్ణయిస్తున్నాడు. పత్తిని ఇక్కడి జిన్నింగ్లో కొనాలా వద్ద అనేది దళారి ఇష్టప్రకారమే జరుగుతోంది. రైతులు ఎంతో కష్టపడి పండించి వాహనాల్లో పత్తిని తీసుకువచ్చి రెండు మూడు రోజుల పాటు జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తిని అమ్మేందుకు పడిగాపులుకాసి, చివరికి జిన్నింగ్లోనికి వెళ్లాక పత్తిని అధికారులు కొంటారన్న గ్యారంటే కనిపించటం లేదు. దళారికి నచ్చిన ధరకు పత్తిని అమ్మితేనే కొంటారు. లేకుంటే పత్తిలో తేమ ఉందనో.. నాణ్యత సరిగా లేదనో సాకులు చూపించి తిరస్కరిస్తున్నారు. అధికారుల అండదండలు వ్యాపారులకు పుష్కలంగా ఉండంతో రోజుకు పదుల సంఖ్యలో రైతులు జిన్నింగ్లలో మోసపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో దళారులే గ్రామాల్లోనికి వెళ్లి రైతుల వద్ద అక్కడే తక్కువ రేటు మాట్లాడుకొని ఆ రైతు పట్టాపాస్పుస్తకం పైనే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పత్తిని అమ్ముకుంటున్నారు. అధికారుల సంపూర్ణ సహకారం వ్యాపారికే పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి దళారు ప్రమేయం లేకుండా పత్తి కొనుగోళ్లను చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామంటూ ఉన్నతాధికారులు చేసే సమీక్ష సమావేశాలు ప్రకటనలన్నీ రైతులను మభ్యపెట్టేందుకేనని.. జిన్నింగ్లలో జరుగుతున్న తతంగాన్ని బట్టిచూస్తే అర్థమవుతోంది.

జిన్నింగ్ నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న వ్యక్తులే (దళారులు) పత్తిలోని తేమ, నాణ్యతను తేలుస్తున్నారు. పత్తిని. కొనుగోలు చేయాలా వద్ద అనేది నిర్ణయిస్తున్నారు. స్వాక్షాత్తు జిల్లా కేంద్రంలోని జిన్నింగ్ మిల్లులోనే బహిరంగంగా జిన్నింగ్లలో రైతులు దోపిడికి గురవుతుంటే ఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జిన్నింగ్ మిల్లులో దళారులు చెప్పినట్లు నడుచుకోవటమే సీసీఐ అధికారుల బాధ్యతగా మారిపోయింది. ఇలాగైతే రైతులకు న్యాయం చేసేది ఎవరు ?

# అందరికీ అందుబాటులో రోగ నిర్ధారణ పరీక్షలు



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి11: డాక్టర్ గందె ఓంప్రకాష్,ప్రముఖ న్యాయవాది అడ్మినిస్ట్రేషన్ గందె శ్రీలత హనుమకొండ సిటీ లో అన్ని పరికరాలతో అందరికీ అందుబాటులో రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆదర్శ డయాగ్నొస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ ఓం ప్రకాష్, ప్రముఖ న్యాయవాది గందె శ్రీలతలు తెలిపారు.హనుమకొండ ములుగు రోడ్డు లో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ డయాగ్నొస్టిక్స్ ఇమేజింగ్ సెంటర్ ను ఓం ప్రకాష్ మాతృమూర్తి గందె చంద్రకళ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల ఆర్మోన్ పరీక్షలతో పాటు రోగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక రాయితీని 10 శాతం నుంచి 20% వరకు డిస్కౌంట్ ఉంటుందని వారు తెలిపారు. ఇకనుంచి హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఇక్కడే అన్ని సౌకర్యాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. తమ డయాగ్నస్టిక్ సెంటర్లో ముఖ్యమైన రోగనిర్ధారణ పరీక్షలు బోన్ మెరో, అల్ట్రాసౌండ్,ఈసీజీ ,ఎక్స్రే హార్మోన్స్ తదితర పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రారంభోత్సవంలో మాజీ కూడా చైర్మన్ డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ గందె అక్షయ్, డాక్టర్ గందె ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# కేబీఆర్, కాసర్ల శివరాజయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 11: కామారెడ్డి పట్టణం దేవునిపల్లి గ్రామంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాసర్ల రవీందర్ తండ్రి కేబీఆర్, కాసర్ల శివరాజయ్య జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్, అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, వేణు, రజినీ కాంత్, గోవర్ధన్, లింగం, భరత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి కళాభారతిలో ఉత్తమ రక్తదాతల, మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం




(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 11: కామారెడ్డి రక్తదాతల సంబంధాన్ని ఏర్పాటు చేసి 17 సంవత్సరాల నుండి పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో ఉత్తమ రక్తదాతల, మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఆదివారం ఉదయం 09:30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ దుద్దెల శ్రీనివాస్,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరి మారుతి లు విచ్చేసి రక్తదాతలను అభినందించడం జరుగుతుందని కావున పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ పి.వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్,డాక్టర్ పుట్ల అనిల్,సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణలు పాల్గొన్నారు.

# ముందస్తు గా వాగ్దేవి లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 11: హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాల లో సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వచ్చి పతంగులను ఎగరవేయడం, భోగిమంటలు, పొంగళ్ళు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. కార్యక్రమాల్లో కరస్పాండెంట్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ.గంగాధర్ ఉపాధ్యాయులు నాగ లక్ష్మి, మౌనిక, స్వతంత్ర, కళ్యాణి, ఉపేంద్ర, సునీత,గృహలక్ష్మి, రుక్షణ , పుష్ప, నసీమ, మనోజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీ విషయంలో నేను చేసిన పెద్ద తప్పు అదే : కంగనా




బాలీవుడ్ క్వీన్, మండి ఎంపీ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ' . 1975-77 నాటి ఎమర్జెన్సీ పరిస్థితుల నేపథ్యంలో తెరకెక్కించిన ఈ సినిమాలో కంగనా రనౌత్.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రను పోషించింది. ఆమె దర్శకురాలు కూడా. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం.. పలు వివాదాల కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే, ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. జనవరి 17న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో కంగనా రనౌత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ చిత్రం విషయంలో తాను కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎమర్జెన్సీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయకుండా ఉండాల్సిందని.. అది తాను చేసిన పెద్ద తప్పు అని వ్యాఖ్యానించారు. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరించడం, సినిమా విడుదల ఆలస్యం కావడం వల్ల తాను చాలా బాధపడ్డట్లు తెలిపింది. డైరెక్ట్‌గా ఓటీటీలోకి వెళ్లుంటే మంచి డీల్ దొరికేదని అభిప్రాయపడ్డారు. అప్పుడు సెన్సార్ బాధలు కూడా ఉండేవి కావన్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలనుకోవడం తాను చేసిన మొదటితప్పుగా కంగన చెప్పుకొచ్చారు. ఇందిరా గాంధీ మూడు పర్యాయాలు ప్రధానిగా చేశారని.. ఆ సమయంలో ఎన్నో ఘటనలు చేటుచేసుకున్నట్లు గుర్తు చేశారు. గతంలో ఇందిరా గాంధీపై 'కిస్సా కుర్సీ కా' మూవీ వచ్చిందని కంగన తెలిపారు. ఆ చిత్రాన్ని ఎవరూ చూడలేదని.. అందుకు కారణం రిలీజ్ కాకుండానే ఆ చిత్రాన్ని బ్యాన్ చేశారన్నారు. ఆ చిత్రానికి సంబంధించిన ఫైల్స్ కూడా దగ్ధం చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందిరా గాంధీపై ఏ ఒక్కరూ సినిమా తీసే ధైర్యం చేయలేదన్నారు. ఇప్పుడు ఈ సినిమా చూశాకా నేటి తరం వారికి ఇందిరా గాంధీ మూడుసార్లు ప్రధాని ఎలా అయ్యారో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

# ఆశక్తి రేకిస్తున్న అనూ ఇమ్మాన్యుయేల్ లుక్



మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలుకరించింది అనూ ఇమ్మాన్యుయేల్. తెలుగులో గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ యూనెటెడ్ స్టేట్స్ భామ పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి బూమరాంగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. చీకట్లో ఉన్న ఓ ఇంటి ముందు డెడ్‌బాడీలు కనిపిస్తుండగా.. ఓ వ్యక్తి వాటి మధ్యలో నుంచి కుక్కను పట్టుకుని వస్తుండటం చూడొచ్చు. మరోవైపు అనూ ఇమ్మాన్యుయేల్ షాకింగ్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. మొత్తానికి ఈ సారి ఏదో సస్పెన్స్ స్టోరీతో పక్కా హిట్ కొట్టేందుకు రెడీ అవుతుందని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఆండ్రీవ్ బాబు దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, వైవా హర్ష ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది.రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే తెలియజేశారు. లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. ఆండ్రీవ్ బాబు రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర, కార్తీతో నటించిన జపాన్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. దీంతో తన ఆశలన్నీ ఈ సినిమాపైనే పెట్టుకుంది అనూ ఇమ్మాన్యుయేల్.

# సెట్‌లో బాలకృష్ణను హత్తుకొని ఏడ్చిన చిన్నారి



నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109గా బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా ఈ సినిమా చివరి రోజు షూటింగ్‌లో భావోద్వేగపూరిత సన్నివేశం చోటుచేసుకుంది. డాకు మహారాజ్‌లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించిన వేద అగర్వాల్ తన నానాజీ (బాలకృష్ణ)కు వీడ్కోలు పలికే సమయం రావడంతో ఎమోషనల్ అయింది. కన్నీళ్లు పెట్టుకుంటున్న వేదను దగ్గరకు తీసుకొని ఓదార్చాడు బాలకృష్ణ. సెట్స్‌లో నటీనటుల మధ్య ఎలాంటి అనుబంధం ఉంటుందో కండ్లకు కట్టినట్టు చూపించే ఈ సీన్‌ను చూసి అక్కడున్నవాళ్లంతా భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. శ్రద్దా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట



జర్నలిస్ట్‌పై దాడి కేసులో ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబుకు సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. తదుపరి విచారణ వరకు మోహన్ బాబుపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన కోర్టు.. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్ బాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు గత నెల 23న కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మోహన్ బాబు తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. కొడుకుతో గొడవల సందర్భంగా ఈ ఘటన జరిగిందని.. ఈ దాడికి బహిరంగంగా సదరు జర్నలిస్టుకు క్షమాపణలు కూడా చెప్పారని వెల్లడించారు. జర్నలిస్టులు బలవంతంగా ఇంట్లోకి వచ్చారని, కావాలని దాడి చేయలేదని కోర్టుకు తెలియజేశారు. మోహన్ బాబు నష్టపరిహారం చెల్లించేందుకు సిద్దంగా ఉన్నారని కోర్టుకు నివేదించారు. అయితే ఇంట్లోకి వచ్చినంత మాత్రాన జర్నలిస్టుపై దాడి చేస్తారా..? అంటూ మోహన్ బాబును కోర్టు ప్రశ్నించింది. మరోవైపు జర్నలిస్ట్ తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. దాడి వల్ల ఐదు రోజులు ఆస్పత్రిలో ఉన్నారని..సర్జరీ జరుగడంతో నెల రోజులపాటు పైపు ద్వారానే ఆహారాన్ని తీసుకున్నట్టు కోర్టుకు తెలిపారు. జర్నలిస్టుపై దాడి చేయడమే కాకుండా కించపరిచారన్నారు. అతనికి కెరియర్ పరంగా కూడా నష్టం జరిగిందని చెప్పారు. అయితే కోర్టు ఈ ఘటనలో నష్టపరిహారం కావాలా..? జైలుకు పంపాలా అని జర్నలిస్ట్ తరపు న్యాయవాదులను అడిగింది. ప్రతివాదులు దాఖలు చేసే కౌంటర్‌లో అన్ని విషయాలు స్పష్టం చేయాలని ఆదేశించిన కోర్టు.. తదుపరి విచారణలో తీర్పును వెల్లడిస్తామని పేర్కొంది.

# శ్రద్ధాకపూర్ న్యూ హెయిల్ స్టైయిల్



తెలుగులో సూపర్ క్రేజ్‌తోపాటు మంచి ఫ్యాన్ బేస్ ఉన్న భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్. ప్రభాస్‌తో కలిసి నటించిన సాహో చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. శ్రద్ధాకపూర్ ఓ వైపు గ్లామరస్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనకు ఆస్కారమున్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటుంది. గతేడాది స్త్రీ 2 సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ భామ నెట్టింట ఎంత చురుకుగా ఉంటుందో తెలిసిందే. తాజాగా శ్రద్ధాకపూర్ న్యూ హెయిర్ కట్ చేయించుకుంది. సెలూన్‌లో హెయిర్ స్టైల్ సెట్ చేయించుకున్న తర్వాత సెల్ఫీ దిగింది శ్రద్ధాకపూర్ . కొత్త సంవత్సరం.. కొత్త జుట్టు.. అంటూ న్యూ హెయిర్ స్టైల్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ శ్రద్ధాకపూర్ ఇలా కొత్త హెయిర్ స్టైల్ చేయించుకోవడం వెనుక సీక్రెట్ ఏమైనా ఉందా..? అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. స్త్రీ 2 తర్వాత శ్రద్ధాకపూర్ నుంచి కొత్త సినిమా ప్రకటన రావాల్సి ఉంది.

# బీటౌన్ హీరో శ్రీలీల డేటింగ్ ఫొటోలు వైరల్




శ్రీలీల ఈ పేరు తెలియని వారు ఉండరు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. కొన్ని నెలల క్రితం వరకు వరుస ఫ్లాప్స్ చూసి.. ఇక శ్రీలీల పని అయిపోయింది అనుకున్నారు అంతా. కానీ, ఇటీవలే రిలీజైన 'పుష్ప 2'లో ఆమె చేసిన 'కిస్సిక్' సాంగ్‌తో నేషనల్ వైడ్‌గా విపరీతమైన క్రేజ్‌ని సొంతం చేసుకుంది. ఈ సాంగ్ తర్వాత ఆమెను అంతా శ్రీలీలకు బదులు 'కిస్సిక్ లీల' అని పిలుస్తున్నారు. ఇదిలా ఉంటే.. శ్రీలీలకు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం నెట్టింట షేక్ చేసేస్తోంది. ఆమె ఓ బాలీవుడ్ హీరోతో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది శ్రీలీల తాజాగా ముంబైలో దర్శనమిచ్చింది. అక్కడ ఓ రెస్టారెంట్‌లో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీ ఖాన్‌తో కలిసి కనిపించింది. వీరిద్దరూ రెస్టారెంట్ నుంచి బయటకు వచ్చిన అనంతరం మీడియాకి ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోలు చూసిన నెటిజన్లు వీరిద్దరూ కలుసుకోవడంపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీరు ఇప్పుడు ఎందుకు కలుసుకున్నారు..? ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారా..? అంటూ చర్చించుకుంటున్నారు. అయితే, మూవీ విషయమై ఆమె ముంబైకి వెళ్లినట్లు సినీ వర్గాలు పేర్కొంటున్నారు. అక్కడ అనుకోకుండా ఇబ్రహీంని కలుసుకుందని చెబుతున్నారు. అంతకు మించి వారిద్దరి మధ్యా ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని అంటున్నారు. అదే సమయంలో ఇబ్రహీం ఖాన్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే.

భారత శక్తి



# పదవీ విరమణ వయసు పెంపు.. ఐటీ దిగ్గజం కీలక నిర్ణయం




ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ ( కీలక నిర్ణయం తీసుకుంది. తమ సంస్థలో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును పెంచింది. ప్రస్తుతం పదవీ విరమణ వయసు 58గా ఉండగా.. దాన్ని 60కు పెంచింది. ఈ విషయాన్ని కంపెనీ అంతర్గత మెమోలో ఉద్యోగులకు తెలియజేసినట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ మార్పు భారత్‌లోని అన్ని కాగ్నిజెంట్ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు వర్తిస్తుందని తెలుస్తోంది.

చాలా ఐటీ సంస్థలు తమ సంస్థలో పనిచేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసును 58 ఏళ్లుగా నిర్ణయించాయి. తాజాగా కాగ్నిజెంట్ ఈ వయసును 60కి పెంచింది. అనుభవజ్ఞులైన నిపుణుల సేవలను సద్వినియోగం చేసుకొనేందుకు ఈ మార్పు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. గ్లోబల్ టెక్నాలజీ ల్యాండ్‌స్కేప్‌లో భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం గురించి ఓ కార్యక్రమంలో కాగ్నిజెంట్ సీఈఓ రవి కుమార్ మాట్లాడారు. "కాగ్నిజెంట్‌కు భారత్‌లో 2.50 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. ఇదివరకు కేవలం పెద్ద నగరాల్లోనే కాగ్నిజెంట్ కార్యాలయాలు ఉండేవి. ఇప్పుడు చిన్న నగరాలకూ విస్తరించాం. ఇందౌర్‌లో కూడా మా కార్యాలయం ప్రారంభించాం. కంపెనీ వృద్ధిలో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది. రాబోయే దశాబ్దంలో ప్రపంచ సాంకేతిక హబ్‌గా ఉండబోతోందని విశ్వసిస్తున్నా" అని ఆయన అన్నారు.

# వారానికి 100 గంటల పని.. బాత్రూమ్‌లో ఏడ్చేదాన్ని: 'పని గంటల'పై రాధికా గుప్తా



ఉద్యోగులు వారానికి 90 గంటలు పని చేయాలని ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్.ఎన్.సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. దీనిపై పలువురు ప్రముఖులు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. తాజాగా ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ, ఎండీ రాధికా గుప్తా ( దీనిపై స్పందిస్తూ.. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న అనుభవాలను పంచుకున్నారు. సుదీర్ఘ పని గంటలు ఉన్నంతమాత్రాన ఉత్పాదకత ఏమీ ఉండదని అన్నారు. అంతేగాక, కుటుంబం, మానసిక ఆరోగ్యం కూడా ప్రతీ వ్యక్తికి ముఖ్యమేనని గుర్తుచేశారు. ఈమేరకు 'అవకాశాలు, హార్డ్‌వర్క్, ఆనందం' పేరుతో తన 'ఎక్స్' ఖాతాలో సవివరంగా రాసుకొచ్చారు.

"హార్డ్‌వర్క్ అనేది చాలా ముఖ్యం. మనం ఉన్నతస్థాయికి వెళ్లేందుకు అదొక్కటే మార్గం అని మొదట్లో నేను నమ్మేదాన్ని. కఠోర శ్రమ చేసినవాళ్లే వేగంగా ఎదుగుతారని భావించాను. అందుకే, నా తొలి ఉద్యోగం సమయంలో తొలి ప్రాజెక్టు కోసం వరుసగా నాలుగు నెలల పాటు వారానికి 100 గంటలు పనిచేశా. రోజుకు 18 గంటల పని.. ఒక్క రోజు సెలవు. కానీ, అన్ని గంటలు పనిచేసినా.. ఆ రోజుల్లో నా ఉత్పాదకత ఆ స్థాయిలో ఉండేది కాదు. పని ఒత్తిడితో రోజులో ఎక్కువ సమయం బాధపడుతూనే ఉండేదాన్ని. ఆఫీసు బాత్రూమ్‌లోకి వెళ్లి ఏడ్చిన రోజులూ ఉన్నాయి. అర్ధరాత్రి 2 గంటలకు తినేదాన్ని. దానివల్ల రెండుసార్లు ఆసుపత్రి పాలయ్యా..!"

"అప్పట్లో బ్యాంకింగ్, కన్సల్టెంట్ వంటి రంగాల్లో చేరిన నా స్నేహితుల్లో చాలామంది ఇదే పరిస్థితిని ఎదుర్కొన్నారు. అయితే, పని గంటలు-ఉత్పాదకత రెండూ సమానం కాదు. ఉన్న సమయంలో ఎంత సమర్థంగా పని చేశారన్నదే ముఖ్యం. అంతేగాక.. కుటుంబం, మానసిక ఆరోగ్యాన్ని మినహాయించలేం. లేదంటే ఆందోళన, గుండెపోటు వంటి సమస్యలు వస్తాయి. వివాహబంధంలో ఒడుదొడుకులు, పిల్లలకు సరైన సమయం కేటాయించలేకపోవడం వంటివి ఎదురవుతాయి" అని రాధికా గుప్తా ) వివరించారు.

ఈ రోజుల్లో చాలామంది ముఖ్యంగా అమ్మాయిలు కెరీర్‌ను, కుటుంబాన్ని సమతూకం చేయలేకపోతున్నామనే భావనలో ఉన్నారని ఆమె తెలిపారు. కానీ, వర్క్, లైఫ్ బ్యాలెన్స్ సాధ్యమేనని, నేటితరానికి అది అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత మనదేనని అన్నారు.

"ఇంట్లో కూర్చొని ఎంతకాలం అలా భార్యను చూస్తూ ఉండిపోతారు? ఇంట్లో తక్కువ, ఆఫీసులో ఎక్కువగా ఉంటామని భార్యలకు చెప్పాలి. అవసరమైతే ఆదివారాలు కూడా పని చేయాలి" అంటూ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. ఈ వ్యాఖ్యలు విస్తృత ఆశయాన్ని ప్రతిబింబిస్తాయని, అసాధారణ ఫలితాలకు అసాధారణ కృషి అవసరమంటూ తమ ఛైర్మన్ వ్యాఖ్యలను ఎల్ అండ్ టీ సమర్థించే ప్రయత్నం చేసింది. దీన్ని పలువురు ప్రముఖులతో పాటు నెటిజన్లు తప్పుబడుతున్నారు.

# 2025లో భారత్ ఆర్థికవ్యవస్థ కొంచెం బలహీనం కావొచ్చు: ఐఎంఎఫ్ ఎండీ



2025లో భారత్ ఆర్థికవ్యవస్థ కొంచెం బలహీనమయ్యే అవకాశం ఉందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ఎండీ క్రిస్టాలినా జార్జివా అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా అమెరికా అనుసరించే వాణిజ్య విధానం ఆధారంగా కొంత అనిశ్చితి ఉంటుందని వ్యాఖ్యానించారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆమె ఆర్థిక వృద్ధిపై మాట్లాడారు.

స్థిరమైన ప్రపంచ వృద్ధి ఉన్నప్పటికీ భారత్ ఆర్థికవ్యవస్థ కొద్దిగా బలహీనపడే అవకాశం ఉందని తాను భావిస్తున్నట్లు క్రిస్టాలినా జార్జివా అన్నారు. అయితే ఈ విషయానికి సంబంధించి పూర్తి వివరాల్ని ఆమె వెల్లడించలేదు. "ఆర్థికవృద్ధిలో మేం ఊహించిన దానికంటే అమెరికా కొంచెం మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. యూరోపియన్ యూనియన్ ప్రస్తుతం ఉన్న స్థాయికే పరిమితం కావచ్చు. భారత్ కొంచెం బలహీనపడొచ్చు. బ్రెజిల్ కొంత ఎక్కువ ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవచ్చు. ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయిన చైనాలో ద్రవ్యోల్బణం ఒత్తిడి, దేశీయ డిమాండ్.. తదితర సవాళ్లు కొనసాగే అవకాశం ఉంది" అని జార్జివా అన్నారు.

ఈ ఏడాదిలో ఆర్థిక విధానాలు చాలా అనిశ్చితిగా ఉండే అవకాశం ఉందని ఐఎంఎఫ్ ఎండీ అంచనా వేశారు. అమెరికా తీసుకొనే విధానపరమైన చర్యలు, సుంకాలు, పన్నులపై నిర్ణయాలు, నియంత్రణ సడలింపులు, ప్రభుత్వ సామర్థ్యంపై ప్రపంచ దేశాలు చాలా ఆసక్తిగా ఉన్నాయన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా అధ్యక్షుడిగా విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికో వంటి దేశాలపై అదనపు టారిఫ్‌లు విధించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

# పారిశ్రామికోత్పత్తి భేష్



దిల్లీ: గతేడాది నవంబరులో దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి 5.2 శాతంగా నమోదైంది. 2024 మేలో నమోదైన 6.3% వృద్ధి తర్వాత.. ఇదే ఎక్కువ. పండగ సీజనులో అధిక గిరాకీకి అనుగుణంగా తయారీ రంగం పుంజుకోవడం ఇందుకు నేపథ్యం. పారిశ్రామికోత్పత్తి వృద్ధిని పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) ఆధారంగా లెక్కిస్తారు. 2023 నవంబరులో ఈ సూచీ 2.5% వద్ద ఉంది. 2024 ఏప్రిల్-నవంబరులో పారిశ్రామికోత్పత్తి వృద్ధి 4.1 శాతంగా నమోదైంది. 2023 ఇదే కాలంలోని 6.5 శాతంతో పోలిస్తే తక్కువే. 2024 నవంబరు నెలకు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం..

తయారీ రంగ ఉత్పత్తి వృద్ధి 5.8 శాతానికి పెరిగింది. 2023 నవంబరులో 1.3 శాతంగా ఉంది.

గనుల రంగ ఉత్పత్తి వృద్ధి 7% నుంచి 1.9 శాతానికి తగ్గింది. విద్యుదుత్పత్తి వృద్ధి కూడా 5.8% నుంచి 4.4 శాతానికి నెమ్మదించింది.

భారీ యంత్రపరికరాల రంగ వృద్ధి 1.1% నుంచి 9 శాతానికి పెరిగింది.

రిఫ్రిజిరేటర్, ఏసీల వంటి మన్నికైన వస్తువుల తయారీలో వృద్ధి 4.8% నుంచి 13.1 శాతానికి

కన్జ్యూమర్ వస్తువుల ఉత్పత్తి వృద్ధి 3.4% నుంచి 0.6 శాతానికి పరిమితమైంది.

మౌలిక/ నిర్మాణ రంగ వస్తువుల ఉత్పత్తి వృద్ధి 1.5% నుంచి 10 శాతానికి పెరిగింది.

# రూ.12,000 కోట్ల అవకాశాలు



, హైదరాబాద్: జనరిక్ ఔషధాల ఉత్పత్తిలో నిమగ్నమైన మన ఫార్మా కంపెనీలకు, అమెరికా మార్కెట్లో అతిపెద్ద అవకాశం అందుబాటులోకి రాబోతోంది. ఏడాదిలో దాదాపు రూ.12,000 కోట్లకు పైగా అమ్మకాలు నమోదవుతున్న అగ్రశ్రేణి ఔషధాల పేటెంట్ గడువు వచ్చే మూడు - అయిదేళ్లలో తీరనుంది. ఒక కంపెనీ ఆవిష్కరించిన ఔషధానికి పేటెంట్ గడువు తీరాక, ఇతర ఫార్మా కంపెనీలూ వాటిని ఉత్పత్తి చేసి జనరిక్ ఔషధాలుగా విక్రయించే అవకాశం ఉంటుంది. కాకపోతే ఆ మందును ఉత్పత్తి చేయడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండటంతో పాటు, దానికి అవసరమైన అన్ని రకాల అనుమతులను యూఎస్ఎఫ్‌డీఏ (అమెరికా ఔషధ, ఆహార నియంత్రణ మండలి) నుంచి తీసుకోవాలి. పేటెంట్ గడువు తీరడానికి ముందే ఈ ప్రక్రియను ఫార్మా కంపెనీలు చేపట్టాలి. పేటెంట్ గడువు తీరిన వెంటనే, జనరిక్ ఉత్పత్తికి అనుమతి సంపాదించిన ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తిని అమెరికాలో విడుదల చేయొచ్చు. ఇలాంటి అవకాశాలను ఎప్పటి నుంచో మనదేశ ఫార్మా కంపెనీలు వినియోగించుకుంటున్నాయి. గతంలో ఎన్నడూ లేనన్ని ఔషధాల పేటెంట్ల గడువు త్వరలో తీరనుంది. ఇందులో క్యాన్సర్ మందులూ అధికంగా ఉన్నాయి.

ఎంతో అధిక అమ్మకాలు: ఏటా 25 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2.13 లక్షల కోట్ల)కు పైగా అమ్మకాలు నమోదు చేసే కెత్రూడ బ్రాండ్ ఇందులో ఒకటి. పలు రకాల క్యాన్సర్ వ్యాధులకు చికిత్సలో ఈ మందును వినియోగిస్తున్నారు. మూడేళ్లలో ఈ పేటెంట్ గడువు ముగియనుంది. రక్తం గడ్డ కట్టకుండా నిరోధించే మందు అపిగ్జాబన్ ఏటా దాదాపు 3 బిలియన్ డాలర్ల (సుమారు రూ.25,500 కోట్ల) అమ్మకాలు సాధిస్తోంది. ఈ మందుకు 2027లో పేటెంట్ గడువు తీరిపోతోంది. ఇలాంటివి మరికొన్ని ఉన్నాయి. పేటెంట్ ముగియనున్న మందులను ఉత్పత్తి చేయడం ద్వారా అమెరికా అమ్మకాలను ఈ కంపెనీలు పెంచుకోవచ్చు. తదుపరి అలాంటి మందులను మనదేశంతో పాటు ఇతర దేశాల్లో విక్రయించడానికీ వీలుకలుగుతుంది. ఇప్పటి నుంచే సన్నద్ధం అయితేనే, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోగలుగుతామని పరిశ్రమ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పరిశోధన-అభివృద్ధికి నిధులు కేటాయించడం, ఇతర కంపెనీల కంటే ముందుగా అమెరికాలో దరఖాస్తు చేసి, సత్వరం అనుమతులు సంపాదించడంతోనే సాధ్యపడుతుంది.

ధరలు తగ్గుతాయా?

సాధారణంగా జనరిక్ మందుల ధరలు.. బ్రాండెడ్ మందుల ధర కంటే బాగా తక్కువగా ఉంటాయి. అయినా జనరిక్ మందుల్లో లాభాలు అధికమే. ఫార్మా కంపెనీలు అమెరికాలో విక్రయిస్తున్న మందులను మనదేశంతో పాటు ఇతర దేశాల్లోనూ విక్రయించేందుకు ప్రయత్నిస్తాయి. ఇందువల్ల కొన్నేళ్లలో పలు రకాల క్యాన్సర్ మందులు మనదేశంలో కొంత తక్కువ ధరల్లో అందుబాటులోకి రావచ్చు. కెత్రూడ ఇంజెక్షన్ ధర ప్రస్తుతం మనదేశంలో రూ.1.5 లక్షల వరకు ఉంది. ఇంత ధర పెట్టి కొనలేక, ప్రాణాలు పోగొట్టుకుంటున్న రోగులు ఎందరో. పేటెంట్ గడువు తీరాక, ఎక్కువ కంపెనీలు ఉత్పత్తి చేస్తే ఈ మందు ధర బాగా తగ్గడమే కాక, లభ్యతా సులభమవుతుంది. అమెరికాలో పేటెంట్ గడువు తీరే మందుల విభాగంలోకి దేశీయ ఫార్మా కంపెనీలు అడుగు పెట్టగలిగితే, వాటితో పాటు రోగులకూ మేలు జరుగుతుంది.




# రూ. 86కు చేరిన డాలర్ విలువ

అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి రోజురోజుకూ బక్కచిక్కిపోతోంది. ఆర్‌బీఐ జోక్యం చేసుకున్నా విలువ పతనం ఆగడం లేదు. శుక్రవారం చరిత్రలోనే తొలిసారిగా 86.04 వద్ద ముగిసింది. ముగింపు, ఇంట్రాడేపరంగా ఇదే జీవనకాల కనిష్ఠ స్థాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఇబ్బందులు తప్పవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు దారితీయొచ్చు. విదేశాల్లో చదువు నిమిత్తం తమ పిల్లలను పంపిన కుటుంబాలకు ఆర్థికభారం విపరీతంగా పెరుగుతోంది. ఎగుమతులు అధికంగా చేసే ఐటీ, ఔషధ రంగాలకు మాత్రం సానుకూలమే.

# ఈ ఏడాది రూ.14.27 లక్షల కోట్లు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈక్విటీ, డెట్ పథకాల ద్వారా క్యాపిటల్ మార్కెట్ నుంచి కంపెనీల నిధుల సమీకరణ వార్షిక ప్రాతిపదికన 21 శాతం పెరిగి రూ.14.27 లక్షల కోట్లకు చేరుకోవచ్చని సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో నిధుల సేకరణ రూ.11.8 లక్షల కోట్లుగా నమోదైంది. 2024-25లో గడిచిన 9 నెలల్లో (ఏప్రిల్-డిసెంబరు) కంపెనీలు ఈక్విటీ జారీ ద్వారా రూ.3.3 లక్షల కోట్లు, డెట్ మార్కెట్ నుంచి రూ.7.3 లక్షల కోట్లు కలిపి మొత్తం రూ.10.7 లక్షల కోట్ల వరకు సమీకరించాయని బుచ్ తెలిపారు. ఈ మూడు నెలల్లో (జనవరి-మార్చి) సేకరించనున్న నిధులతో కలిపితే మొత్తం విలువ రూ.14 లక్షల కోట్లు దాటవచ్చని ఎన్ఐఎసఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఓ సదస్సులో ఆమె అంచనా వేశారు. మరిన్ని విషయాలు..

గడిచిన 9 నెలల్లో క్యాపిటల్ మార్కెట్ నుంచి సమీకరించిన మొత్తంలో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ట్రస్ట్ (రీట్స్), ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్స్), మునిసిపల్ బాండ్ల జారీ ద్వారా పోగేసిన నిధుల వాటా చాలా స్వల్పంగా రూ.10,000 కోట్లకు పరిమితమైందని బుచ్ అన్నారు. కానీ, ఈ సాధనాల ద్వారా నిధుల సేకరణ వేగంగా పెరుగుతోందని.. వచ్చే దశాబ్ద కాలంలో ఈక్విటీ, డెట్ మార్కెట్లను మించిపోవచ్చన్నారు.

# దాన్నుంచి కోలుకోవడంలోనూ ఫన్ ఉంది: సమంత పోస్ట్ వైరల్



తనకు సంబంధించిన వ్యక్తిగత విషయాలను సమంత సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా ఆమె తన ఆరోగ్యంపై పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇటీవల తాను చికెన్ గున్యా బారిన పడినట్లు సమంత తెలిపారు. దాని నుంచి కోలుకుంటున్నట్లు చెప్పారు.

సమంత తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులోభాగంగానే ఎప్పుడూ జిమ్ చేస్తుంటారు. తాజాగా ఓవైపు చికెన్ గున్యా నుంచి కోలుకుంటూనే మరోవైపు జిమ్‌లో వ్యాయామం చేస్తున్నారు. ఈ విషయాన్నే ఆమె ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. 'చికెన్ గున్యా వల్ల వచ్చిన కీళ్లనొప్పుల నుంచి కోలుకోవడంలోనూ చాలా ఫన్ ఉంది' అంటూ బాధతో కూడిన ఎమోజీలను పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. దీంతో ఆమె త్వరగా కోలుకోవాలంటూ అభిమానులు కామెంట్స్ పెడుతున్నారు.

ఇక సమంత నటించిన 'సిటడెల్: హనీ బన్నీ' ప్రస్తుతం 'అమెజాన్ ప్రైమ్ వీడియో' (%జఱఖఎవశ్రీ%) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ప్రియాంకా చోప్రా నటించిన హాలీవుడ్ సిరీస్ 'సిటడెల్'కు ఇది ఇండియన్ వెర్షన్. ఈ సిరీస్‌ను సమంత ఎంతో కష్టపడి పూర్తి చేశారు. దీని తర్వాత కొంతకాలం విరామం తీసుకున్న సమంత మళ్లీ షూటింగ్స్‌లో బిజీ అవుతున్నారు. 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ఇటీవల ప్రకటించారు. అలాగే రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రానున్న 'రక్త్ బ్రహ్మాండ్' వెబ్ సిరీస్‌లోను చేయనున్నారు. ఇందులో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నట్లు తెలుస్తోంది.




# ఛాంపియన్స్ ట్రోఫీ 2025..

## భారత జట్టు ప్రకటన మరింత ఆలస్యం?

: ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుండగా.. భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. తుది జట్టుపై బీసీసీఐ సెలక్టర్లు ఇంకా ఓ నిర్ణయానికి వచ్చినట్లు లేరు. షెడ్యూల్ ప్రకారం జనవరి 12వ తేదీ (ఆదివారం)లోగా స్క్వాడ్లను ఆయా జట్లు ప్రకటించాలి. కానీ, భారత్ (మాత్రం ఇంకాస్త సమయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. తొలుత ఇంగ్లండ్‌తో సిరీస్‌లకూ.. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్లను ఎంపిక చేయాలని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ భావించింది. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు మాత్రమే ఇవాళ లేదా ఆదివారం టీమ్‌ను ప్రకటించనుందని తెలుస్తోంది. సాయంత్రం 4 గంటలకు సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది.

ఐసీసీకి విజ్ఞప్తి..!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి కనీసం నెల రోజుల ముందే ఆయా జట్లను ప్రకటించాల్సి ఉంటుంది. కానీ, ఈసారి మాత్రం ఐదు వారాల ముందే ప్రాథమిక జట్టును ప్రకటించి.. తర్వాత మార్పులు, చేర్పులు చేసుకొనే అవకాశాన్ని ఐసీసీ కల్పించింది. అయితే, బీసీసీఐ మాత్రం నెల రోజుల ముందే ఫైనల్ స్క్వాడ్‌ను ప్రకటిస్తామని ఐసీసీకి విజ్ఞప్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో జనవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్క్వాడ్‌ను ప్రకటించే అవకాశం ఉంది. మెగా టోర్నీ ప్రారంభమయ్యే కొన్ని రోజుల ముందు వరకూ.. 15 మందితోపాటు ట్రావెల్ రిజర్వ్‌గా ముగ్గురిని ఎంపిక చేయాలి. ఆ స్క్వాడ్‌లో మార్పులు చేసుకొనేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే, అందుకు ఐసీసీ అనుమతి తప్పనిసరి.

ఇంగ్లండ్‌తో సిరీస్‌కు సెలక్ట్ అయితే..

ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ స్వదేశంలో ఆడనుంది. ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభం కానుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఆడబోయే చివరి వన్డే సిరీస్ అదే. దీంతో ఐసీసీ టోర్నీకి సన్నాహక మ్యాచ్‌ను వినియోగించుకోవాలని చూస్తోంది. వన్డే సిరీస్‌కు ఎంపికయ్యే జట్టే.. ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగడం ఖాయమని క్రికెట్ వర్గాల విశ్లేషణ. ఒకటీ లేదా రెండు మార్పులు మాత్రమే ఉండొచ్చు. అదీనూ బుమ్రా, పంత్ వంటి ప్లేయర్లకు విశ్రాంతి ఇవ్వడం, షమీ ఫిట్‌నెస్ సాధించడం వంటి అంశాలు ప్రభావితం చేస్తాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాకు ఇదే చివరి ఐసీసీ టోర్నీ అయినా ఆశ్చర్యపోనక్కర్లేదు.




# ఎదురులేని సాత్విక్ జోడీ

కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 టోర్నీలో సాత్విక్ సాయిరాజ్- చిరాగ్‌శెట్టి జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం హోరాహోరీగా సాగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో ఏడో సీడ్ సాత్విక్ ద్వయం 26-24, 21-15తో యూ సిన్ ఆంగ్- యి తియో (మలేసియా) జంటపై విజయం సాధించింది. నువ్వానేనా అన్నట్టుగా ప్రారంభమైన తొలి గేమ్‌లో భారత స్టార్ జోడీ 11-9తో ఆధిక్యం సంపాదించింది. ప్రత్యర్థి జంటపై ఆధిపత్యం కనబరుస్తూనే 18-16తో ముందంజ వేసింది. 19 పాయింట్లతో వద్ద సాత్విక్ జోడీని ప్రత్యర్థి జంట అందుకుంది. 20-19తో మలేసియా జోడీ గేమ్‌కు కూడా చేరువైంది. అయితే గొప్పగా పుంజుకున్న సాత్విక్- చిరాగ్ జంట నాలుగు గేమ్ పాయింట్లను కాపాడుకుని 26-24తో పైచేయి సాధించింది. 1-4తో రెండో గేమ్‌ను ప్రారంభించిన భారత జోడీ కొద్దిసేపటికే 12-11తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అక్కడ్నుంచి మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. భారత జంట జోరు ముందు ప్రత్యర్థి జోడీ పూర్తిగా తేలిపోయింది. వరుస పాయింట్లతో హోరెత్తించిన సాత్విక్- చిరాగ్ జోడీ 21-15తో రెండో గేమ్‌ను సొంతం చేసుకుంది. శనివారం జరిగే సెమీస్‌లో కిమ్ వాన్- సియో సూంగ్ (కొరియా) జంటతో భారత జోడీ తలపడనుంది.

# నాపై విషప్రయోగం



మెల్‌బోర్న్: అగ్రశ్రేణి టెన్నిస్ ఆటగాడు నొవాక్ జకోవిచ్ సంచలన విషయం బయటపెట్టాడు. 2022 ఆస్ట్రేలియన్ ఓపెన్ ముంగిట తనపై మెల్‌బోర్న్‌లో విష ప్రయోగం జరిగినట్లు అతను ఆరోపించాడు. 2020-22 మధ్య కరోనా ప్రభావం కొనసాగుతున్న సమయంలో జకోవిచ్.. టీకా వేసుకోవడానికి అంగీకరించలేదు. కొవిడ్ నిబంధనల ప్రకారం అతణ్ని ఆస్ట్రేలియా అధికారులు గృహ నిర్బంధంలో ఉంచారు. టీకా వేసుకుంటేనే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడనిస్తామన్నారు. కానీ అతను అంగీకరించకపోవడంతో కొన్ని రోజుల తర్వాత తన సొంత దేశం సెర్బియాకు పంపించేశారు. అయితే గృహ నిర్బంధంలో ఉన్న సమయంలో తనపై విష ప్రయోగం జరిగినట్లు ఒక మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జకోవిచ్ ఆరోపించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. "నాకు ఆ సమయంలో కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తాయి. మెల్‌బోర్న్‌లో హోటల్లో ఉండగా నాపై విష ప్రయోగం జరిగినట్లు తెలుసుకున్నా. ఈ విషయాన్ని ఇప్పటిదాకా బహిరంగంగా ఎవరికీ చెప్పలేదు. నా శరీరంలో అధిక స్థాయిలో లోహాలున్నట్లు వెల్లడైంది. సీసం, పాదరసం ఆనవాళ్లు ఎక్కువగా కనిపించాయి" అని జకోవిచ్ తెలిపాడు. అయితే ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొనేందుకు మెల్‌బోర్న్‌కు వచ్చిన నొవాక్‌ను.. ఈ ఇంటర్వ్యూ గురించి అడిగితే స్పందించేందుకు నిరాకరించాడు. "ఇప్పుడు దాని గురించి వివరాల్లోకి వెళ్లొద్దు. టెన్నిస్ మీదే దృష్టిసారించాలనుకుంటున్నా. అందుకే ఇక్కడికి వచ్చా. అప్పుడు నేనేం చెప్పానో తెలియాలంటే వెళ్లి సంబంధిత వార్తను చదవండి" అని జకోవిచ్ అన్నాడు.



# వైడ్ బంతుల నిబంధనల్లో ఐసీసీ మార్పులు?

: ఇప్పటివరకు బ్యాటర్లకు మాత్రమే కాస్త ప్రయోజనంగా ఉన్న వైడ్ నిబంధనల్లో మార్పులకు ఐసీసీ శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. బౌలర్లకూ బెనిఫిట్ దక్కేలా మార్పులు చేయాలని అంతర్జాతీయ బోర్డు భావిస్తోందని మాజీ క్రికెటర్, ఐసీసీ క్రికెట్ కమిటీ సభ్యుడు షాన్ పొలాక్ వెల్లడించాడు. ప్రస్తుతం ఉన్న రూల్స్ వల్ల బౌలర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వ్యాఖ్యానించాడు. వన్డేలు, టీ20ల్లో బౌలర్ల ఏకాగ్రతను దెబ్బకొట్టేలా బ్యాటర్లు క్రీజ్‌లో మూమెంట్స్ ఇస్తుంటారు. అలాంటప్పుడు బౌలర్ బంతిని స్టంప్స్‌కు కాస్త దూరంగా వేస్తాడు. ఇకనుంచి అలాంటి వాటిపైనా అంపైర్లు దృష్టి పెట్టనున్నట్లు పొలాక్ తెలిపాడు.

"ఐసీసీక్రికెట్ కమిటీ సభ్యుడిగా నేను ఇదే అంశంపై పని చేస్తున్నా. బ్యాటర్లతోపాటు బౌలర్లకూ ప్రయోజనం కలిగేలా మారుస్తాం. ఇప్పుడున్నవి చాలా కఠినంగా ఉన్నాయి. ఒకవేళ బ్యాటర్ చివరి నిమిషంలో క్రీజ్‌లో నుంచి బయటకు వెళ్తే బౌలర్ సరైన ప్రదేశంలో బంతిని విసరలేడు. బౌలింగ్ చేసేటప్పుడు రన్నప్ నుంచే అతడు ఎక్కడ బంతిని వేయాలని తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకవేళ బ్యాటర్ కదిలినప్పుడు.. బంతి దూరంగా వెళ్లిందనుకుందాం. అప్పుడు ఆ బ్యాటర్ ఎక్కడైతే ఉన్నాడో.. అక్కడి నుంచి బంతి దూరాన్ని పరిశీలనలోకి తీసుకోవాలి. అప్పుడే వైడ్‌పై ఓ నిర్ణయానికి రావాలి. నేను చూడాలనుకుంటున్న మార్పు ఇదే. ఇది ప్రస్తుతం చర్చల్లో ఉంది. బౌలర్లకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందని ఈమేరకు ఆలోచన చేశాం" అని పొలాక్ వెల్లడించాడు.

# క్రికెట్‌కు ఆరోన్ వీడ్కోలు



దిల్లీ: భారత పేసర్ వరుణ్ ఆరోన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కెరీర్ ఆసాంతం గాయాలతో బాధపడిన 35 ఏళ్ల ఈ జార?ండ్ బౌలర్ విజయ్‌హజారే ట్రోఫీతో కెరీర్‌ను ముగించాడు. 2010-11 సీజన్లో విజయ్‌హజారే ట్రోఫీ ద్వారానే ఆరోన్ వెలుగులోకి వచ్చాడు. ఝూర?ండ్‌కు ఆడుతూ గుజరాత్‌తో ఫైనల్లో గంటకు 153 కి.మీ వేగంతో బంతి వేసి అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఎక్స్‌ప్రెస్ బౌలర్‌గా పేరు తెచ్చుకున్న అతడు 2011లో ఇంగ్లాండ్‌పై వన్డే ద్వారా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అదే ఏడాది వెస్టిండీస్‌పై తొలి టెస్టు కూడా ఆడాడు. చివరిగా 2015లో దక్షిణాఫ్రికాపై సుదీర్ఘ ఫార్మాట్లో కనబడిన ఆరోన్.. శ్రీలంకపై 2014లో ఆఖరి వన్డే ఆడాడు. అతడు 9 టెస్టులు.. అన్నే వన్డేల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. సుదీర్ఘ ఫార్మాట్లో 18 వికెట్లు.. వన్డేల్లో 11 వికెట్లు తీశాడు. వెన్ను, పాదం గాయాలు ఆరోన్ కెరీర్‌ను దెబ్బ తీశాయి. ఐపీఎల్‌లో డెక్కన్ ఛార్జర్స్, బెంగళూరు, పంజాబ్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్‌లకు ఆడిన ఈ పేసర్.. 52 మ్యాచ్‌ల్లో 44 వికెట్లు పడగొట్టాడు. "వేగంగా బౌలింగ్ చేయాలనే లక్ష్యమే ఈ 20 ఏళ్లు నన్ను నడిపించింది. ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నా. అందరికి కృతజ్ఞతలు" అని ఆరోన్ అన్నాడు.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు కాబోతున్నాయి
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మల్లెమడుగు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు
- జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి లబ్దిదారులకు పట్టాలు అందజేత





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 11:పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టిపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వద సువార్త స్వస్థత సభలు రద్దు చేయడం జరిగిందని తెలియగానే వచ్చి నన్ను బలపరచిన దైవజనులందరికి కృతజ్ఞతలు

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారతశక్తి) జనవరి 11: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతినగర్ బేతెస్థ మినిస్ట్రీస్ మరియు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ను తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, గౌరవ సలహాదారులు, చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ల ఆధ్వర్యంలో శనివారం శనివారం పలువురు పాస్టర్స్ జిల్లా వ్యాప్తంగా వచ్చి బిషప్ దుర్గం ప్రభాకర్ ను పరామర్శించి ప్రార్ధించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల జనవరి తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో మూడు రోజులు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగే ఆశీర్వద, సువార్త, స్వస్థత సభలకు పోలీస్ వారు సంక్రాతి పండుగను చూపుతూ ఒక్కరోజు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు గత 40-50 సంవత్సరాలలో ఎప్పుడు జరుగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తనకు ఫోన్



చేసి ధైర్యం చెప్పిన బిషప్స్, పాస్టర్స్,మరియు క్రైస్తవులందరు ప్రత్యక్షముగా, పరోక్షంగా ఫోన్ ద్వారా ధైర్యం చెప్పిన అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ,దేవుని చిత్తం అయితే మళ్ళీ గొప్పగా దేవున్ని మహిమ పరచటానికి మీటింగ్స్ ఏర్పాటు చేసుకుందామని ప్రార్ధన చేయవలసినదిగా రిక్వెస్ట్ చేశారు. ఈ కార్యక్రమం లో చివ్వెంల మండల అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ధరావత్ నాగు శాంసంగ్ నాయక్,పాస్టర్ అపోలో, కేతేపల్లి మండలం అధ్యక్షులు రెవ. బల్లెం జీవ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

## కరీంనగర్ మార్కెఫెడ్, మంచిర్యాలలో ప్రచారం

కరీంనగర్, జనవరి 11(భారత శక్తి) :ఆదిలాబాద్-నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు .. ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై అవగాహన ఉన్న తాను ఒక వైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు.. శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి, అనంతరం



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీపీసీ పారిశ్రామిక ప్రాంతంలో ప్రచారంలో బాగంగా రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.. ఈ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే మైనింగ్ యూనివర్శిటీతోపాటు, పెండింగ్ డిఏల బిల్లులు వెంటనే పరిష్కరిస్తానని హామీఇచ్చారు.పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని.. నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు..గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు... తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హెూదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్.. మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు.. బీఈడీ, బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్,శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు, వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు..

# మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నాగరాజు




హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి11:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపం లోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజు కి యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎమ్మెల్యే చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం స్కూల్ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజునీ బహుమతి ప్రధానం చేసి శాలువాతో సత్కరించారు.

లిఅనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ

విద్యార్థుల ఖర్చు వ్యయంతో మాంటిస్సోరి స్కూలుకు పంపడం ఆ పిల్లలు యొక్క కలలను వారి యొక్క సహకారాన్ని చేసుకోవడానికి ఎంతో మంది తల్లిదండ్రులు తమ శక్తినంత కృషి చేసి వారిని ప్రైవేట్ స్కూల్లో పంపించి ఒక మంచి ఎడ్యుకేషన్ అందిస్తున్న ఒక మాంటిసోరీస్ స్కూల్లో చాలా ధన్యవాదములు చాలా చక్కగా ఉంది పేరు మాంటిసోరిసే అంటే బహుశా ఈ పేర్లు గొప్పతనం లర్నింగ్ అండ్ కోలాబరేటివ్ ప్లే అంటే చాలా చక్కనైన ఈ యొక్క స్కూల్ పేరుతో ఈ విజయ పరంపర ప్రారంభమైంది ఇల్లందు నుండి ప్రారంభం చేసిన అని చెప్పారు. ఆనందంగా వ్యక్తం చేస్తున్నాను వారి పిల్లలు ఇక్కడ చదువుతున్నారని నేను భావిస్తున్నాను అందరి సహకారంతో అందరి ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా గెలవడం నా యొక్క గెలుపులో మొదటి రోజే చెప్పాను నేను ఎక్కువ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ మెడికల్ అండ్ హెల్త్ అగ్రికల్చర్ తర్వాత డెవలప్మెంట్ చేస్తాను నేను గెలిసిన మొదటి రోజు లోనే చెప్పాను తప్పనిసరిగా ఆ దిశగా పోతున్నాం ప్రతి ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ కూడా నేను తనిఖీ చేస్తూ వెళ్తూ బడుగు బలహీన వర్గాల పిల్లల అన్ని వసతులు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్ తో పోటీపడుతూ గవర్నమెంట్ స్కూల్స్ కూడా ఇప్పుడు ముందుకు వస్తున్నాయి చాలా సంతోషం. గతంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ఆ యొక్క ఉపాధ్యాయుడు అదే గ్రామంలో ఉండేవాడు వారి పిల్లలను అదే స్కూల్లో చదివించేవాడు తన జ్ఞానాన్ని సంపదను అంత కూడా ఆ స్కూల్లో చదివే విద్యార్థుల కోసం వెచ్చించేవాడు ఎలాంటి బీసీజాలలకు లేకుండా ఎలాంటి కాన్ఫిడెన్స్ అంటే పిల్లలకు తన యొక్క మొత్తం ఉన్న నాలెడ్జ్ అంతా తన కొడుకుకు ఎంత ప్రాధాన్యత ఇస్తాడో మిగతా పిల్లలకు కూడా అంత గొప్ప వ్యక్తి ఉపాధ్యాయ వృత్తి అలాంటి వ్యవస్థ నుండి దూరం వెళ్ళిపోయాము అన్నారు. గ్లోబలైజేషన్ లో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది చాలా ముఖ్యం డెవలప్మెంట్ చేసుకోవడం ఇక్కడున్న ఇన్స్టిట్యూషన్ లో చూస్తుంటే ఈ యొక్క ప్రాంతం అంతా కూడా చక్కటి వాతావరణంతో మొదటిగా మనం ఎంట్రెన్స్ లో ఎంటర్ కాగానే పిల్లలు వారి యొక్క మార్చ్ ఫాస్ట్, థాంక్స్ డిస్ప్లేన్ చాలా చక్కగా ఉంటుంది అన్నారు. మన పిల్లలు అమ్మాయిలు, అబ్బాయిలు చాలా చక్కటి భరత నాట్యం సాంప్రదాయంగా మన యొక్క శివపార్వతుల నాట్యం చాలా బాగా అనిపించింది.. ఒక స్కూలుకు పంపించినంక మన బాధ్యత అయిపోతుందనుకోవడం పిల్లలు ఇంటికి వచ్చినప్పుడు గానీ అంటే పిల్లల్లో ప్రవర్తన పరివర్తన ఎలా ఉందని గమనించవలసిన బాధ్యత మన తల్లిదండ్రుల మీద కూడా ఉంటుంది అంతకంటే రెట్టింపు మన పిల్లవాడు హాలిడేస్ లో వచ్చినప్పుడు వారిని గమనించి వారు వారి యొక్క నడవడిక చాలా ఇంపార్టెంట్ ఎందుకంటే చాలా తొందరగా గ్రాఫ్ చేయగలరు చూస్తున్నాం ఈరోజుల్లో హాస్టల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున తల్లిదండ్రులను తప్పనిసరిగా వారికి కేటాయించవలసిన సమయం కేటాయించి వారితో మీరు తప్పనిసరిగా స్కూల్లో జరిగే కార్యక్రమాలు వారు చదివే చదువు వారు నేర్చుకునే విధానం చేసే విధానం నడవడిక అన్నిట్లో కూడా మీరు భాగస్వాములు కావాలని నేను వేదిక మీద మీ అందరిని తల్లిదండ్రులు ఎంత పెద్ద ఎత్తునవచ్చారు కాబట్టి నేను ఒకసారి మీ అందరికీ కూడా గుర్తు చేస్తున్నా. ఎందుకంటే మీరు ఇంటికి వచ్చేసరికి చాలా టీవీ ఎలక్ట్రానిక్ మీడియా చాలా పవర్ ఫుల్ అయిపోయింది దయచేసి నేను తల్లిదండ్రులకు చేసే విజ్ఞప్తి పిల్లల వారి భవిష్యత్తులో మంచి ఒక మంచి ఒక పొజిషన్ కి వచ్చే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని ఈ సభాముఖంగా ఉపాధ్యాయులను ఉపాధ్యాయులందరిని కూడా నేను విజ్ఞప్తి చేస్తున్న పిల్లలను వారి యొక్క ఎమోషనల్ అంటే కొందరు ఫిజికల్లీ ఎమోషనల్ అయితారు కొందరు మెంటల్ ని ఎమోషనల్ ఇద్దరూ కొందరు సోషల్ అవేర్నెస్ ఉంటారు కాబట్టి వీళ్ళందర్నీ కలిపి ఇదొక దేవాలయం లాంటిది ఈ యొక్క ఇంత మంచి ఒక వృక్షం కింద వస్తున్న పిల్లలు ఈ అట్మాస్ఫియర్ లో పిల్లలు బాగు చేసే మీపైన ఎంతో గురుతారమైన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నా అలాగే స్వామి వివేకానందుడని గుర్తు చేస్తూ ఒక విషయం ఒక మంచి భవిష్యత్తు గల పిల్లలు ఒక భావితరానికి ఒక మంచి వ్యక్తులను చెప్పాడు. దేశ భవిష్యత్తు తల్లిదండ్రులు మీపైన అపారమైన నమ్మకంతోని అపారమైన గౌరవంతోనే మీ దగ్గరికి మీ హాస్టల్లో వేస్తున్నారు. కాబట్టి పిల్లలు మంచిగా ఒక సొసైటీకి అందించవలసిన బాధ్యత మీది అని తెలియజేస్తూ స్కూల్స్ యజమానియానికి నేను నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ అలాగే పిల్లలకు, తల్లిదండ్రులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరూ కూడా మీ పిల్లల భవిష్యత్తు భావితరాలకు వారు అనుకున్న కోరికలు అన్ని కూడా సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్న అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గండ్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.


# కేసిఆర్ పై బిజెపి లొట్టపీసు కేసేందుకు పెట్టలేదు

## లక్షల కోట్ల బీఆర్ఎస్ పార్టీ అవినీతిలో బిజెపి వాటా ఎంత..?

## బండి సంజయ్ గెలిచాక జిల్లాకెంచేసినవ్

## సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఫైర్

కరీంనగర్, జనవరి11 (భారత శక్తి):కూట్లో రాయితీయనోడు, ఏట్లో రాయి తీస్తా అన్నట్టు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీరు ఉందని, బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి కోసమే ఆయన నిత్యం ఊబలాట పడుతూ, సీఎం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై విచక్షణ కోల్పోయి చౌకబారు విమర్శలు చేస్తున్నారని, ఆయన వాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సుడా కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవినీతిని బయటికి తీసి, చిత్తశుద్ధితో ఫార్ములా వన్ ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్ పై చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బాధ్యతగా అడ్డుకొని ఉంటే, నేడు తెలంగాణ లక్ష కోట్ల సంపాదన దుర్వినియోగం కాకుండా ఉండేదన్నారు. నాడు బిజెపి తీసుకొచ్చిన ఎన్నో ప్రజా వ్యతిరేక, రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్లో మద్దతు పలికారు కాబట్టే, బీఆర్ఎస్, బిజెపి చీకటి బంధం బయట పడిందని,



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో ఇప్పటితో మూడుసార్లు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిపై చిత్తశుద్ధితో విచారణ జరిపి ఉంటే నేడు రాష్ట్రం లక్షల కోట్ల అప్పులతో దివాలా తీసి ఉండేది కాదని దుయ్యబట్టారు. నాడు పిసిసి అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎం లా మారిందని, కేంద్రం పరిధిలోని అనుమతులు ప్రాజెక్టులకు ఏవిధంగా వస్తున్నాయని ప్రశ్నిస్తే, కనీసం చీమ కుట్టినట్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి స్పందించలేదని, చిన్న లొట్ట పీస్ కేసును కేసీఆర్ పై పెట్టలేదని ఆరోపించారు. ఇటువంటి చరిత్ర గల బిజెపి నేతలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా, ప్రజా పాలనతో ముందుకెళ్తుంటే, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ చేసిన అందుకే బీఆర్ఎస్ ను, బిజెపి నేటికి ముట్టుకోలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉండి ఏం ఉద్ధరించారు చెప్పాలని డిమాండ్ చేశారు.

కనీసం ఒక్క రూపాయి నిదులైనా, కేంద్రం నుండి తెచ్చి కరీంనగర్ అభివృద్ధిలో భాగస్వామి అయ్యారా అని ప్రశ్నించారు. ఇకనైనా తమ పార్టీ అగ్ర నేతలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పై, కాంగ్రెస్ పార్టీపై అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని నరేందర్ రెడ్డి హెచ్చరించారు,ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, ఆర్ష మల్లేశం, ఆకుల నర్సయ్య, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, జీడి రమేష్, దన్న సింగ్, మాసుం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy